సంపుటి : 78 సంచిక : 09 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు మార్గశిర బహుళ ఏకాదశి
15-21 డిసెంబర్ 2025
వెల :₹20/-

పుస్తకాల పండుగ

పిలుస్తున్న భాగ్యనగర్, విజయవాడ
బుక్ ఫెయిర్‌లు

ఇంద్రధనుస్సు

డిసెంబర్ 21 చిన్న కథా దినోత్సవం సందర్భంగా
ఏడు భారతీయ భాషా కథల పరిచయం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-



వెల : ₹.300/-



నవంబర్ 28న .....

వెల : ₹.60/-

వెల : ₹.800/900 : 999/1200

వెల : ₹.200/-



వెల : ₹.45/-

వెల : ₹.99/-



వెల : ₹.899/-



వెల:₹.350/-



వెల :₹.450/-



వెల : ₹.500/-



వెల : ₹.500/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

భారత్–నేపాల్ సాంస్కృతిక వేడుక

డిసెంబర్ 8న, నేపాల్‌లోని లుంబినీలో మూడవ భారత్–నేపాల్ సాంస్కృతిక ఉత్సవం జరిగింది. లుంబినీ డెవలప్‌మెంట్ ట్రస్ట్, లుంబినీ బౌద్ధ విశ్వవిద్యాలయం సహకారంతో నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇరు దేశాలకు చెందిన ప్రఖ్యాత కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. భారత్‌కు చెందిన శిఖా శర్మ నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యుల బృందం బౌద్ధమతం నేపథ్యంగా ఇచ్చిన కథక్ నృత్య ప్రదర్శన సాంస్కృతిక ఉత్సవానికి ముఖ్యాంశంగా నిలిచింది. ఈ ప్రదర్శనకు న్యూఢిల్లీలోని భారత సాంస్కృతిక సంబంధాల మండలి – ఐసీసీఆర్ మద్దతు ఇచ్చింది. నేపాల్‌కు చెందిన సోజన్ రఘుబన్షి నేతృత్వంలోని బృందం ప్రదర్శించిన సంప్రదాయ నేపాలీ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

దాదాపు ఎనిమిది శతాబ్దాల తరువాత ఆత్మ విస్మృతి నుంచి విముక్తమవ్వాలని ప్రగాఢంగా వాంఛించిన జాతి ఎత్తిన గళంలో నినాదమై ప్రతిధ్వనించినదే– 'వందే మాతరం'. ఆ గీతం అక్షరబద్ధమై ఈ సంవత్సరానికి 150 ఏళ్లు. ఇంతకు మించిన గొప్ప సందర్భం భారతీయులకు ఏం ఉంటుంది? అందుకే ఈ మహోన్నత సందర్భాన్ని పురస్కరించుకుని పార్లమెంట్ ప్రత్యేక చర్చను చేపట్టింది. ఆ గీతం నూరేళ్ల సందర్భం (1975) అత్యవసర పరిస్థితి వంటి చీకటి యుగంలో కొట్టుకు పోయింది. రాజ్యాంగ పరిషత్ నిరాకరించిన పదాలను రాజ్యాంగంలో జొప్పించ డంలో నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం చూపిన శ్రద్ధ 'వందేమాతర' గీతం వందేళ్ల సందర్భాన్ని నిర్వహించుకోవడం, స్మరించుకోవడం మీద చూపలేక పోయింది. ఆ పని ఈ డిసెంబర్ 8న ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో జరిగింది. దేశమంతా ఉత్సవాలు జరపడంతో పాటు, పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చకు కూడా నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆ మహోన్నత గీతం స్వాతంత్ర్య సమరానికి ఇచ్చిన ప్రేరణతో పాటు, మరుగున పడిన చాలా చారిత్రక అంశాలను మరొకసారి జాతి గుర్తు చేసుకునే అవకాశం ఆ పది గంటల చర్చా సమయం ఇచ్చింది. ఈ కోణంలో ప్రధాని మోదీ ఉద్విగ్న భరిత ప్రసంగం తన వంతు పాత్రను నిర్వహించింది.

ఆ గీతం జన్మించింది బెంగాల్‌లో. భారత జాతీయ కాంగ్రెస్ తొలిసారిగా ఆలపించినది కలకత్తా (నేటి కోల్‌కతా)లోనే. అది కూడా విశ్వకవి రవీంద్రుడి గళం ద్వారా తొలిసారి 1896లో భారతావనికి వినిపించింది. ఆరు చరణాలలో రెండింటిని కోల్పోయినది కూడా 1937,అక్టోబర్‌లో కలకత్తాలోనే జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలోనే. ఆ సమావేశాలకు అధ్యక్షుడు జవాహర్‌లాల్ నెహ్రూ. 1906లో బెంగాల్ ప్రాంతంలోని బారిసాల్‌లో వందేమాతరం బ్యాడ్జీలు పెట్టుకున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు చావగొట్టారు. పోలీసుల లాఠీచార్జిలో దెబ్బలు తింటున్నవారు 'వందేమాతరం' అనే నినదించారు. కానీ జాతి మొత్తాన్ని అంత బలంగా ప్రభావితం చేసిన ఆ గేయంలో అంతిమంగా రెండు చరణాల తొలగింపు ముస్లింలీగ్, దాని నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా ఒత్తిడి, వేర్పాటువాద రాజకీయాలతోనే జరిగిందని,

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు మార్గశిర బహుళ ఏకాదశి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

పుస్తకాల పండుగ

ఇంద్రధనుస్సు

ధారావాహిక నవల

14 **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

22లో

చర్చ

నాలుగు దశాబ్దాల నెల్లి మారణకాండ వెనుక వాస్తవాలు

26లో

జాగృతి

సంపాదకీయం

వాటికి నెహ్రూ తలొగ్గారని మోదీ ఆరోపించడం చరిత్రకు దర్పణం పట్టేదే.

వాస్తవాలను చూసీచూడనట్టు వదిలివేయడం, వాటిలోని ప్రమాద సంకేతాలను ఏవో ప్రయోజనాలను ఆశించి నిరాకరించడం (నెగేషనిజం) భారత జాతీయ కాంగ్రెస్‌లో ఆది నుంచి ఉంది. దేశాన్ని రెండు ముక్కలు చేసినది కూడా ఆ నెగేషనిజమే. స్వరాజ్య సమరంలో ముస్లింలను భాగం చేయాలన్న పేరుతో వారి ప్రతి చర్యను నాడు కాంగ్రెస్ సమర్థించింది. అందులో వందేమాతర గీతం పట్ల క్రమంగా వారు పెంచుకున్న ద్వేషభావం ఒకటి. భారత ప్రజానీకం 150 ఏళ్ల నుంచి వందేమాతరాన్ని ఆదరిస్తున్నారు. వేర్పాటువాద ముస్లిం శక్తులు 120 ఏళ్ల నుంచి వ్యతిరేకిస్తున్నాయి. 1905 నాటి బెంగాల్ విభజన వ్యతిరేకో ద్యమం

వందేమాతరంపై చర్చ

నడిచినదే వందేమాతరం నినాదంతో. స్వదేశీ ఉద్యమానికి ఊపిరి కూడా ఆ గేయమే. 1875లో వేరే సందర్భంలో రాసుకున్న ఆ గేయాన్ని బంకించంద్ర చటర్జీ తన నవల ఆనందమఠ్‌లో చేర్చారు. ఒక వెన్నెల రాత్రి గుర్రాల మీద వెళుతూ ఉద్యమకారులు ఈ పాట పాడుకుంటారు. రవీంద్రుని తరువాత తరువాత ఎందరో ఈ గీతం పాడారు.

ముస్లింలంతా మూకుమ్మడిగా వందేమాతరాన్ని నిరాకరించలేదు. స్వాతంత్ర్యోద్యమం అన్ని దశలలోను ఆ వ్యతిరేకత లేదు. ఉదాహరణకు జిన్నా. ఆయన 1904లో గోపాలకృష్ణ గోఖలే ప్రోద్బలంతో జాతీయ కాంగ్రెస్‌లోనే పనిచేశారు. జిన్నా ముస్లింలీగ్‌లో చేరడం కూడా గోఖలే సూచనతోనే. ఆఖరికి 1921 నుంచి కాంగ్రెస్‌కు జిన్నా దూరమయ్యే క్రమం ప్రారంభమయింది. మరి ఇంతకాలం ఆయన వందేమాతర గీతాన్ని ఆమోదించకుండానే, చెవులలో పడకుండానే కాంగ్రెస్‌లో కొనసాగారా? చరిత్ర తవ్వేకొద్దీ కొత్త విషయాలు బయటపడతాయి. జాతీయ కాంగ్రెస్ సమావేశాలు వేదమంత్రోచ్ఛాటనతో, వందేమాతరంతోనే మొదలయ్యేవి. జనవరి 24,1920లో మీరట్‌లో జరిగిన ఖిలాఫత్ సభలో నలుగురు బెంగాలీలు వందేమాతరం గీతం పాడారు. ఇది సీఐడీ నివేదికలోనే ఉంది. 1937 నాటికి అసలు వందేమాతరమే వద్దన్న స్థితికి జిన్నా వచ్చారు. 1936 నాటి ఎన్నికలలో కాంగ్రెస్ వైఖరి అందుకు దోహదం చేసింది.

భారతదేశాన్ని చూసుకుని గర్వించేవారూ, భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గౌరవించేవారూ, కులమతాలతో పనిలేకుండా తాము భారతీయులమని నమ్మేవారూ వందేమాతరం నినాదాన్ని నిరాకరించలేరు. కాబట్టే ఆ అద్భుత గీతం 150 ఏళ్లుగా మనకు ప్రేరణ ఇస్తూనే ఉంది.

ఇంత జరిగిన తరువాత ఒక ప్రశ్న వేసుకోక తప్పదు. వందేమాతర గేయం దేశాన్ని దేవతగా చిత్రిస్తుంది కాబట్టి, విగ్రహారాధనకు ఇస్లాం అనుమతించదు కాబట్టి ముస్లింలకు విరుద్ధమని ఆ వర్గం గడచిన వందేళ్లుగా చెబుతున్నది. వారికి అభ్యంతరకరంగా ఉన్నాయని మొదటి నుంచి వాదిస్తున్న ఆ రెండు చరణాలను భారత జాతీయ కాంగ్రెస్ ఏనాడో తొలగించింది. అయినా ఆ గేయం పాడడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు? మిగిలిన చరణాలతో వచ్చిన అభ్యంతరం ఏమీ లేదని కొందరు ముస్లింలు కూడా 1930 దశకంలోనే స్పష్టం చేశారని పరిశోధనలు చెబుతున్నాయి. అయినా ఇప్పుడు ఎందుకీ మొండిపట్టు. మెజారిటీ ప్రజల విశ్వాసం పట్ల ఇంత చులకన భావమెందుకు? మధ్య యుగాల నాటి ముస్లింల మనస్తత్వాన్ని ప్రదర్శించడం ఎందుకు? స్వాతంత్ర్యోద్యమానికి దివిటీలా పనిచేసిన ఆ గీతం పాడబోమని అరచి చెప్పడం ఏమిటి? రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన జాతీయగీతాన్ని నిరాకరిస్తున్నామని చెప్పడం ఎలాంటి రాజ్య విధేయత? ★

15 నవంబర్ 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్

40లో

కథ

నిశ్శబ్ద ఖడ్గం

- చాగంటి ప్రసాద్



భక్తిలోనూ సామాజిక స్పూర్తి (ప్రత్యేక వ్యాసం) - 21
యామినీ! విశ్వమోహినీ! (మహిళ) - 28
పుస్తకము చేతన్ బూనితిన్... (గళమెత్తిన గతం) - 30
గ్రామ స్వరాజ్యం దిశగా నూతన వ్యవస్థ (ఆంధ్రప్రదేశ్) - 32
హైదరాబాద్ ఇక బృహత్ నగరం (తెలంగాణ) - 34
రొహింగ్యాలకు ఎర్ర తివాచీ పరవాలా? (జాతీయం) - 36
స్వయంసేవకుల త్యాగఫలం... (సంస్మరణ) - 38
శతకవీర- సిక్సర్లధీర.. ఇద్దరూ ఇద్దరే..! (క్రీడ) - 43
బాలజాగృతి - 46
సంఖ్య అధికం... ఫలితం అల్పం (సినిమా) - 50

ప్రపంచ వ్యాప్తంగా ఈ బుక్స్, ఆడియో పుస్తకాలు, పాడ్‌కాస్ట్‌లు విరివిగా వాడకంలోకి వచ్చిన తరువాత కూడా భారతదేశంలో సంప్రదాయ పుస్తకాలకు ఆదరణ తగ్గలేదు. అందుకు దేశంలో ఏటా జరిగే పుస్తకోత్సవాలు నిదర్శనం. దేశమంతటా కాకున్నా కొన్ని రాష్ట్రాలలో పుస్తకోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయి. వాటి గురించి క్లుప్తంగా.

హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ఏటా డిసెంబర్‌లో నిర్వహిస్తున్నారు. 1985లో సిటీ సెంట్రల్ లైబ్రరీలో తొలి బుక్‌ఫెయిర్ నిర్వహించారు. మొదటి కొన్నేళ్లు దీనికి అంత ఆదరణ రాలేదు. కానీ గడచిన నాలుగు సంవత్సరాలుగా ఎన్‌టీఆర్ గ్రౌండ్స్‌లో వైభవంగానే జరుగుతున్నది. ఇప్పుడు దేశంలో జరుగుతున్న ముఖ్య పుస్తకోత్సవాలలో ఒకటిగా ఖ్యాతి గాంచింది.

విజయవాడ పుస్తక మహోత్సవం ఏటా జనవరి నెలలో పది రోజుల పాటు జరుగుతుంది. ఇది కూడా దేశంలో జరిగే ముఖ్య పుస్తకోత్సవంగా చెబుతారు. 1909లో నేషనల్ బుక్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రారంభమైన ఈ పుస్తకాల పండుగ ఇప్పటిదాకా నిర్విఘ్నంగా సాగుతోంది. విజయవాడ పుస్తక ప్రదర్శనకు ప్రవేశ రుసుము లేకపోవడం విశేషం. తెలుగు ప్రచురణ రంగంలో ప్రసిద్ధమైన విశాలాంధ్ర, నవోదయ, వంటి ఎన్నో ప్రచురణ సంస్థలు విజయవాడ పుస్తక ప్రదర్శన విజయవంతం కావడానికి దోహదం చేశాయి. కుష్వంత్‌సింగ్, ఆర్.కె. లక్ష్మణ్, బాలాంత్రపు రజనీకాంతరావు, బాపు-రమణ, ఎన్.పి. బాలసుబ్రహ్మణ్యం, సి.నారాయణరెడ్డి, సిరివెన్నెల సీతారామశాస్త్రి వంటి ప్రముఖులు ఈ ప్రదర్శనకు విచ్చేసి, ప్రశంసించాడు. ప్రసిద్ధ రచయితల శతజయంతులను పురస్కరించుకొని వారి సంస్మరణ సభలు నిర్వహించడం అనవాయితీగా వస్తూంది. ప్రదర్శనలో భాగంగా కథ, కవిత, నవల, నాటకం వంటి వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, పుస్తకావిష్కరణలు, విద్యార్థులకు సాహిత్య సంబంధమైన అంశాలపై పోటీలు, అనువాద సమస్యలపై చర్చా గోష్ఠులు కూడా నిర్వహిస్తారు. కలకత్తా పుస్తకప్రదర్శన స్ఫూర్తిగా ఒక రోజున పుస్తక ప్రియుల పాదయాత్ర జరుగుతుంది. పురవీధుల గుండా జరిగే ఈ పాదయాత్రలో సమాజంలోని వివిధ వర్గాల నుంచి వంద మంది పుస్తకాభిమానులు పాల్గొన్నారు. విజయవాడ పుస్తక ప్రదర్శన నిర్వాహకులు నగరం నడి బొడ్డున పెద్ద గ్రంథాలయాన్ని నిర్మించి, విజయవంతంగా నడపడం చెప్పుకోదగిన విశేషం.

చెన్నై బుక్ ఫెయిర్ ఏటా ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇండియా దీనిని నిర్వహిస్తుంది. భారతదేశంలో జరిగే పుస్తకోత్సవాలలో చెన్నై బుక్ ఫెయిర్ రెండో అతి పెద్దది పుస్తకోత్సవం. దాదాపు అన్ని ముఖ్య తమిళ, ఆంగ్ల ప్రచురణ సంస్థలు ఇందులో పాల్గొంటాయి. 1977లో కేవలం 22 స్టాల్లతో ఇది మొదలయింది. బీఐ ప్రచురణల సంస్థ అధిపతి కేవీ మాథ్యూ చొరవతో మద్రాస్ ఇ ఆజమ్ పాఠశాల మైదానంలో ఆరంభించారు (మాథ్యూ కేవలం విద్యార్థుల కోసం పుస్తకోత్సవం నిర్వహించారు. కానీ ఐదేళ్ల తరువాత ఆగిపోయింది). 2021లో 578 స్టాల్స్ ఏర్పాటు చేశారు. 14 రోజులలో 11 లక్షల మంది సందర్శకులు వచ్చారు. మరొక రెండేళ్లలో అర్ధ శతాబ్ది ఉత్సవాలకు ఇది సిద్ధమవుతున్నది. అంతకు రెండు సంవత్సరాల ముందు అంటే 2019లో కొవిడ్ ప్రభావం ఉన్నప్పటికీ 15 లక్షల మంది దర్శించారు. 2.5 మిలియన్ అమెరికన్ డాలర్ల మేరకు పుస్తకాల కొనుగోళ్లు జరిగాయి. బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇండియా ఆధ్వర్యంలోనే ఉదగమండలం, తిరువనంతపురం, పుదుచ్చేరి, తిరుచునాపల్లిలో కూడా పుస్తకోత్సవాలు మొదలయ్యాయి.

ఈరోడ్ పుస్తకోత్సవం తమిళనాడులోనే ప్రముఖమైనది. మక్కల్ సింధనై పెరావై అనే సామాజిక సంస్థ దీనిని నిర్వహిస్తూ ఉంటుంది. దీనిని జూలై ఆఖరి వారం లేదా ఆగస్ట్‌లో ఏర్పాటు చేస్తారు. 230 స్టాల్స్ వరకు ఉంటాయి. సగటున రూ. 6 కోట్ల విలువైన వ్యాపారం జరుగుతుంది. ఇందులోనే సాంస్కృతికోత్సవాలు జరుగుతూ ఉంటాయి. వీటిలో స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం రెండుసార్లు ప్రసంగించారు. విజ్ఞానశాస్త్రంలో విశేష కృషి చేసిన ఒకరికి గోపాలస్వామి దొరైస్వామి నాయుడు పేరిట లక్ష రూపాయల నగదు పురస్కారం కూడా

పంచుకోగ



అందిస్తారు.

తమిళనాడులోనే కోయంబత్తూర్ బుక్ ఫెస్టివల్‌ను ఏటా జూలైలో నిర్వహిస్తారు.

ప్రతి ఏటా చండీగఢ్ బుక్ ఫెయిర్‌ను ఫిబ్రవరిలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తుంది.

ఫిబ్రవరిలోనే కొచ్చిన్‌లో కృతి అంతర్జాతీయ పుస్తకోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవంలో కొత్త పాత రచయితలంతా పాల్గొంటూ ఉంటారు.

ఏటా జనవరి మాసంలో ఢిల్లీ వేదికగా నేషనల్ బుక్ ట్రస్ట్ అంతర్జాతీయ పుస్తకోత్సవం నిర్వహిస్తుంది. ప్రగతి మైదాన్‌లో జరిగే ఈ పుస్తకోత్సవంలో దేశంలోనే అతి పెద్దది. ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ చేయూతతో ఈ భారీ ఉత్సవాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 1972లో నాటి రాష్ట్రపతి వీవీ గిరి దీనిని ప్రారంభించారు. మొదట రెండేళ్లకు ఒకసారి నిర్వహించేవారు. ఇప్పుడు ఏటా జరుపుతున్నారు. ఇందులో రచయితలు, పుస్తక విక్రేతలు, ప్రచురణ సంస్థల వారు, సాధారణ పాఠకులు అంతా పాల్గొంటారు.

కోల్‌కతా బుక్ ఫెయిర్ కూడా ఫిబ్రవరిలోనే మొదలవుతుంది. ఇది కూడా అంతర్జాతీయ పుస్తకోత్సవమే. దీనికి ఎంతో ఖ్యాతి, ప్రత్యేకత ఉన్నాయి. ఇది హోల్‌సేల్ కొనుగోలుదారుల కంటే సాధారణ ప్రజలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఉత్సవాన్ని కోల్‌కతా జీవనంలో ఒక భాగంగా భావిస్తారు. కొన్ని వారాల పాటు జరిగే ఈ ఉత్సవానికి కొందరు పాఠకులు నిత్యం హాజరై తమ మద్దతును తెలియచేస్తూ ఉంటారు. దాదాపు 20 లక్షల మంది పుస్తక ప్రియులు దీనికి వస్తారు. దీనిని ప్రపంచంలోనే పెద్దవైన పుస్తకోత్సవాలలో ఒకటిగా కూడా గౌరవిస్తారు.

బెంగళూరు బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్స్ అసోసియేషన్ ది బెంగళూరు బుక్ ఫెయిర్‌ను నిర్వహిస్తుంది. ఆ నగరంలోని పేలస్ మైదానంలో అక్టోబర్‌లో, అంటే దసరా సందర్భంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవం 1988లో ప్రారంభించారు. మెసర్స్ గంగారామ్ బుక్ బ్యూరో, హిగ్గిన్‌బోథమ్స్, యూబీఎస్ పబ్లిషర్స్ మెసర్స్ సతీశ్ ఏజెన్సీస్ సంస్థలు ఈ ఉత్సవానికి శ్రీకారం చుట్టాయి. ప్రస్తుతం ఈ పుస్తకోత్సవంలో 110 ప్రచురణ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. గడచిన ఆరు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా జరుగుతున్నది.

త్రిపుర రాజధాని అగర్తలాలో ఏటా జనవరి, ఫిబ్రవరి లేదా మార్చి మాసాలలో పుస్తకోత్సవం జరుగుతుంది. మార్చి 30, 1981న ఈ ఉత్సవ నిర్వహణ మొదలయింది. ముంబై, కోల్‌కతా, బాంగ్లాదేశ్, గౌహతి, ఢిల్లీల ప్రచురణ సంస్థలు ఇందులో పుస్తకాలను విక్రయిస్తాయి.

బిహార్ రాజధాని పట్నాలో ఏటా సెంటర్ ఫర్ రీడర్‌షిప్ డెవలప్‌మెంట్ అనే ప్రభుత్వేతర సంస్థ పుస్తక మేళా ఏర్పాటు చేస్తున్నది. సాధారణంగా నవంబర్ మధ్యలో జరుగుతుంది. 1985లో ఈ ఉత్సవానికి శ్రీకారం చుట్టారు.

వేగంతో తల్లడిల్లుతున్న ఆధునిక ప్రపంచంలో పుస్తకోత్సవాలు మనిషికి చక్కని సాంత్వన చేకూరుస్తున్నాయి. పుస్తకాల స్టాల్లతో పాటు ఉత్సవాలలో ఇతర కళా ప్రదర్శనలు, పిల్లలకు ఉద్దేశించిన కార్యక్రమాలు, చర్చలు కూడా ఆసక్తిని పెంచుతున్నాయి. అటు డిజిటల్ పరిజ్ఞానంతో పరిచయం పెంచుకుంటూనే ఇటు సంప్రదాయక పుస్తక ప్రచురణను కూడా విశేషంగానే ఆదరిస్తున్నారు. ప్రచురణకర్తలు కూడా రీసైకిల్డ్ పేపర్‌ను ఉపయోగించడం, తక్కువ విద్యుత్ వినియోగంతో అచ్చుకు వీలయ్యే పరిజ్ఞానాన్ని తెచ్చుకోవడం, ప్లాస్టిక్ రహిత పేకేజింగ్‌ను కూడా అలవాటుపడుతున్నారు. పుస్తకోత్సవాలతో జరుగుతున్న మరొక మేలు – చిన్నా పెద్దా ప్రచురణకర్తలకు ఇవి లబ్ధి చేకూరుస్తున్నాయి. ప్రచురణ కార్యకలాపాలను ఆటంకం లేకుండా చేస్తున్నాయి. ఆ విధంగా అచ్చు, కాగితం పరిశ్రమలకు తోడ్పాటునందిస్తున్నాయి. కళాకారులకు, ఈవెంట్ మేనేజర్స్‌కు, ఆహార సదుపాయం కల్పించే సంస్థలకు కూడా ఈ ఉత్సవాలు మేలు చేస్తున్నాయి. 2025 సంవత్సరం రూ. 80,000 కోట్ల వ్యాపారం జరిగింది.

– జాగృతి డెస్క్



డిసెంబర్ 19, 2025 నుంచి భాగ్యనగర్‌లోను, 2026 జనవరి మొదటివారంలో విజయవాడలోను పుస్తకోత్సవాలు మొదలవుతున్న సందర్భంగా..

తెలుగు ప్రాంతాలలో

ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ పేరెత్తకుండా ఇవాళ భారతదేశంలో ఏ అంశాన్నీ ఎవరూ ప్రస్తావించలేరు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో సంఘ శతాబ్దికి అందుకే ప్రాముఖ్యం. సంఘ ప్రయాణం వ్యవస్థల నిర్మాణ చరిత్రలో గొప్ప పాఠం. ఆ ప్రస్థానం ఎలా జరిగింది? అందులో ఎంత త్యాగం ఉంది. ఏ తాత్వికత ఇంత దూరం నడిపించింది? ఇవన్నీ ఆసక్తికరంగా ఉన్నాయి. అసలు ఇవాళ భారత్‌లో ఏ మూలకు వెళ్లినా పరిచయం అక్కరలేని పేరు ఆర్ఎస్ఎస్. ఈ సంస్థ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క తీరును ప్రవేశించి, వేళ్లూనుకున్నది. సంఘ శతాబ్ది సందర్భంగా నవయుగ భారతి వెలువరిస్తున్న పుస్తకాలలో 'తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్' ప్రధానమైనది. 1940–1980 మధ్య తెలుగు ప్రాంతాలలో సంఘ విస్తరణ గురించి ఇది చర్చించింది. ఎనిమిది అధ్యాయాలతో ఈ మొదటి భాగం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది.

నిజానికి చాలా కీలక ఘట్టాలు, సంఘర్షణలు ఈ కాలంలోనే సంఘానికి ఎదురయ్యాయి. గాంధీజీ హత్య నెపం, భారత్ చేసిన మూడు యుద్ధాలు, అత్యవసర పరిస్థితి ఈ కాలంలోనివే.

సంఘ విస్తరణ విధానమే వినూత్నమైనది. సంఘం వారు తాము ఎక్కడి నుంచో వచ్చి, మిమ్మల్ని ఉద్ధరిస్తున్నామని చెప్పుకోరు. భారతీయ సమాజం నుంచి సంఘం జనించింది. విస్తరించింది. ఇది తెలుగు ప్రాంతాలలో ఎలా జరిగింది? సంఘ వ్యవస్థాపకులు పరమపూజనీయ డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ స్వయంసేవకులను ఉద్దేశించి, నాగపూర్ శిబిరంలో ఇచ్చిన పిలుపునకు ఎందరో స్పందించారు. అలా తెలుగు ప్రాంతాలకు సంఘ గంగను తరలించుకు వచ్చిన వారు దత్తాత్రేయ యాద్వద్కర్, దత్తాత్రేయ బందిష్టే. వారు విద్యార్థులు విజయవాడ వచ్చారు. 11.11.1940 తొలి శాఖను నెలకొల్పారు. అక్కడ నుంచి మచిలీపట్నం, గుంటూరు, తెనాలి, రాజమహేంద్రవరం, కర్నూలు ఇతర పట్టణాలకు ఎలా విస్తరించినదీ ఈ పుస్తకం వివరించింది. స్వల్పకాలం సేవలు చేయడానికి వచ్చి పూర్తి కాలం పనిచేసే ప్రచారకులుగా మారినవారు ఎందరో. గోపాలరావు ఠాకూర్, వీఎల్ దేశ్‌ముఖ్ తెలుగు ప్రాంతాలలో వందలాది కార్యకర్తలు ఎలా తయారు చేసినదీ చదవడం ఒక మంచి అనుభవం. 1946లోనే బాపూరావ్ మోఘే ప్రాంత ప్రచారక్‌గా రావడం, హేమంత శిబిరం నిర్వహించడం వంటి అంశాలు చక్కగా నమోదు చేశారు. ఆ మరుసటి సంవత్సరం స్వాతంత్ర్యం వచ్చింది. కాందిశీకులు వచ్చారు. అలా విశాఖకు వచ్చి స్థిరపడినవారు చంద్రకాంత్ సప్రా, చంపాలాల్, సత్యానీ. వీరంతా సంఘ అభిమానులు. అక్కడి తొలితరం స్వయంసేవకులు ఎన్ఎస్ఎన్ రెడ్డి, కందర్ప రామచంద్రరావు, పులవర్తి వెంకటదుర్గా ప్రసాదరావు గురించి కూడా ఇందులో ప్రస్తావన ఉంది. 1947లోనే రెండో సర్‌సంఘచాలక్ పరమపూజనీయ గురూజీ పిలుపు మేరకు ప్రచారకులుగా వచ్చిన 68 మందిలో పిళ్లా రామారావు, చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి. వీరు తుదిశ్వాస వరకు సంఘ విస్తరణకు శ్రమించారు. 1948 నాటి గాంధీజీ హత్య, తరువాత ఆ అపనిందతో స్వయంసేవకులు ఎదుర్కొన్న ఇక్కట్లు తగు రీతిలో నమోదైనాయి. 1948, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు శిబిరం నిర్వహించడానికి ఏర్పాట్లు జరిగాయి. గాంధీజీ హత్య వార్తతో శిబిరం రద్దు కావడం, వచ్చిన స్వయంసేవకులు తిరిగి ఇల్లు చేరుకోవడానికి పడిన బాధలు ఆగ్రహాన్నీ బాధనీ కూడా కలిగిస్తాయి. ఇదంతా కొన్ని విపరిణామాల కూడిక. అంతా రాజకీయమే. సంఘంపై నిషేధం దీనికి పరాకాష్ట. ఈ ఘటనతో ఎంతమంది జైళ్లకు వెళ్లారో వారందరినీ స్మరించారు. ఇంత నిర్బంధంలోను విస్తరణ పని ఆగలేదు.



తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్
మేలి ప్రతి రూ. 400/-
సాదా ప్రతి రూ 300/-
ప్రతులకు: **సాహిత్య నికేతన్,** హైదరాబాద్.
సాహిత్య నికేతన్, విజయవాడ.

1940 ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతానికి వస్తే, 1948లో నిజాం పతనం తరువాత గాని తెలంగాణలో సంఘం ప్రవేశించే అవకాశం రాలేదు. శ్రీరామ్ సాదే, హల్దేకర్‌జీ, గణపతిరావ్‌జీ, ఎంజీ శ్రీనివాసమూర్తి వంటివారు ఇందుకు దోహదపడ్డారు. 1950లో హైదరాబాద్‌లో తొలి శిబిరం నిర్వహించారు.

ఈ పరిణామంలో సంఘానికి మూడు రూపాలలో ప్రతిబంధాలు ఎదురయ్యేవి. ఒకటి కాంగ్రెస్, రెండు కమ్యూనిస్టులు, మూడు నిజాం భక్తులు. నిజానికి తెలుగు ప్రాంతాలలో సంఘ విస్తరణ చెప్పుకోదగినంత వేగంగానే జరిగింది. 1955లోనే కృష్ణమ్మ ఒడి (ఉండవల్లి లంక)లో 1300 మందితో శిబిరం జరిపారు. 1956–57లలో విభాగ్‌ల వారీగా శిబిరాలు జరిగాయి.

కాలం గడుస్తున్న కొద్దీ ఏఏ దశాబ్దాలలో ఎవరు ప్రచారకులుగా వచ్చి సంఘ విస్తరణ కృషిలో భాగం పంచుకున్నారో, ఎలాంటి త్యాగాలు చేశారో ఇందులో నమోదు చేయడం ఎంతో సబబు. 1959లో ప్రచారక్‌గా వచ్చిన సోమేపల్లి సోమయ్యగారి పరిచయం అలాంటిదే. 1964లో వడ్లమూడి రామమోహనరావు, వేదాంతం

– బీఎస్ శర్మ

ఆర్ఎస్ఎస్

సంగమేశ్వరశాస్త్రి, దీవి ద్వారకాచార్యులు, కొప్పర్తి వెంకటరమణమూర్తి, డా. బీరవోలు సురేంద్రరెడ్డి తరువాత ఇంకా ఎందరో ప్రవేశించారు. వీరంతా ఒక్కొక్క కోణం నుంచి తమదైన శైలిలో సంఘానికి సేవలు అందించి చరితార్థులుగా చరిత్రకెక్కారు.

సంఘ విస్తరణలో అంతర్భాగంగా సాగిన జాగృతి వారపత్రిక స్థాపన, గురూజీ 51వ జన్మదినం సందర్భంగా నిధి సేకరణ, విశ్వహిందూ పరిషత్, సాహిత్య, ప్రచురణ సంస్థల ఆవిర్భావం, జాతీయ సాహిత్య పరిషత్ స్థాపన, శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రం నిర్మాణం వంటి విషయాలను గుర్తు చేస్తూనే ఈ రచన సాగించారు. వివేకానంద శత జయంతిని విజయవంతం చేయడానికి సంఘం కృషి చేసింది. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆరంభించిన సంపూర్ణ విప్లవానికి సంఘం వెన్నుదన్నుగా నిలిచింది. తెలుగు ప్రాంతాలకు ఆయన వచ్చినప్పుడు కూడా చేదు అనుభవాలను చవి చూశారు. ఇక అత్యవసర పరిస్థితి ప్రకటన, ఆర్ఎస్ఎస్‌పై రెండో పర్యాయం నిషేధం వంటి చీకటి అధ్యాయంలోని భాగాలను కూడా ఈ పుస్తకంలోనే చదువుతాం. చాలామంది చెప్పినట్టు అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిన వారు సంఘ పరివారమే. దానికి చక్కని ఆధారాలు ఇందులో దొరుకుతాయి. ఆర్ఎస్ఎస్ అంటే సేవకు పర్యాయ పదంగా మార్చిన దివిసీమ సేవల గురించి కూడా మనం ఇందులో చదువుకోవచ్చు. బీఎంఎస్, సేవికా సమితి, సంస్కార భారతి వంటి సంస్థలను ఎలాంటి నేపథ్యంలో స్థాపించారో కూడా మనకు పరిచయమవుతుంది. ఆర్ఎస్ఎస్‌లో మహిళలకు స్థానం లేదని అసంబద్ధంగా వదిరే వారికి సమాధానం అన్నట్టు సంఘ స్ఫూర్తితోనే పనిచేసే సేవికా సమితిలో పనిచేసిన శారదా బ్రహ్మపుర్కర్, బొలపల్లి రమాదేవి, ఆకెళ్ల సీతాలక్ష్మి వంటివారి సేవలను నివేదించారు.

ఈ చరిత్ర నిర్మాణం శాస్త్రీయంగా చేశారు. సమకాలికులు చెప్పిన వివరాలు, పాత స్వయంసేవకులు, పెద్దలు రాసుకున్న డైరీల ఆధారంగా ఈ సమాచారం గుదిగుచ్చారు. ఇక వారందరి ఫోటోలు సేకరించి వేయడం హర్షణీయం. దాదాపు ఎనిమిది దశాబ్దాల సంఘ చరిత్రను నమోదు చేయడం ఎవరికైనా పెద్ద సవాలే. ఆ పని ఈ మొదటి భాగం సంకలనకర్తలు కె. శ్యాంప్రసాద్, వడ్డి విజయసారథి, రాంపల్లి మల్లికార్జునరావు చేశారు. వ్యవస్థల నిర్మాణానికి, వాటిని నిలబెట్టుకోవడానికి, అందుకోసం జరిగే తపస్సు తెలియాలంటే ఇలాంటి పుస్తకాలు మార్గదర్శనం చేస్తాయి. స్వయంసేవకులతో పాటు హిందువులంతా ఈ పుస్తకం చదవాలి. ★

శ్రీ గురూజీ–దృష్టి, దార్శనికత

పరమ పూజనీయ శ్రీ గురూజీ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ద్వితీయ సర్ సంఘచాలక్‌గా 33 ఏళ్ల పాటు (1940–73) చేసిన రచనలు,దేశవ్యాప్త సంభాషణలు,ఉపన్యాసాలు, మార్గదర్శనంపై వెలువడిన 12 సంపుటాల సారం 'శ్రీ గురూజీ–దృష్టి,దార్శనికత'. వారి శత జయంతిని పురస్కరించుకొని ఆ సంపుటాలు వెలువడగా, సంఘ శతవార్షికోత్సవాల సందర్భంగా వాటి సారాంశంతో ఈ పుస్తకం రూపుదాల్చింది. ఈ కోణంలోనే హిందీలో 'దృష్టి ఔర్ దర్శన్', ఆంగ్లంలో 'M.S. Golwalkar-His Vision and Mission' పేరిట గ్రంథాలు వచ్చాయి. వీటిలో శ్రీ గురూజీ ఉపన్యాసాలే కాకుండా తమ జీవిత ప్రస్థానంలో గ్రహించిన అంశాలు, వారి అధ్యయన విశేషాలు, చవిచూసిన అనుభవాలూ ఉన్నాయి. మానవాళి శ్రేయస్సు, దేశాభ్యున్నతి కోసం శ్రీ గురూజీ చేసిన మార్గదర్శనం నేటికీ ఆచరణీయమని ఈ గ్రంథం చెబుతోంది.



జాతి పునర్నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ కార్య ప్రణాళికను క్రమపద్ధతిలో వికసింప చేస్తూ వస్తోంది. దేశ పునర్నిర్మాణానికి చేయవలసిన యోచనను, చేపట్టవలసిన కార్యాన్ని స్వామి వివేకానంద ప్రజల ముందు ఉంచగా, అరవిందులు దేశ స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చారు. వారిద్దరి ఆలోచనలకు పరమ పూజనీయ డాక్టర్‌జీ నెలకొల్పిన సంఘం ఒక స్పష్టతను ఇచ్చింది. పూజనీయ డాక్టర్‌జీ పాదులు తీసిన సంస్థకు పూజనీయ గురూజీ పందిళ్లు వేశారు. డాక్టర్‌జీ ఆలోచనలను దేశవ్యాప్తం చేశారు. సంస్థ అనేక ఆటంకాలు, అవరోధాలను ఎదుర్కొంటూ శక్తిమంతమైనదిగా ఎదిగేందుకు శ్రీ గురూజీ నిరంతర పర్యటన, వారి ఆలోచనా విధానం ఎంతోగానో దోహదపడింది. హిందూ సమాజ సంఘటన ప్రపంచశాంతికి అధారభూతమవుతుందని వారు చెప్పిన విషయాలు ఈ గ్రంథంలో కనిపిస్తాయి. పరం పరాగతమైన ధర్మం, సంస్కృతులను ఆధునిక పరిస్థితులకు అన్వయించి చెప్పారు. ఎవరికి వారు మంచి పౌరులుగా జీవించడమే కాదు....ధర్మబద్ధ జీవనం గడిపేలా ఇతరులనూ తీర్చిదిద్దాలని, ఇతర ఆకర్షణలకు లోనుకాకుండా, ప్రతికూల పరిస్థితులనూ ధైర్యంగా అధిగమించాలన్నది గురూజీ సందేశం. 'దేశాన్ని భగవత్ స్వరూపంగా భావించి సేవించాలి.దేశాన్ని ప్రేమిస్తామని,భక్తితో సేవిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవాలి. భౌతిక అవసరాలకు అవసరమైనంత వరకే సంపాదించి, వ్యయం చేయాలి. దోపిడీ మనస్తత్వంతో కాక సేవాభావంతో పనిచేయాలి' అన్న గురూజీ దివ్యోపదేశం వర్తమాన సమాజం అక్షరాలా అనుసరించదగినది. ఆరు విభాగాలు, 80 అధ్యాయాలుగా విగడించిన ఈ గ్రంథం–'పూజనీయుల' నుంచి మాతృభూమి, మానవళి సంక్షేమం,ధర్మం–సంస్కృతి, సంస్థాగత నిర్మాణం లాంటి అంశాలను వివరించింది. అధ్యాయాల ముగింపులో 'శ్రీ గురూజీ సమగ్ర దర్శన్' (హిందీ) నుంచి వివరణలు తెలుగులో పొందుపరిచారు. అనేక అంశాల సమాహారమైన ఈ పుస్తకం నిజంగా 'హస్త'భూషణం, వ్యక్తిత్వ వికాస కరదీపిక. పూజనీయ మోహన్ భాగవత్ ఈగ్రంథాన్ని 'మాధవ గీత'గా అభివర్ణించారు.

పేజీలు: 350 వెల: రూ. 400



'వందేళ్ల సంఘ యాత్ర'

ఒక వ్యవస్థ/సంస్థ వందేళ్ల నిరాటంక ప్రస్థానం చిన్న మాట కాదు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆ మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబళె ఇందులోని 'ప్రస్తావన'లో పేర్కొన్నట్లు..ఆ యాత్ర ఒక ఆసక్తికరమైన కథ. ఈ సుదీర్ఘ యాత్రలో ఎన్నో ఒడుదొడుకులు, అడ్డంకులు, అపహాస్యం, వ్యతిరేకత. సంఘం ఆయా దశలను దాటి సర్వామోదం పొందే స్థితికి ఎదిగింది. అలాంటి విశేషాలు, వర్తమాన సమాజంలోని పరిణామాలను ఈ పుస్తకం వివరిస్తోంది. ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న సవాళ్లు, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధానం; సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబప్రబోధన్, స్వ ఆధారిత జీవనం, పౌర విధుల అవగాహన అనే పంచపరివర్తన సంబంధిత విషయాలను పుస్తకం వివరిస్తోంది.

పేజీలు: 64 వెల: రూ. 20.00

సంఘాన్వేషణ

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ గురించి తెలుసుకోవాలనుకునే యువతకు ఇది కరదీపిక లాంటిది. హిందూ సమాజం, ధర్మానికి సంబంధించిన అంశాలతో పాటు– బాల, కిశోర్ స్వయంసేవకులతోనే పరమ పూజ్య డాక్టర్‌జీ సంఘాన్ని ఎందుకు ప్రారంభించారనే అంశాలను ఈ పుస్తకం ఆసక్తికర కోణంలో వివరిస్తుంది. స్వామి వివేకానంద ఉద్బోధించిన ఆధ్యాత్మిక ఉన్నతి, వ్యక్తి నిర్మాణం, హిందూ సంఘటన లాంటివి స్వయంసేవక్ ఎలా ఆచరిస్తారనే దానిని ఈ పుస్తకం వివరిస్తుంది. సంఘ మౌలిక అంశాల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఇది ఎంతో ఉపకరిస్తుంది.

పేజీలు: 64 వెల: రూ. 60.00

చీఫ్‌తో ముఖాముఖి



రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది సందర్భంగా పూజనీయ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్‌జీ వివిధ మాధ్యమాల సంస్థల ప్రతినిధులకు ఇచ్చిన 'ముఖాముఖి'ల గుచ్ఛం ఈ 'సంఘ శతాబ్ది' గ్రంథం. సాధారణ స్వయంసేవక్‌గా చేరి, సర్ సంఘ్‌చాలక్‌గా బాధ్యతలు వహిస్తున్న మోహన్‌జీ విశేష అనుభవాలు, ప్రపంచం/దేశంలోని పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పట్ల సంఘం దృక్కోణం తదితర అంశాలు ఈ ముఖాముఖీల్లో ప్రస్తావనకు వచ్చాయి. అంతర్జాతీయంగా వ్యవసాయ, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో విప్లవాలు వచ్చాయని, మానవ జీవితం పునర్నిర్మాణానికి అవసరమైన ఆధ్యాత్మిక, ధార్మిక విప్లవం రావలసి ఉందంటూ, సంఘం ఆలోచనలను ఈ ముఖాముఖిల ద్వారా మరోసారి దేశ ప్రజల దృష్టికి తెచ్చేందుకు ప్రయత్నించారు.

పేజీలు: 32 వెల: రూ.25.00

సంఘ గంగా శతకము



రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ్ సిద్ధాంతం, కార్యపద్ధతి ఆధారంగా వెలవడినది 'సంఘ గంగా శతకం'.దేశ విభజన వేళ కాందిశీకులను, చైనా యుద్ధ సమయంలో సమాజాన్ని సంఘ్ ఆదుకున్న తీరును, పాకిస్తాన్‌తో తలపడుతున్న సైన్యానికి అండగా నిలవడం , 1970వ దశకంలో అత్యయిక స్థితిని సమర్థంగా ఎదుర్కొని ప్రజాస్వామ్య పునరుద్ధరణలో సంఘం పాత్ర తదితర అంశాలు 'సంఘ గంగా' మకుటంతో ఈ శతకంలో వర్ణితమయయ్యాయి. గంభీరమైన అంశాలను కవి సరళ శైలిలో వివరించారు.

పేజీలు: 56 వెల. రూ. 50

SOCIAL COMMITMENT AND UNITY



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం శతవార్షికోత్సవ వేళ దాని ఆవిర్భావ వికాసాలపై పరిచయపూర్వక పుస్తకం 'సామాజిక సేవ నిబద్ధత' (SOCIAL COMMITMENT AND UNITY). వందేళ్ల దిగ్విజయ ప్రస్థానంలో సంస్థ నిర్మాణం, అది అందించిన నిస్వార్థ సేవలను సింహావ లోకనం చేసే ప్రయత్నం ఇది. ఈ ప్రయాణంలో సంఘం చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుత సమాజ పరిస్థితులు, నెలకొన్న సవాళ్లు, వాటిని అధిగమించేందుకు తీసుకోవలసిన చర్యలు, సామాజిక పరివర్తన కోసం ఉద్దేశించిన 'పంచ్ పరివర్తన్' అంశాలను మూడు అధ్యాయాలుగా ఈ గ్రంథం వివరించింది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఇంకా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయని, వ్యవస్థీకృత సమాజం మాత్రమే వాటిని అధిగమించి, దేశం శక్తిమంతం చేయగలదని సర్ కార్యవాహ్ దత్తాత్రేయ హొసబళె పుస్తకం ముందు మాటలో పేర్కొన్నారు. ఆ దిశలోనే... ప్రస్తుత సమాజానికి కీలకమైన 'పంచపరివర్తన్'పై స్వయంసేవకులు సంఘ శతాబ్ది వత్సరం నుంచి నిరంతరం ప్రజలలో అవగాహన కల్పించే ప్రక్రియను చేపడుతున్నారు.

పేజీలు: 84 వెల: రూ.20

బాంగ్లాదేశ్ హిందువుల నరమేధం

మన దేశంలో అశాంతికి, హిందూజాతి నిర్మూలనకు అనేక చీకటి శక్తులు పని చేస్తున్న తరుణంలో, ఉమ్మడి పాకిస్థాన్‌లోనూ, బాంగ్లాదేశ్‌లోనూ హిందువులపై ఇస్లామిస్టుల ఘాతుకాలను ఈ పుస్తకం కళ్లకు కడుతుంది. దేశ విభజన నాటి నుంచి ఏదో ఒక అవకాశాన్ని కల్పించుకొని సాగిస్తున్న దాడులు, చారిత్రక అంశాల నుంచి వర్తమాన పరిస్థితుల వరకు విశ్లేషణ పూర్వకంగా ఇది వివరిస్తుంది. హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులు బాంగ్లాదేశ్‌లో మనలేక కట్టుబట్టలతో బయటపడుతున్నారు. ఉదారవాదులు, మానవతావాదులుగా భావించుకొనే భారతీయులు కూడా ఈ దుష్పరిణామాలపై స్పందించడం లేదని ఆందోళన వ్యక్తమవుతోంది. హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులు.. ముస్లింలతో కలసి హుందాగా బతకలేనితనాన్ని ప్రపంచ దేశాలకు తెలియాలంటారు రచయిత.

పేజీలు: 194 వెల:రూ. 250

'వీరనారీమణులు'

దేశ దాస్య శృంఖలాల నుంచి విముక్తి కోసం పరపాలకులపై ధైర్య సాహసాలు ప్రదర్శించిన మగువలు ఇరవై మంది గురించి పరిచయ పూర్వక వ్యాస సంకలనం 'భారతీయ వీరనారీమణులు'. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణీరుద్రమ లాంటి ఇద్దరు ముగ్గురిని మినహాయిస్తే, ఈ తరానికి తెలియని వీరవనితలు, వారి త్యాగాల గురించి ఇది సచిత్రంగా వివరిస్తుంది. సాధారణ మహిళల నుంచి రాణులు దాకా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వైనాన్ని ఈ వ్యాసాలు వివరిస్తాయి.

పేజీలు: 72 వెల: రూ.100

సాహిత్య నందనంలో చారిత్రిక పరిమళం



కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి ఇరవై నాలుగు నవలల విశేషాలతో కూడిన వ్యాస సంకలనం 'సాహిత్య నందనంలో చారిత్రిక పరిమళం'. జాగృతి వార పత్రికలో సెప్టెంబర్ 22, 2003-ఏప్రిల్ 26, 2004 మధ్య కాలంలో 24 వారాల పాటు) ప్రచురితమైన వ్యాసాల సంపుటి ఇది. సాహిత్యంలో చారిత్రిక పరిమళాలు వెదజల్లిన విశ్వనాథ సత్యనారాయణ, కోట వెంకటాచలం లాంటి మహనీయులకు ఆ కోణంలో తగినంత గుర్తింపు లభించలేదనే వాదన ఉంది. వారు సృష్టించిన పరిమళాలు దశదిశలకు విస్తరించే పవనవీచికలు కావాలని, ఆ దిశగా చిరు ప్రయత్నమే ఈ వ్యాస సంకలనమని రచయిత పేర్కొన్నారు.

పేజీలు: 118 వెల: రూ. 140

చక్కెర తెచ్చే చిక్కులు

చిన్నారుల ఆరోగ్యంపై జంక్ ఫుడ్ దుష్ప్రభావాన్ని తెలిపే చిరుపుస్తకం. పిల్లలపై గారాబంతో తల్లిదండ్రులు కొనిచ్చే పోషకాహార విలువలు లేని ఆహారం వల్ల కలిగే అనర్థాలను, ఆరోగ్య సూచనలను, బాలల ఆరోగ్యం పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ లాంటి వాటి అధ్యయనాలను ఇది వివరిస్తుంది.

పేజీలు: 32 వెల: రూ.20

తపాలా బిళ్లలలో ఏకాత్మతా స్తోత్రం

భారత భక్తి స్తోత్రంగానూ పేరొందిన ఏకాత్మతా స్తోత్రం భారతీయ సంస్కృతి, ఐక్యత, భక్తి, జాతీయతను సమగ్రంగా ప్రతిబింబించే ఒక పవిత్రమైన స్తోత్రం. దీనిని రాష్ట్రీయ స్వయంసేవక్(ఆర్ఎస్ఎస్) శాఖలలో స్వయం సేవకులు ప్రతిరోజూ ఉదయం పఠించడం దైనందిన కార్యక్రమాలకు నాంది పలుకుతారు. తద్వారా దేశంలోని పవిత్ర నదులు, పర్వతాలు, మహాపురుషులు, సాధుసంతులు, కవులు, వీరులు, శాస్త్రవేత్తలతో పాటుగా భారతీయ జ్ఞాన సంపదను స్మరించుకుంటారు. 33 శ్లోకాలతో కూడిన ఈ స్తోత్రం వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణం, మహాభారతంతో పాటుగా బౌద్ధ, జైన, సిక్కు మతాలకు చెందిన పవిత్ర గ్రంథాలను ప్రస్తావించడం ద్వారా భారతీయ జ్ఞానమూలాలనూ, హిందూ సంస్కృతిలో వైవిధ్యంతో కూడిన ఐక్యత(ఏకాత్మత)ను ఉద్ఘాటిస్తుంది. దేశం పట్ల, ధర్మం పట్ల భక్తిని రేకెత్తించే మంత్రంగా పనిచేస్తుంది.

"ఇదమేకాత్మతా స్తోత్రం శ్రద్ధయా యః సదా పఠేత్
స రాష్ట్రధర్మ నిష్ఠావాన్ అఖండం భారత్ స్మరేత్"

ఏకాత్మతా స్తోత్రాన్ని శ్రద్ధగా పఠిస్తే హైందవ ధర్మం, అఖండ భారత్ ఆలోచనలు మనసులో నిలిచిపోతాయని స్తోత్రం చివరి శ్లోకంలో చెప్పడం జరిగింది. ఇంతటి విశిష్టతను సంతరించుకున్న స్తోత్రం స్ఫూర్తితో "ఏకాత్మతా స్తోత్రం (భారత భక్తి స్తోత్రం) త్రూ స్టాంప్స్" (తపాలా బిళ్లల ద్వారా ఏకాత్మతా స్తోత్రం (భారత భక్తి స్తోత్రం)) పేరిట ఆంగ్లంలో ఒక పుస్తకం (కాఫీ టేబుల్ బుక్) 2025లో ప్రచురితమైంది. ఈ పుస్తకం దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విడుదలైన తపాలా బిళ్లలను స్తోత్రంతో ముడిపెడుతూ రూపొందింది. 33 శ్లోకాల్లో ప్రతీ ఒక్క దానికి తపాలా బిళ్లలను జోడిస్తూ కొద్ది వాక్యాలతో కూడిన వివరణ పాఠకులను ఆకట్టుకుంటుంది.

ఈ అద్భుతమైన కాఫీ టేబుల్ బుక్‌ను ఇతిహాస సంకలన సమితి (భారతీయ), తెలంగాణ (హైదరాబాద్‌లోని ఒక సాంస్కృతిక, చరిత్రా సంస్థ) ప్రచురించి, విడుదల చేసింది. పెద్ద సైజు పేజీలు (సుమారు ఏ4 లేదా అంతకంటే పెద్దది), హై-క్వాలిటీ ప్రింటింగ్‌తో రంగురంగుల తపాలా బిళ్లలు భారతీయ సంస్కృతిని కళ్లకు కడుతున్నాయి. పెద్ద పెద్ద అక్షరాల్లో స్తోత్ర శ్లోకాలు ఆంగ్లంలోనూ, సంస్కృతంలోనూ ఉన్నాయి. ఇది భక్తి, చరిత్ర, ఫిలటెలీ (స్టాంపు సేకరణ) పట్ల ఆసక్తి ఉన్నవారికి ఒక విలువైన ఆస్తిగా ఉంటుంది. ఇది భారత ఐక్యతకు చిత్రమాలికగా పనిచేస్తూ, యువతకు దేశ చరిత్రను ఆకర్షణీయంగా తెలియజేస్తుంది. స్వయంసేవకులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు దీనిని శాఖలలో ఉపయోగించి, యువతకు భారత ఐక్యత గురించి తెలియజేయవచ్చు. ఇది కేవలం ఒక పుస్తకం కాదు, దేశభక్తికి ఒక స్మారక చిహ్నం. తపాలా బిళ్లల ద్వారా చరిత్రను జీవించేలా చేస్తూ, అఖండ భారత ఆలోచనను ప్రోత్సహిస్తుంది. హిందూ ఈ-షాప్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంది.

పేజీలు: 175 వెల: రూ. 500

పుస్తకాలకై సంప్రదించండి..

సాహిత్యనికేతన్, బర్కత్‌పురా: 040-27563236, 9290127329, 8179163138
సాహిత్యనికేతన్, కోఠీ: 9440589722
సాహిత్యనికేతన్, విజయవాడ: 8333812687

అబ్దుల్ కలాంను ఔపోసన ప

నాకు అత్యంత ఆప్తులు విశ్వేశ్వరం మాస్టారు గారి అబ్బాయి ఆచార్య దుగ్గిరాల రాజకిశోర్. 2023లో తాను రాసిన 'ప్లాస్టిక్ గుప్పిట్లో భూగోళం' అనే గ్రంథ ఆవిష్కరణకు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించాడు. తన 'పర్యావరణమా? పర్యామరణమా?' గ్రంథాన్ని నాకు బహూకరించాడు. మరో గ్రంథం 'అబ్దుల్ కలాం' మీద రాసాను, మీరు ముందు మాట రాయమని కోరాడు.

నాకు అబ్దుల్ కలాం అంటే చాలా గౌరవం. ఆయన గుంటూరు వచ్చినపుడు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా కలిశాను. రాష్ట్రపతి పదవి ముగిసిన పిదప ప్రొఫెసర్‌గా ఉండాలని అభిలషించిన సాంకేతిక శాస్త్రవేత్త. అంతకు ముందు 'మిస్సైల్ మ్యాన్'గా భారత అంతరిక్ష పరిశోధనలో తన సత్తా చాటి, ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుడిగా పోఖ్రాన్ అణు పరీక్షలో ముఖ్యపాత్ర పోషించి అణ్వస్త్ర దేశాల సరసన భారత్‌ను నిలబెట్టారు. విద్యార్థులంటే ఆయనకు చాలా ఇష్టం. వారితో సంభాషించటానికి ఎప్పుడూ ఉత్సుకత చూపేవారు. చివరకు షిల్లాంగ్‌లో I.I.M.లో మాట్లాడుతూనే మరణించారు. అటువంటి మహావ్యక్తి కేంద్రంగా రాజకిశోర్ ఈ 'కలాంతో కాసేపు' అన్న గ్రంథం రాశాడు.

ఇందులో అబ్దుల్ కలాం గురించి జీవిత చరిత్ర రాయలేదు. అందరికీ తెలుసు కదా అనే ఉద్దేశం కావచ్చు. కొన్ని విషయాలు మాత్రం మనం పునశ్చరణ చేసుకోవాలి. కలాం పూర్తి పేరు "Avul Pakir Jainulabdeen Abdul Kalam". అక్టోబర్ 15, 1931న జన్మించిన కలాం తన 83వ ఏట మరణించారు. చిన్న వయసులో కుటుంబ ఖర్చులకు తాను కూడా ఆసరాగా ఉండాలని వార్తా పత్రికలు అమ్మేవాడు. రామనాథపురంలో ప్రాథమిక విద్యనభ్యసించిన కలాం, తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో ఫిజిక్స్ మెయిన్‌గా గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. 1960లో మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కోర్స్ చేశాడు. DRDOలో సైంటిస్ట్‌గా చేరాడు.

కలాంతో కాసేపు
రచయిత: ప్రొఫెసర్ దుగ్గిరాల రాజకిశోర్
పుటలు: 136, వెల: రూ.150/-
ప్రతులకు : 8008264690

రాజకిశోర్ అబ్దుల్ కలాం రాసిన 16 పుస్తకాల సారాంశాన్ని అనేక కోణాల నుండి పరిశీలించి, శోధించి, పరిశోధించారు. పాఠకులందరిని ఈ 16 పుస్తకాలు అంతకు ముందు చదవకపోతే చదివేటట్లు చేసారు. గ్రంథ రచన ఇలా కూడా చేయవచ్చని రాజకిశోర్ సాహితీ లోకానికి సూచన చేస్తున్నారని అనిపించింది నాకు. అబ్దుల్ కలాంను దుగ్గిరాల రాజకిశోర్ ఔపోసన పట్టాడు. మొదటగా కలాంగారు రాసిన 16 పుస్తకాల లిస్ట్‌ను మొదటి పేజీలోనే పేర్కొన్నారు. 'జీవితం'తో మొదలుపెట్టి, వ్యక్తిత్వం, స్వేచ్ఛ–సాధికారత, కుటుంబం, ఇవ్వడం, భౌతిక వాంఛలు, ఆశించడం, వ్యక్తికి ఉండవలసిన లక్షణాలు, ఓర్పు, సంయమనం, ఆత్మ నిగ్రహం, సావధానం, కరుణ, సహకారం, కృతజ్ఞత – ఇలా 57 శీర్షికలలో అబ్దుల్ కలాంగారి సూక్తులను అన్నింటినీ ఒకే పుస్తకంలో ప్రపంచ తెలుగు పాఠకలోకానికి బహుకరిస్తున్నాడు రాజకిశోర్. ఇందులో నీతి వాక్యాలు, జీవిత సత్యాలు పొందుపరిచాడు. ఈ ప్రయత్నం అబ్దుల్ కలాం

పరమహంస

శ్రీమతి దిట్టకవి శ్యామలాదేవి బహు గ్రంథ రచయిత్రి. దిశా దేవి ఈమె సంగ్రహ నామము. లోగడ కైలాసము నుండి కైలాసము వరకు ఆధ్యాత్మిక ప్రయాణము చేసినది. ముఖ్యంగా శ్యామలాదేవి పేరు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయి కావటానికి బాపి బావ అసంపూర్ణ రచనను పూర్తి చేయటం. ఇదొక పరకాయ ప్రవేశం. అనన్య సాధ్యము. దిశాదేవిగారి శ్రీవారు డి.దత్తాత్రేయులు ధార్మికుడు. న్యాయమూర్తి. సామాజిక కార్యకర్త. వారి సహచర్యంతో శ్యామలాదేవిగారు కూడా సమాజాన్ని పట్టించుకున్నారు.

ఇక ప్రస్తుతం వీరి రచన రాజహంస. ఇది ఒక సాంఘిక నవల. ఇందులో కొన్ని భాగాలు ధారావాహికంగా ప్రచురింపబడ్డాయి. ఇప్పుడు గ్రంథ రూపంలో వస్తున్నది. ఇందలి కథ ఉదాత్తము ఒక పరిణిత కథ. ఒక ఆధ్యాత్మిక వీచిక. మానవ జీవితంలో భిన్న స్థాయి స్థానములు ఉన్నాయి. యాదృచ్ఛికంగా కానీ సందర్భోచితంగా కానీ ఆయా స్థానములను జీవుడు అందుకుంటాడు. ఇక్కడ సౌందర్య నందమును స్మరించుకోవాలి. సుందరీ ప్రాణ ధనమును భిక్షకులు తీసుకొనిపోతారు. ఇది అశ్వఘోషుడు. పింగళి లక్ష్మీకాంతంగారు రమణీయంగా చిత్రీకరించారు. భారతీయ జీవన నిర్మాణంలో అంతస్థులు ఉన్నాయి. ఇది ఒక క్రమ పరిణామము. అన్నము నుండి ఆనందానికి నాలుగు ఆశ్రమములు ఎందుకు? నాలుగు వర్ణములు, సాధనా చతుష్టయము. ఇదంతా ఒక ప్రణాళిక. ఋషులు త్రికాలజ్ఞులు. వారి బోధనలు సార్వకిలాకములు, సార్వ దేశికములు. బౌద్ధము నేడు భారతములో నామమాత్రముగా మిగిలింది ఎందుకు? వారి ప్రణాళిక మానవ సహజ ప్రకృతికి విరుద్ధంగా సాగింది.

ఇది ఒక తాత్విక నవల. కథ నైమిత్తికము. రచయిత్రి శివేతరక్షతిని కాంతా సమ్మిత ఉపదేశమును కావ్య ప్రణాళికకారుడు చెప్పిన నిర్వచనం పాటించారు. స్త్రీలు సహజంగా స్త్రీ పాత్రలపై మొగ్గు చూపుతారు. లోగడ శ్యామలాదేవి విశ్వనాథ వారి స్త్రీ పాత్రలపై పరిశోధన చేసి పట్టం పొందారు. ఇందులో స్త్రీ హృదయము ఆవిష్కృతమైనది. మన మనసు క్షీరసాగర మథనం అందరూ అమృతాన్ని కోరుతారు. మరి విషాన్ని మింగే వారెవరు, భయం దేనికి అని ప్రశ్నించారు.

అభీ: అనేది ఉపనిషత్ సందేశం. వసంతం శిశిరం జననం మరణం ఇవి సృష్టి సహజమైన ఒక విశ్వప్రణాళిక.

మనవాళ్లు నాటకశైలి, వర్ణనాత్మక శైలి, కథాకథన శైలి ఉంటాయని చెప్పారు. ఇందులో రచయిత్రి కథాకథన వద్ధతి (Narrativee Style)ను పాటించారు. ఇంతేకాదు ఒకనాటి పూలతోటల మధ్య పరిమళించే మిద్దెలు, ఎర్ర నీళ్లతో దిష్టి తీయడాలు, ధనం కన్నా మానం పరువు మర్యాదలు, ఎక్కువగా పాటించే కాలాతీత వ్యక్తులు మనకు కనపడతారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారని జనపదాలు ఉన్నాయి. ఇందలి వెంకటాపురం అభూత కల్పన కాదు. విలువల వలువలు విప్పుకోవటం ఇష్టంలేని సంప్రదాయాల అగ్రహారం.

ట్టిన రాజకిశోర్

కూడా ఊహించి ఉండదు. ఆయన జీవించి ఉంటే ప్రత్యేకంగా విశాఖ వచ్చి రాజకిశోర్‌ను ఆలింగనం చేసుకునేవాడు. ఆయన ఆత్మ స్వర్గం నుండి కిశోర్‌ను దీవిస్తూనే ఉంటుంది. ప్రత్యక్షంగా విశ్వేశ్వరం మాస్టారుకు అభినందనలు చెప్తూ ఉంటారు.

57 శీర్షికలు 57 గ్రంథాలుగా కూడా పరిగణింప వచ్చును. అందులో ఉదహరించిన ప్రతి విషయంలో అబ్దుల్ కలాం అందచేసిన సూక్తులు విలువైనవి, పాటించవలసినవి. ఇతరులచే పాటింప చేయవలసినవి. ఉదాహరణకు మొదటి శీర్షిక 'జీవితం'లో 45 విలువైన సూక్తులు ఉన్నాయి. రాజకిశోర్ ఆషామాషీగా చేసిన ప్రయత్నం కాదు ఈ పరిశోధక గ్రంథం. అభినందనలు. నా కంటే చిన్నవాడైనా ధన్యవాదాలు కూడా చెప్పాలని అనిపి స్తుంది. అన్ని సూక్తులు ఈ కాస్త పరిచయంలో ఉదహరించడం అసాధ్యం. కొన్నింటిని పేర్కొనకుండా ఉండలేను.

జీవితం గురించి–"ఒక్కోసారి ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండానే కొత్తదేదో నీ జీవితంలోనికి చొరబడుతుంది. ఒక నిర్ణయమేదో రహస్యంగా జరిగిపోతుంది. అదేమిటో మొదట్లో నీకెంత మాత్రమూ తెలియకపోయినా సరే" ('Wings of Fire'), "జీవితానికి ఎంతో బాధ్యత ఉంది. జీవితం అంటే కఠోర కృషి, క్రమశిక్షణ" ('The Guiding Souls'), "జీవితంలో అమూల్యమైనవి పొందేందుకు నీకు అర్హత ఉందని తెలుసుకోవడం చాలా ముఖ్యం" ('The Guiding Souls'), "జీవితాన్ని ఒక యాత్రగా చూసినప్పుడు మనల్ని ఇతరులతో పోలిక చేసుకోవడం ఉండదు. యాత్ర పరుగు పందెం కాదు. అప్పుడు మనం వేసే ప్రతి అడుగూ సుగంధ పరిమళాలను వెదజల్లుతుంది" ('You are Born to Blossom') ఇలా దాదాపూ అన్ని పుస్తకాలనుండి ఎన్నో సూక్తులను వివిధ శీర్షికలలో పొందుపరచారు రాజకిశోర్.

చివరి శీర్షిక 'సత్యం'లో కొన్ని సూక్తులు. ఉదహరిస్తాను. "సత్యం మానవ న్యాయసూత్రాల కన్నా అతీతమైనది" ('Transcendence'), "మనమంతా ఒకే పరమ సత్యమునకు చెందిన వారమన్న వాస్తవాన్ని మరిచిపోవడమే అనేక దుష్పరిణామాలకు మూల కారణమౌతుంది ('Squaring the Circle'). ఈ విధంగా ఓ వినూత్న మైన ఒరవడి సృష్టించాడు చిరంజీవి రాజకిశోర్. ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదివి కలాంతో కాసేపు కాలక్షేపం చేయగలరని, అబ్దుల్ కలాంగారి నుండి అమూల్యమైన మార్గదర్శనం ఆశిస్తూ, చిరంజీవి రాజకిశోర్‌కి అనేక ఆశీస్సులు అందజేస్తున్నాను.

– ఆచార్య వి.బాలమోహన్ దాస్
విశ్రాంత ఆచార్యులు, ఆంధ్ర విశ్వకళాపరిషత్
పూర్వ వైస్ ఛాన్సలర్,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.



రాజహంస
రచయిత్రి: డా. దిట్టకవి శ్యామలాదేవి
పుటలు: 360, వెల: రూ.275/-
ప్రతులకు : 9700332443

ఇలాంటివి కృష్ణగోదావరి తీర గ్రామాల్లో ఎన్నో ఉన్నాయి. పెంకుటిల్లు దాబాలుగా మారాయి. పరువు ప్రతిష్టల కోపం పరితపించే సంప్రదాయవాదులు, లుంబిని వనాలు, సరితలు, వెంకట్రామయ్యలు, డాక్టర్ రవీంద్రలు వీరంతా కల్పిత వ్యక్తులు కారు. ఇంకా చెప్పాలంటే విశ్వనాథ వారి సుబ్బన్నపేట వంటిదే వెంకటాపురం.

ఇందలి ప్రతి సన్నివేశమూ ఆమె స్వీయ దర్శనమేనని అని మనం పోల్చుకోవచ్చు. ఇందులో మరియొక అంశం కథా కథనం, అపరాధ పరిశోధక నవల కాదు. అలా అని సస్పెన్స్ క్లైమాక్స్ లేకపోలేదు. తినబోతూ రుచులు అడగడం ఎందుకు? చదివి ఆనందించండి. మనం మరిచిపోయిన మరో మొహంజోదారో ఇది.

దత్తాత్రేయులు గారి కుటుంబంపై నాకున్న అభిమానం, దిశా దేవి మీద నాకు గల గౌరవము ఈ నాలుగు మాటలు రాయించింది. ఇది సంపూర్ణ నవలా పరిచయం కాదు. ఇది నవలలో పూర్తి కథాపరిచయం కాదు, యోగ్యతా పత్రం వంటి ఆనందానుభూతి.

శుభం భూయాత్

– ప్రొ. ముదిగొండ శివప్రసాద్

రాయడం మాత్రం మానొద్దు!

'రా'స్తే ఏమొస్తుంది? తెలుగువారికి సంబంధించి ఇది చాలా పెద్ద ప్రశ్నే. మరి అలాంటి విషయం చర్చించడం అంటే, అలాంటి రచన గురించిన రచనను చదివించాలంటే కష్టమే. ఆ కష్టం చేశారు డాక్టర్ గోవిందరాజు చక్రధర్. నా మట్టుకు నాకు రాయటమొక్కటే రససిద్ధినిస్తుంది అని ముందే చెప్పేశారు రచయిత. ఇందులో నాలుగు భాగాలు ఉన్నాయి– సెంట్రల్ థీమ్, క్రాఫ్ట్, కాంబో, కామెంట్.

రచన అంటే, ఎలా రచించాలి వంటి అంశాలతో ఇంగ్లిష్‌లో చాలా పుస్తకాలు, టిప్స్ దొరుకుతాయి. తెలుగులో తక్కువ. ఆ లోటు తీరుస్తుంది ఈ రచన. ఎందుకు రాస్తున్నామో రచయితలకు తెలిసి ఉండాలి. ఎవరి పక్షం వహిస్తున్నామో స్పష్టత ఉండాలి. ఏ మంచి కోసం కలం పట్టామో అవగాహన కావాలి. అచ్చులో కనిపించినవన్నీ సంఘ శ్రేయస్సు కోసం కాదని ఒప్పుకోక తప్పదు. కనీసం మానసికానందం వాటి ధ్యేయం కాదనీ మనవి.



రాస్తే ఏమొస్తుంది
గోవిందరాజు చక్రధర్
పే.126, వెల: 150
ప్రతులకు: 7989546568

వ్యాసం, కథ, కవిత్వం వేర్వేరు. వీటి భాషలోని సాంద్రత వేరు. అనువాదం వీటన్నిటికీ భిన్నమైనది. ఇవన్నీ ఇప్పటి రచయితలకి తప్పకుండా తెలియవలసిన అంశాలు. వీటికి సంబంధించిన మెలకువలను ఈ పుస్తకం ద్వారా నేర్చుకోవచ్చు. చివరన కొన్ని వర్తమాన కాల సామాజికాంశాలను చర్చించడం అందుకేనేమో కూడా. రచయితకు జానర్‌ను బట్టి చక్కని పరిజ్ఞానం ఉండడం అత్యవసరం. అది కొత్తగా రాస్తున్న వారు అంగీకరించవలసిన వాస్తవం. రచనలు చేయడానికి తమను తాము ఎలా సంసిద్ధులను చేసుకోవాలో ఈ పుస్తకం చెబుతుంది. మొదట లాభ నష్టాలు బేరీజు వేసుకోవడం మీద దృష్టి పెట్ట కుండా, 'రాయడం మాత్రం ఎన్నడూ మానకండి' అని చక్రధర్ మాస్టారు చెబుతున్న పాఠం విస్మరించరానిది. చదవడం తగ్గిపోతోంది. కాబట్టి రాసేవాళ్లూ తగ్గుతున్నారు. అలా అని అసలు లేకపోలేదు. వాళ్లకి ఈ పుస్తకం బాగా ఉపయోగపడుతుంది.

అనగా అనగా... అంటూ మొదలైన కథా సాహిత్యం సుదూరమే ప్రయాణించింది. జీవితంలోని మెరుపు వంటి ఒక మలుపును అక్షరబద్ధం చేసే కథ ప్రపంచం మొత్తం వ్యాపించింది. భారతీయ భాషాలలో ఎన్నో గొప్ప కథలు వచ్చాయి. వస్తున్నాయి. డిసెంబర్ 21 జాతీయ చిన్న కథా దినోత్సవం సందర్భంగా 'ఇంద్రధనుస్సు' పేరుతో ఏడు కథల పరిచయాలను మీ ముందు ఉంచుతున్నందుకు సంతోషిస్తున్నాం. ఇంతకీ డిసెంబర్ 21వ తేదీనే కథా దినోత్సవంగా ఎందుకు ఎంపిక చేశారు? అది మొత్తం సంవత్సరంలో నిడివి తక్కువ రోజు.



బెంగాలీ / రవీంద్రనాథ్ టాగూర్

ప్రభూ! మీ బిడ్డ ఇడుగో!

ఆ విశ్వకవి మన పురాతన మహాకవుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని 19వ శతాబ్దంలో జన్మించారని అనిపిస్తుంది. ఆయన తన 'గీతాంజలి'ని సాహితీ సరస్వతికి అర్పించారు. సాహిత్య నోబెల్ అందుకున్న (1913) రవీంద్ర నాథ్ టాగూర్ రచనల అధ్యయనం గీతాంజలి దగ్గర ఆగిపోతే ఎంతో కోల్పోతాం. ఆయన నాటకాలు, గేయాలు, బాల సాహిత్యంలో ప్రతి అక్షరం రసరమ్యమే. ఆయన కథలలో 'ప్రభూ! మీ బిడ్డ ఇడుగో!' ఒకటి. 'ది గ్రేట్ స్టోరీస్ ఆఫ్ ది వరల్డ్' పేరుతో 'రీడర్స్ డైజెస్ట్' 2000 సంవత్సరంలో వెలువరించిన సంకలనంలో చేరిన రచన. డా. అక్కిరాజు రమాపతిరావు 'విపుల' మాసపత్రిక కోసం దీనిని అనువదించారు.

రామ్‌చరణ్ అనే ఒక నౌకరు ఇందులో కథానాయకుడు. అతడు చేసిన త్యాగమే ఇతివృత్తానికి చోదకశక్తి. పన్నెండేళ్ల వయసులో రామ్‌చరణ్ ఒక ఇంటిలో పనివాడిగా చేరతాడు. ఒక పసివాడి పెంపకం అతడికి అప్పగిస్తారు. ఆ పసివాడు పెద్దవాడై న్యాయశాఖలో చేరి పెళ్లి చేసుకుని ఓ బిడ్డకు తండ్రి అవుతాడు. ఆ తండ్రి అనుకూల్. అనుకూల్ కొడుకు పెంపకం కూడా రామ్‌చరణ్‌కే అప్పగిస్తుందా కుటుంబం. ఈ భాగం వరకు ప్రత్యేకత ఏమీ లేదు. ఆ తరువాత కథ తిరిగే రెండు మలుపులు రవీంద్రుని అసాధారణ సృజనను పరిచయం చేస్తాయి.

అనుకూల్‌కు మరొక ఊరు బదలీ అవుతుంది. అక్కడికి కూడా రామ్‌చరణ్‌ను తీసుకుని వెళతారు. ఆ ఊరు పద్మానది ఒడ్డున ఉంది. అనుకూల్ తన కొడుకును ఆడించడానికి వీలుగా చిన్న తోపుడుబండి కొన్నాడు. పట్టు వస్త్రాలు, బంగారు మురుగులు, కడియాలు వంటివి కూడా చేయించాడు.

ఆ వర్షాకాలంలో విపరీతంగా వర్షాలు కురిశాయి. పద్మానది పొంగి పొరలింది. కొన్ని రోజులు ఇంటిలో బందీ అయిన ఆ చిన్నారి వర్షం తగ్గిన రోజే తోపుడుబండి ఎక్కి కూర్చున్నాడు. పద్మ ఒడ్డున షికారు. దూరంగా ఏవో పూలు కనిపించాయి. అవి కావాలని అడిగాడు చిన్న అయ్యగారు. మారాం చేశాడు. ఎక్కడికీ వెళ్లవద్దని, బండి దిగవద్దని చెప్పి, రామ్‌చరణ్ అదుసులో నుంచి నడిచి ఆ చెట్టు వద్దకు వెళ్లాడు. పసివాడికి కెరటాలలో ఏదో పిలుపు వినిపించింది. బండి దిగి వెళ్లాడు. దారిలో కనిపించిన చిన్న కర్రను తీసుకుని చేపల వేట ఆట ఆడుకున్నాడు. 'తరువాత ఏం చెప్పాలి!' అదే జరిగింది. రామ్‌చరణ్ అర్ధరాత్రి అయ్యేవరకు ఆ పసివాడిని పిలుస్తూనే ఉన్నాడు. ఇంటి యజమానురాలు ఎదురు చూసి చూసి మనుషులను పంపించింది. పిల్లవాడు ఏడీ అంటే తలబాదుకుంటాడే తప్ప ఒక్క మాట చెప్పడు రామ్‌చరణ్. ఉద్వాసన తప్పలేదు. తన స్వగ్రామం వెళ్లిన తరువాత అతడి భార్య గర్భం దాల్చింది. మగపిల్లవాడిని కని చనిపోయింది కూడా. రామ్‌చరణ్ వితంతు సోదరి ఆ పిల్లవాడి బాధ్యతను స్వీకరించింది.

ఆ పిల్లవాడిలోనే పద్మానదిలో కలసిపోయిన అనుకూల్ కుమారుడు కనిపించాడు. అందుకే తన సర్వస్వం ధారపోస్తూ ఒక ధనిక కుటుంబంలో బిడ్డను సాకినట్టే సాకాడు. పెద్ద చేసి, మంచి విద్యాసంస్థలో చేర్చాడు. హాస్టల్‌లో ఉంచాడు. ఒకరోజు అనుకూల్ ఇంటికి వెళ్లిన రామ్‌చరణ్ ఒక విషయం చెబుతాడు. వారి కుమారుడు ఆరోజు పద్మానదిలో చనిపోలేదనీ, తానే దాచేశాననీ ఇప్పుడు అప్పగిస్తాననీ చెబుతాడు. అనుకూల్, ఆయన భార్య రామ్‌చరణ్ కొడుకుని తమ బిడ్డ అనే నమ్ముతారు. అయితే రామ్‌చరణ్‌కు తమ ఇంట్లో స్థానం లేదని అనుకూల్ చెబుతాడు. అది పెద్ద నిరాశ రామ్‌చరణ్‌కి. కానీ చిరకాలానికి నడిచొచ్చిన తమ కొడుకు సూచన మేరకు నెల నెల కొంత డబ్బు పంపించడానికి అనుకూల్ అంగీకరిస్తాడు. మొదటి నెల డబ్బు పంపినా, అది తిరుగు టపాలో వచ్చేసింది అంటూ కథ ముగించారు టాగూర్.

ఈ కథలో పాఠకుడి ఊహాశక్తికి పరీక్ష పెడుతూ, తన సృజనాత్మక ప్రతిభను శిఖరాయమానంగా ప్రదర్శించారు రవీంద్రుడు. ఉపమానాలు, అక్షరచిత్రాలు స్మరణీయంగా ఉంటాయి. అనుకూల్ చిన్నారి కొడుకు పద్మానదిలో పడిపోవడానికి ముందు ఒక గాలివానకు దగ్గరగా ఉండే వాతావరణం కల్పించారు. అది రామ్‌చరణ్ గుండెలలో చెలరేగనున్న తుపానుకు ప్రతీక అనిపిస్తుంది. పసివాడిని తీసుకువెళ్లబోతున్న నదిని విశ్వకవి విపరీతంగా ఆకలిగొన్న బ్రహ్మాండమైన సర్పంతో పోల్చారు. 'ప్రతిరోజు కుండపోతగా వర్షాలు కురిసాయి. విపరీతంగా ఆకలిగొన్న బ్రహ్మాండమైన సర్పంలాగా నది అంతకంతకూ పొంగి ఉరవడించి పరవళ్లు తొక్కి మైదాన గ్రామాలను, పొలాలను ఆక్రమించింది' అన్నారు టాగూర్. రామ్‌చరణ్ హెచ్చరికలన్నింటిని గంగలో వదిలిపెట్టించి ఆ పసివాడిని బండి దిగి వెళ్లిపోవడానికి కారణమైన ఆకర్షణను కూడా రచయిత వర్ణించారు. 'ఆ నది అలల పకపక నవ్వులు, తుళ్లింతలు ఎలా ఉన్నాయంటే తమ సంరక్షకుడి కన్నుకప్పి అతడి కట్టడిని ఏమాత్రం లక్ష్యం చేయకుండా వెయ్యిమంది పిల్లలు అల్లరి నవ్వులతో తప్పించుకొని పారిపోతున్నట్టున్నాయి'. పసివాడిని మింగిన నది, 'తనకేం తెలియనట్టూ, తానేమీ పట్టించుకోనట్టూ మానవ జీవితంలో అత్యంత సాధారణమైన, అతి స్వల్ప విషయమైన శిశువు మృతి తనకేమీ పట్టనట్టుగా ఆనంద ప్రవాహం తన గంభీర గర్జనతో సాగుతూనే ఉంది.' కాబట్టి సృజన, జీవన తాత్వికతలను కలబోసి ఈ కథలో ప్రవహింప చేశారు విశ్వకవి.

– పరిచయ: డా. గోపరాజు నారాయణరావు

ఇంద్రధనుస్సు

ఉరి

తెలుగు, విశ్వనాథ సత్యనారాయణ

వందమంది నేరగాళ్లు తప్పించుకున్నా, ఒక్క నిరపరాధికి కూడా శిక్ష పడకుండా చూడడమే చట్టాల కర్తవ్యం అన్న సూత్రాన్ని ప్రశ్నిస్తున్నట్టు ఉండే కథ 'ఉరి'. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 1950లో రాశారు. ఉరికంబం ఎక్కబోతున్న అమాయకుడి ఘోష ఒకటే ఇందులో వినిపించారాయన. అతడి అంతరంగాన్ని ఆవిష్కరించడమే ధ్యేయం అన్నట్టు, అందుకు పాఠకుడిలో తిరుగులేని ఏకాగ్రతను నిక్షిప్తం చేయడానికి కథలో మరొక గొంతు ఏదీ వినపడ నివ్వలేదు. అంటే మరొక పాత్ర ఏదీ ప్రవేశపెట్టలేదు. ఉరితాడు బిగుసుకోవడానికి సిద్ధంగా ఉన్న కంఠంలోని క్షోభను నిజంగా విశ్వనాథ పాఠకుల అనుభవానికి తెచ్చారు. చిన్నకథ, పెద్ద సందేశం.

భారతదేశం దారుణమైన దుర్భిక్షాలను అనుభవించింది. మీడియా విస్తృతి కారణంగా ఇవాళ ప్రపంచం చూసిన సోమాలియా కరవు కాటకాల వాస్తవ చిత్రాలను ఆనాడు చూసే అవకాశం లేకపోయింది. అలాంటి కరవును ఈ కథకు నేపథ్యంగా చేసుకున్నారు విశ్వనాథ. నాలుగు రోజులుగా పస్తులున్న తన కుటుంబానికి పిడికెడు మెతుకులు పెట్టాలన్నది అతడి ప్రయత్నం. కష్టపడి తెచ్చుకున్న నాలుగు రాళ్లతో బియ్యం దుకాణం ముందు నుంచున్నాడు. పులితోక వంటి వరసకి చివర అతడే. ఆఖరికి ఒక వృద్ధురాలు తనకు వచ్చిన బియ్యంలో సగం రెట్టింపు ధరకు ఇచ్చింది. కానీ అది గొడ్లు మాత్రమే తినగలిగిన బియ్యం. కాస్త దంచి పట్టుకు వెళ్లడానికి ఏ కుటుంబమూ అనుమతించలేదు. ఆ బియ్యమే వండి పిల్లలకు పెట్టింది. ఆ క్షణంలో ఆకలి తీరిందేమో కానీ, మరునాడు కడుపు నొప్పితో విలవిలలాడేటట్టు చేశాయా తిండిగింజలు. తరువాతి రోజున బియ్యం పంచుతున్నారని తెలిసి గుంపులు గుంపులుగా జనం వెడుతుంటే ఇతడు కూడా వెళ్లాడు. కానీ అక్కడ పెద్ద గలాటా జరుగుతోంది. పోలీసులు వచ్చారు. కాబట్టి అందరికీ తప్పక బియ్యం దొరుకుతాయని ఇతడు అనుకుంటాడు. కానీ వాళ్లు వచ్చింది బియ్యం సమంగా అందేలా చేయడానికి కాదు. వచ్చిన వాళ్లందరినీ చెదరగొట్టడానికి. సాధారణ ప్రజానీకానికి, పోలీసులకి ఘర్షణ జరిగింది. పోలీసులు తుపాకులు కాల్చారు. జనం రాళ్లు విసిరారు. ఆ బీభత్సం చూసి వెళ్లిపోదామని అనుకుంటాడు ఇతడు. కానీ నాలుగు రోజులుగా తిండి లేదన్న వాస్తవం కదలనీయలేదు. ఇంతలో ఒక రాయి వచ్చి ఇతనికి సమీపంలో ఉన్న రక్షకభటుడి కణతకు తగిలి అతడు మరణించాడు. ఇక తప్పక శక్తినంతా కూడదీసుకుని పరుగుపెడుతుంటే వెనక నుంచి నెత్తి మీద బలంగా ఏదో తగిలి స్పృహ కోల్పోయాడు. లేచి చూస్తే, కారాగారం. విచారణలో ఉరిశిక్ష పడింది.

అసలు రాయి విసరడం మాట అటుంచి, తనకు చేయి ఎత్తే శక్తే లేదు. అయినా చంపడంలో ఇన్ని భేదాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటాడు. రాయి తగిలి మనిషి చనిపోతే శిక్షా! తుపాకీ గుండు తగిలి చనిపోతే శిక్ష లేదా? అని కూడా చాలా పెద్ద సందేహమే అతడికి వచ్చింది. నేను మనిషిని చంపానని ఉరిశిక్ష వేసారు. ఆ చంపానన్నది నాకు తెలియదు. మీకూ తెలియదు. చంపానని సాక్ష్యం ఇచ్చిన వాళ్లకీ తెలియదు అంటాడు.

మీరు నాకు శిక్ష ఖరారు చేసి మాట్లాడమన్నారు. ఏం ప్రయోజనమో మీకే తెలియాలి అన్నట్టు కూడా వాదిస్తాడు. అయినా మాట్లాడడమే మంచిది కాబట్టి అంటూ, తన కుటుంబం గురించి ప్రస్తావించాడు. వాళ్లు ఈ పాటికి తిండిలేక పస్తులతో చనిపోయి ఉంటారు. ఒకవేళ అలా జరగకపోతే వారిని ఎక్కడ ఉన్నా జైలుకు తీసుకువచ్చి, నాకు తిండి పెట్టినట్టే వాళ్లకీ పెట్టమని కోరుతున్నాను అంటాడు. ఇదే అతడి ఆఖరి కోరిక. స్వేచ్ఛా ప్రపంచంలో కూలి చేద్దామను కున్నాడు అతడు. దొరకలేదు. బయట ప్రపంచంలో లేని భోజన వసతి కారాగారంలో ఉందని నిర్ధారణకు రావడం పెద్ద వైచిత్రి.

1971లో విశ్వనాథ జ్ఞానపీఠ్ పురస్కారం అందుకున్నారు. ఆ పురస్కారం అందుకున్న తొలి తెలుగు రచయిత ఆయనే. లోతైన ఇతివృత్తాలతో శతాధిక గ్రంథాలు రచించిన విశ్వనాథ, చిన్నకథల లోను బలమైన సామాజిక అంశాలను చర్చించారు. ముప్పయ్‌కి పైగా ఉన్న ఆయన చిన్నకథలలో దేనిని పరిశీలించినా ఒక పెద్ద నేపథ్యమే కనిపిస్తుంది. ఉరి అలాంటి కథ. ఈ కథలోని విషాదం పాఠకుల మనోఫలకాల మీద చిరకాలం వేలాడుతూనే ఉంటుంది.

971లో విశ్వనాథ జ్ఞానపీఠ్ పురస్కారం అందుకున్నారు. ఆ పురస్కారం అందుకున్న తొలి తెలుగు రచయిత ఆయనే. లోతైన ఇతివృత్తాలతో శతాధిక గ్రంథాలు రచించిన విశ్వనాథ, చిన్నకథలలోను బలమైన సామాజిక అంశాలను చర్చించారు. ముప్పయ్‌కి పైగా ఉన్న ఆయన చిన్నకథలలో దేనిని పరిశీలించినా ఒక పెద్ద నేపథ్యమే కనిపిస్తుంది. ఉరి అలాంటి కథ. ఈ కథలోని విషాదం పాఠకుల మనోఫలకాల మీద చిరకాలం వేలాడుతూనే ఉంటుంది.

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా ప్రసిద్ధి గాంచిన ఉదంతం 1857 సిపాయీ కలహం. ఇది ఈస్టిండియా కంపెనీ అనే శుద్ధ కిరాణా వర్తకుల ఏలుబడి నుంచి భారత్‌ను బ్రిటిష్ రాణి పాలనలోకి నెట్టింది. ఇది విఫలమయిందనే అనాలి. కానీ చరిత్ర మరువలేని ఘటన ఇది. దీని ప్రభావం చిన్నదేమీ కాదు. అయినా కాల్పనిక సాహిత్యంలో ఈ ఘటన ఆధారంగా వచ్చిన రచనలు తక్కువే. అయినా వాటిలో

'నిహాల్‌సింగ్ చెప్పిన 1857 కథ' ఒకటి. ప్రఖ్యాత పత్రికా రచయిత, సృజనాత్మక రచయిత కుశ్వంత్‌సింగ్ ఆంగ్లంలో రచించిన ఢిల్లీ అనే రచనలో ఇదొక భాగం. దీనిని పరవస్తు లోకేశ్వర్ హృద్యంగా తెనిగించారు.

కంపెనీ పాలన మీద తిరుగుబాటు చేసిన జఫార్‌ను అణచివేయడానికి తమ సేనలో వచ్చి చేరాల్సిందిగా ఆ సంస్థ పాలకుడు పంజాబ్‌లో చాటింపు వేయడం దగ్గర కథ ఆరంభమవుతుంది. అలా ఆ ఊరి నుంచి నిహాల్, నాథాసింగ్, లేహనా కంపెనీ సైన్యంలో చేరతారు. ఛత్రపతి శివాజీ మీద, ఆయన ఆశయం మీద కత్తి కట్టిన ఔరంగజేబుకు వారసుడు కాబట్టి జఫార్‌కు వ్యతిరేకంగా మరాఠాలు కంపెనీ వెనక చేరారు. నిజానికి తాంతియా తోపే, నానా సాహెబ్ మళ్లీ ఆంగ్లేయులకు వ్యతిరేకంగానే ఉన్నారు. మొత్తం మరాఠాలు ఆంగ్లేయుల పంచన లేరు. 'తెలివితక్కువ' గూర్ఖాలూ అంటకాగారు. ఈ కథ కాన్వాస్ పెద్దదే. 1857 వంటి పెద్ద సామాజిక సైనిక సంఘర్షణ అయినా దానిని స్వరూపాన్ని నిహాల్ సింగ్ పాత్ర ద్వారా ప్రతిభావంతంగా చిత్రించారు కుశ్వంత్.

నిహాల్‌ను రెండు అంశాలు కంపెనీ సైన్యంలోకి పంపాయి. చిన్నతనం నుంచి తల్లి చెప్పే మొగలుల అరాచకాలు. వాటికి తమ గురువుల బలిదానాలు. రెండోది– ఢిల్లీ నగరం అంటే మాటలకి అందని ఒక ఆకర్షణ. మీరు ఢిల్లీ చూడవచ్చు. ఈ యుద్ధంలో జఫార్‌ను ఓడిస్తే, ఢిల్లీని దోచుకునే అవకాశం కంపెనీయే ఇస్తుంది. ఇవి కంపెనీ సైనికుడు తన చాటింపు ఇచ్చిన హామీలే. పైగా నిహాల్ అనుకోకుండా సిక్కు పటాలం అధికారి హడ్సన్‌కు ఆర్డర్లీగా అవకాశం పొందుతాడు. మే మాసపు (మే 10న మంగళ్ పాండే తొలి తూటా పేల్చాడు) మండుటెండలలో ఈ పటాలం ఢిల్లీ సరిహద్దులకు చేరింది. అక్కడే హడ్సన్ నాయకత్వంలోని ఈ పటాలం మీద దాడి జరుగుతుంది. అంటే కంపెనీ సేన మీద. దాడికి దిగిన సైనికులు కూడా కంపెనీ యూనిఫారాలలో ఉన్నారు. అందులో అల్లాహో అక్బర్, హరహర మహాదేవ్ నినాదాలు దాడికి దిగిన సైనికుల నుంచి కలగాపులగంగా వినిపిస్తున్నాయి. వీళ్ల నాయకుడు మంగళ్ పాండే. మూడు కాళ్ల ఎనభయ్ ఏళ్ల ముసలి జఫార్‌ను మళ్లీ భారత్‌కు చక్రవర్తిని చేయాలన్న గొంతెమ్మ కోరిక వీళ్లదనుకుంటాడు నిహాల్. కంపెనీ సరఫరా చేస్తున్న తుపాకీ తూటాల మీద ఆవు, పంది కొవ్వులు పూశారన్న మాట హిందువులను, ముస్లింలను అప్పుడు ఏకం చేసింది. మీరట్ సైనిక కేంద్రాలలో తిరుగుబాటు మొదలై లక్నో వరకు వ్యాపిం

కన్నడ / మాస్తి వేంకటేశ అయ్యంగార్

గూడు చెదిరింది

పక్షయినా, మనిషయినా భద్రత లేకపోతే అంతే. ఇది ప్రపంచ పోకడ. ఈ అంశాన్ని రెండు పక్షిగూళ్ల నేపథ్యంతో రమణీయంగా వర్ణించారు ప్రఖ్యాత కన్నడ రచయిత, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత (1983) మాస్తి వేంకటేశ అయ్యంగార్. ఒక మధ్య తరగతి ఇంటి ఆవరణలో ఉన్న చెట్టు మీద ఒకసారి ఒక చిన్న పక్షిని ఆ ఇంటి యజమాని గమనిస్తాడు. తన బొటన వేలు కంటే కాస్త పెద్దది. కానీ ఎంతో అందంగా ఉంది. తన పొట్ట, కుచ్చులాంటి తోక సుందరంగా ఉన్నాయి. కొన్నిరోజుల తరువాత దాని జంట పక్షితో సహా వచ్చిన సంగతిని ఆ ఇంట్లోని భార్యాభర్తలు గమనిస్తారు. ఇంకొన్ని రోజులు గడిచాక, రెండు దాలియా చెట్టు కొమ్మల మధ్యన అవి గూడు కట్టిన సంగతి ఇల్లాలు గమనించి భర్తకు చెబుతుంది. తరువాత అందులో రెండు చిన్న చిన్న గుడ్లు కనిపిస్తాయి. తరువాత ఒక గుడ్డు కింద పడిపోయి కనిపించింది. ఆ తరువాత అదే చెట్టు మీదనే కాస్త పైన కాకి గూడు వెలసింది. అప్పటి నుంచి వారికి సమస్య మొదలయింది. మొదట వచ్చిన ఆ చిన్నారి పక్షులు ఏమీ గోల చేసేవి కాదు. కానీ కొత్తగా గూడు కట్టుకున్న కాకులు మాత్రం ఆ చెట్టు దగ్గరగా ఎవరు వచ్చినా నెత్తి మీద పొడిచేవి. మరొక జంతువు, పక్షి కూడా ఆ ప్రాంగణంలోకి రావడం వాటికి ఇష్టం ఉండదు. ఒకసారి కోతులు గుంపు వచ్చింది. గూడు కట్టుకున్న కాకులే కాకుండా, ఎక్కడ నుంచో వచ్చిన కాకులు కూడా నానా అల్లరి చేశాయి. అది ఆ ఇంటి వారికి భరించశక్యం కాని స్థాయిలో ఉంది. ఒకరోజు చాలా కాకులు వేగంగా నేల మీద వెళుతూ, బలంగా పొడిచి పైకి వస్తున్నాయి. ఇల్లాలు కిందకి వెళ్లి చూసింది. ఇంతకు ముందు గూడు కట్టుకున్న గూటి లోని పక్షి పిల్లే అది. దాని ఒక్కొక్క కాకి కిందకి వస్తూ బలంగా పొడిచి వెళ్లిపోతోంది. ఆ భార్యా భర్తలు కిందికి వెళ్లే సరికే ఆ పిల్ల చనిపోయి ఉంది. చెట్టు మీద ఒకచోట ఆ చిన్ని పక్షులు ఒకదాన్ని ఒకటి కరుచుకుని కూర్చుని దీనంగా కింద చనిపోయిన తమ పిల్లను జాలిగా చూసుకుంటున్నాయి. ఇల్లాలు చెమర్చిన కళ్లతో ఇంట్లోకి వెళ్లిపోతుంది.

కథను ఈ మాటలతో ముగించారు మాస్తి. 'పక్షయినా, మనిషయినా భద్రత లేకపోతే అంతేగా! పొంచి ఉన్న దుష్టశక్తులు ఉత్తపుణ్యానికి అమాయకుల్ని పొట్టన బెట్టుకోవడం అంటే ఇదేగా! ఛ, ప్రపంచపు పోకడ నా ముంగిట్లో నా కళ్లారా చూడవలసి రావడం ఎంత బాధాకరం!' అనుకున్నాడు ఇంటి యజమాని. మన భద్రత మన

కథను ఈ మాటలతో ముగించారు మాస్తి. 'పక్షయినా, మనిషయినా భద్రత లేకపోతే అంతేగా! పొంచి ఉన్న దుష్టశక్తులు ఉత్తపుణ్యానికి అమాయకుల్ని పొట్టన బెట్టుకోవడం అంటే ఇదేగా! ఛ, ప్రపంచపు పోకడ నా ముంగిట్లో నా కళ్లారా చూడవలసి రావడం ఎంత బాధాకరం!'

ఇంగ్లిష్ / కుశ్వంత్ సింగ్

నిహాల్‌సింగ్ చెప్పిన 1857 కథ

చింది. ఝాన్సీ, గ్వాలియర్, అవధ్ సంస్థానాధీశులు సర్వం కోల్పోయి తిరుగుబాటుకు నాయత్వం వహిస్తున్నారు.

ఒక దశలో 'ఓయ్! సర్దార్! కూలి కోసం ఫిరంగీ (కంపెనీ)ల తరఫున ఎందుకు యుద్ధం చేస్తున్నావ్? మా వైపు రా, అంతకంటే ఎక్కువే ఇస్తాం' అని ఎద్దేవా చేసిన ఒక ముస్లిం సైనికుడి తల ఒక్క వేటుతో నరికేస్తారు, నిహాల్ సహచరులు. మరొకసారి 'గోమాంసం తినే మ్లేచ్ఛులకు సేవ చేయవద్దు, మనం పవిత్రయుద్ధం చేద్దాం' అంటూ గంగాజలంతో వచ్చిన బ్రాహ్మణులను, ఫిరంగీలకు వ్యతిరేకంగా జరుగుతున్న 'జిహాద్'లో పాల్గొనమని కోరిన ముస్లింలను నిహాల్ పటాలంలోని బెలూచీ పఠాన్లు, పంజాబీ ముస్లింలు చెట్లకు సామూహికంగా ఉరి తీశారు. యుద్ధంలో దొరికిన యాభయ్ మందిని హడ్సన్ ఘోరంగా చంపిస్తాడు.

ఇంత జరిగినా తాము గురుగోవింద్ సింగ్, అర్జున్ సింగ్, రంజిత్ సింగ్‌ల వారసులమని నిహాల్ గుర్తు చేసుకుంటూనే ఉంటాడు. ఇదే అతడిని జ్ఞానోదయానికి దగ్గరకు చేరుస్తుంది. వేసవి తరువాత వర్షం పడింది. ఆ వర్షంలో మూడు నెమళ్లు పురివిప్పి ఆడుతూ ఉంటాయి. వాటిని సహచరులకు చూపాలని అనుకుంటాడు. లోపలికి వెళ్లి నిద్ర ముంచుకు వస్తుంటే తుపాకీ పేలుళ్లు వినిపిస్తాయి. బయటకు వచ్చి చూస్తే మూడు నెమళ్లు విలవిలలాడుతూ ఉంటాయి. వీళ్ల దగ్గరా తాను పనిచేస్తున్నది? అని ప్రశ్నించుకుంటాడు నిహాల్. అప్పుడే ఉద్యమకారుల వైపున పనిచేస్తున్న ఒక ప్రౌఢ వేశ్య నిహాల్‌కి దొరికి పోతుంది. ఆమె ముస్లిం. ఆ పటాలంలో కొందరి తల్లులకు ఉన్నంత వయసు ఆమెది. అయినా పంచుకుని ఆపై యథాప్రకారం కాల్చి వేయాలని అనుకుంటారు. అయితే తొలి అవకాశం వచ్చిన నిహాల్‌లో పరివర్తన వస్తుంది. ఆమెను శిబిరంలోకి తీసుకుపోయి, క్షమించమని పాదాలు తాకి వెనక మార్గం నుంచి బయటకు పంపుతాడు. ఆకాశం వైపు పెట్టి తుపాకీ పేల్చాడు అంటూ కథ ముగించారు కుశ్వంత్.

1857 పోరాటం విఫలం కావడానికి సామాజికంగా పని చేసిన వాతావరణాన్ని చిత్రించడమే కుశ్వంత్ కథకు ధ్యేయమని అనిపిస్తుంది. సిక్కులు, గూర్ఖాలు, మరాఠాలు ఆ సమయంలో బ్రిటిష్ జాతికి అనుకూలంగా పనిచేశారు. తమ మతగురువును చాందినీ చౌక్ దగ్గర దారుణంగా చంపిన ఔరంగజేబ్ వారసుడు బహదూర్ షా జఫార్ కాబట్టి సిక్కులను కంపెనీ తనకు అనుకూలంగా తెచ్చుకోగలిగింది. కంపెనీ సైన్యం క్రూరత్వం, ఆంగ్ల పాలనను అంతం చేయాలన్న ఉద్యమకారుల ఆకాంక్ష కుశ్వంత్ నేర్పుగా చిత్రించారు. విశేషమైన చారిత్రక సమాచారాన్ని అందిస్తూనే, కథా ప్రక్రియకూ ఎంతో న్యాయం చేశారు.

చేతులలో మాత్రమే లేదు. భద్రత అనేది మన ఇరుగు పొరుగు మీద కూడా ఆధారపడి ఉంది. వారిని మనం అర్థం చేసుకోవడంలో విఫలం కాకపోవడం మీద ఆధారపడి ఉంది. ఒకే జాతి అయినా ఒకే దృష్టి ఆ పక్షుల మధ్య కనిపించదు. నిస్సాయత, దుండగీడుతనం ఈ రెండే కనిపించాయి. రచయిత చెప్పిన లోకం పోకడ అంటే అదే.

ఉర్దూ / గుల్జార్

విభజన

1947 నాటి భారత్-పాకిస్తాన్ విభజన పెద్ద గాయాన్నే మిగిల్చింది. కాలం మీద దాని జాడ కూడా లోతైనది. విభజన సమయంలో కాందిశీకులుగా వచ్చిన హిందువుల, సిక్కుల విషాదం ప్రపంచ చరిత్రనే నివ్వెరపరిచింది. మతోన్మాదంతో చెలరేగిన మూకల చేతులలో మరణించినవారు, మూక దాడుల వేళ తప్పిపోయిన వారు, మతాంతరీకరణలు పెను విషాదాన్ని భారత జాతికి ఎప్పటికీ తీరని చేదు అనుభవాన్ని ఇచ్చాయి. అలాంటి ఒక స్వీయానుభవాన్ని కథగా మలిచారు గుల్జార్. ప్రఖ్యాత చలనచిత్ర రచయిత, జ్ఞానపీఠ్ గ్రహీత గుల్జార్.

1947లో వారి కుటుంబం పాకిస్తాన్ నుంచి భారత్‌కు కాందిశీకులుగా వచ్చింది. దాదాపు 35 ఏళ్ల తరువాత, అంటే 1984-85 ప్రాంతం నుంచి ఆయనకు ఒక విచిత్ర సమస్య మొదలయింది. అమృత్‌సర్ నుంచి ఒకాయన తరచు ముంబైలో ఉండే గుల్జార్‌కు ఉత్తరాలు రాసేవాడు. అందులో సారాంశం ఒక్కటే. విభజన వేళ తప్పిపోయిన వారి కుటుంబ సభ్యులలో గుల్జార్ ఒకరు. అదేమీ కాదంటూ గుల్జార్ ఎన్ని



ప్రత్యుత్తరాలు రాసినా ఫలితం లేదు. లేఖల పరంపర సాగుతూనే ఉంది. ఆఖరికి గుల్జార్ ప్రత్యుత్తరాలు ఇవ్వడం మానుకున్నారు. మళ్లీ సంవత్సరం తరువాత సాయి పరాంజపే అనే సినీ నిర్మాత ఢిల్లీ వాసి హర్బజన్ సింగ్ తనను కలుసుకోగోరుతున్నాడని చెప్పారు. అందుకే ముంబై వస్తాడట కూడా. 'ఆయన నన్ను ఎందుకు కలవాలని అనుకుటుంటున్నారు' అని అడిగితే, మళ్లీ కథ మొదలు. నీవు వారి కుటుంబం నుంచి విభజన వేళ తప్పిపోయిన సభ్యుడవని వారు నమ్ముతున్నారని సాయి చెప్పారు. తరువాత ప్రముఖ సోషలిస్ట్ మధు దండావతే సతీమణి కూడా కలుసుకోవాలని అనుకుంటు న్నారని, అమోల్ పాలేకర్ అనే నటుడు సిఫారసు చేశాడు. కారణం– సరిగ్గా ఇదే. అంత వయసు ఉన్న హర్బజన్ సింగ్ తన కోసం శ్రమపడి ముంబై రానక్కర లేదని, ఢిల్లీ వెళ్లినప్పుడు కలుస్తానని చెప్పారు గుల్జార్. అన్నట్టే చలన చిత్రోత్సవానికి వెళ్లినప్పుడు ఆ హర్బజన్ సింగ్ ఇంటికి వెళ్లారు.

వారి ఇంట్లో విభజన సమయంలో ఒక అమ్మాయి, అబ్బాయి తప్పిపోయారు. చాలా ఏళ్లకు అమ్మాయి ఆచూకీ దొరికింది. ఆ బాలిక పేరు సత్య. కానీ వాస్తవ తల్లిదండ్రులకు దొరికినప్పుడు ఆమె పేరు దిల్షాద్. ఆమెను ఒక ముస్లిం కుటుంబం చేరదీసి, మతం మార్చి వారి ఇంటి కోడలిగా చేసుకున్నారు. ఇక తప్పిపోయిన అబ్బాయి పూరణ్ సింగ్. తల్లి...అంటే హర్బజన్ భార్య ఎంతో బతిమలాడుతుంది,' 'నీవు మతం మారినా, పేరు మార్చుకున్నా అభ్యంతరం లేదు. మా కన్నబిడ్డవన్న సంగతి ఒప్పుకుంటే చాలు' అంటుంది. కన్నీటిపర్యంతమవుతుంది. నిజంగానే వీరు చెప్పినట్టు గుల్జార్ తప్పిపోలేదు. తల్లిదండ్రులతోనే ఢిల్లీ, ఆపై ముంబై చేరుకున్నారు. ఆ మాటే. చెప్పి తిరిగి వచ్చేశారాయన. 1993లో ఇక్బాల్ సింగ్ అనే వ్యక్తి నుంచి ఉత్తరం వచ్చింది. ఆయన హర్బజన్ కుమారుడు. హర్బజన్ మరణవార్తను మోసుకొచ్చిన ఉత్తరమది. 'ఎందుకో నా స్వంత తండ్రి చనిపోయి నంత బాధ కలిగింది' అంటూ కథ ముగించారు గుల్జార్. ఇంతకీ గుల్జార్ అసలు పేరు సంపూరణ్ సింగ్ కల్రా. ఆ పేరుతో తప్పిపోయిన పిల్లలు ఉన్న కుటుంబాలు ఇలా ఆవేదన పడ్డాయి.

ఇది గుల్జార్ స్వీయానుభవమే. కానీ ప్రపంచ చరిత్రలోనే ఒక విషాదాన్ని చాలా సున్నితంగా గుర్తు చేసే కథ ఇది. దీనిని డా. మృణాళిని అనువదించారు. 2024లో గుల్జార్ జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు.

తెలుగు / దాశరథి కృష్ణమాచార్యులు

ఇందుపుర దుర్గము

భారతభూమిలో పరాయి పాలన ఏదో ఒక ప్రాంతానికే పరిమితం కాదు. కొంత బ్రిటిష్ ఇండియా పదఘట్టనల కింద నలిగింది. మరికొంత భూభాగం సంస్థానాల కింద అణగారిపోయింది. వీటిలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన అణచివేత, తిరుగుబాటు, పోరాటం చాలా ప్రసిద్ధమైనవి. ఏ సాహిత్య ప్రక్రియ అయినా నిజాయతీతో ఆవిష్కృత మైతే, ఆ కాలాన్ని సత్యనిష్ఠతో చిత్రిస్తుంది. నేడు కొందరు నిజాం రాజ్యంలో జరిగి అకృత్యాలను దాచి పెట్టడం లేదా వక్రీకరించడం చేస్తున్నారు. కానీ నిజంగా ఆ అకృత్యాలను అనుభవించినవారి కథనాలు వేరుగా ఉన్నాయి. అలాంటిదే 'ఇందుపుర దుర్గము' కథ. జాగృతి వారపత్రిక (ఏప్రిల్ 9, 1949) ప్రచురించిన ఈ కథ రచయిత దాశరథి కృష్ణమాచార్యులు. కథ లక్షణాలు పుష్కలంగా ఉన్న స్వీయానుభవమే ఈ రచన.

నిజాం రాజ్య పతనానికి ఏడు మాసాల ముందు నాటి వాతావరణమే ఈ కథకు నేపథ్యం. డిసెంబర్ 13, 1947 అర్ధరాత్రి ఆయననూ, మిత్రులనూ వరంగల్లు జైలు నుంచి నిజామాబాద్‌కు తీసుకొచ్చి రైల్వేస్టేషన్‌లో ఉంచారు. మరునాడు తలుపులు మూసిన వ్యాన్‌లలో ఎక్కించి అక్కడికి రెండు మైళ్లలో ఉన్న కొండ మీదకు చేరవేసి అక్కడ పెట్టారు. అది శివాజీ అనుచరుడు రఘునాథ్ నివసించిన దుర్గం. అక్కడే ఒక కొలను కూడా ఉంది, పేరు రఘునాథ సాగరం. అక్కడ దేవాలయ శిథిలాలు కూడా ఉన్నాయి. రఘునాథుడు ఈ కోటను నిర్మించి సైన్యం కేంద్రీకరించి ఔరంగజేబ్ మీద దాడి చేసేవాడు. కానీ ఇప్పుడు జైలు బ్యారక్కులు. ఇవన్నీ తెలిశాక పిచ్చివాణ్ణి అయిపోయాను అన్నారాయన. ఓరుగల్లు శిల్పకళతో దగ్గరగా ఉన్న కళాఖండాలు, దీనస్థితిలో. అయితే భారతీయత పుక్కిటబట్టి నిలబడి ఉన్న ఒక కోట పైన తాను ఉన్నానన్న విషయం ఏదో మంచి అనుభూతిని ఇస్తున్నది.

ఆయనలో ఆత్మ విస్మృతి వీడిపోతున్న జాడలు కనిపించాయి. ఇవాల్టికయినా ఈ ప్రాచీన చారిత్రక

పురాణాలను పునర్ వ్యాఖ్యానించుకోవడం, లిఖించుకోవడం చిరకాలంగానే ఉంది. పురాణం కొన్ని మర్మాలతో నిండి ఉంటుంది. మార్మికతతో కూడి సాగుతుంది. అందులోని పాత్రలన్నీ కారణ జన్ములైన మహా పురుషులవే. వారు ఏవో కొన్ని మహత్కార్యాలు నెరవేర్చడానికే జన్మిస్తారు. రామాయణంలో శ్రీరాముడు అలాంటి కారణ జన్ముడు. ఆయన అడవులకు వెళ్లి మానవాళికీ, మానవ శ్రేయస్సు కోసం చేసే యజ్ఞయాగాదులకీ కీడు తలపెడుతున్న రాక్షసులను సంహరించాలి. కానీ అతడికి పట్టాభిషేకం చేసి, అయోధ్య రాజ్యం అప్పగించాలని నిర్ణయించారు. ఇది కడుపులో చల్ల కదలకుండా అయోధ్యలో నివశిస్తున్న ప్రజలకు శుభవార్తే. కానీ రాముడికి కాదు. ఆయనకు తన పుట్టుక పరమార్థం తెలుసు. కాబట్టి పట్టాభిషేకం ఆగి పోవడం, రాముడు అడవులకు వెళ్లడం అంతా ఒక లీల.

ఇందులో కైక పాత్ర ఒక మర్మం. సాధారణంగా కైక తన కుమారుడు భరతుడి కోసం రాముల వారిని అడవులకు పంపించిందని రామాయణంలో పైకి కనిపించే కల్పన. కానీ తన కర్తవ్యమేమిటో తెలిసిన రాముడు తన జన్మను సార్థకం చేసుకోవడానికి కైకను అందుకు సిద్ధం చేశాడా? అదే అసలు మర్మం అంటారు ఒక రచయిత్రి. 'కైక' పేరుతో రాసిన కథ ఆమెదే. పేరు ఆదుర్తి భాస్కరమ్మ. 1928లో 'భారతి'లో వెలువడిన ఈ కథ పురాణాల పునరుల్లేఖనకు పాఠంగా ఉంటుంది.

శ్రీరామ పట్టభిషేకానికి ముస్తాబవుతున్న అయోధ్యపురిలో కథ ఆరంభమ వుతుంది. అంతా కోలాహలం. ఎల్లుండే ఆ ముహూర్తం. పేరుపేరునా ప్రజలంతా వేడుకలో మునిగి ఉన్నారు. దశరథ మహారాజు, కౌసల్య కన్నవారు కాబట్టి అసలు మరొక కోణం గురించిన ఆలోచన లేదు. సుమిత్ర, ఇతర అంతఃపుర స్త్రీలు అంతా ఆ ఉత్సవాన్ని నిండుగా స్వాగతిస్తున్నారు. తన కొడుకు భరతుడి కంటే మిన్నగా రాముడి పట్ల వాత్సల్యం పెంచుకున్న కైక సయితం ఆ వార్తతో గుండె నిండా సంతోషించింది. కానీ రాముడు మాత్రం ఎంతో అశాంతితో తన మందిరంలో కాలం గడుపుతున్నాడు. సంఘర్షణ పడుతున్నాడు. కాబోయే చక్రవర్తి ఒంటిరి వాడయ్యాడు. సింహాసనాన్ని ఎలా వదిలించు కోవాలి? అడవులకు ఎలా వెళ్లాలి? ఇవే ప్రశ్నలు. రేపు లేదు, ఎల్లుండి పట్టాభిషేకం. నేనెందుకు జన్మించాను? నా పూర్వజుల వలె సింహాసనం అధిష్టించడానికా? భోగాలు అనుభవించడానికా? లేకపోతే రావణుడు, ఖరదూషణాదుల వంటి రాక్షస సంహారం చేయ డానికా? అయోధ్య నుంచి కన్యా కుమారి వరకు వ్యాపించి ఉన్న దండకారణ్య మంతా ఉన్న రాక్షసులను సంహరించడానికి ఎంతకాలం కావాలి? అసలు ఈ పని కోసం అక్కడికి వెళతానంటే

మహా దుర్గాన్ని దుర్గంలో అంతర్లీనమైన ప్రాచీన భారతీయ సంప్రదాయాలనూ పునశ్చరణ చేసుకుని జాతీయ విద్రోహులని హతమార్చడానికి కంకణం కట్టుకోవాలన్న ఉత్కంఠ కలిగినందుకు సంతోషించారు. ఆ దుర్గంలో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడతారన్న ఆశ లేదు. జైలు దాటినా అంతే. కాబట్టి పోరాడి చావడమే ఇక్కడ చావంటే అనుకున్నారు.

వందేమాతర గేయం పాడడం ఒక్క బ్రిటిష్ ఇండియాలోనే కాదు, నిజాం రాజ్యంలో కూడా నిషిద్ధమే. జనవరి 11, 1948న ఇలా జరిగింది. సాయంత్రం బ్యారక్స్‌లో ఖైదీలను అందరినీ ఉంచిన తరువాత తలుపులు మూశారు. లోపల వందేమాతరం పాడడం ప్రారంభించారు. అది వారి హృదయాలలో గంభీరమైన ప్రశాంతి, ఆనందోత్సాహం, ఆత్మసంతృప్తి కలిగించింది. ఇంతలోనే మీరు వందేమాతరం పాడడానికి వీలు లేదంటూ హుకూం జారీ అయింది. అది బ్యారక్స్ అధికారి నుంచి కాదు, ఒక నేరగాడి నుంచి, ముస్లిం నేరగాడి నుంచి. అదే చిత్రం. మేం పాడి తీరుతాం అన్నారంతా. హఠాత్తుగా వాడే జైలు అధికారి అయిపోయాడు. పాడడానికి వీల్లేదంటూ ఒక యువకుడిని కొట్టేశాడు. అసలు ఆ ముస్లిం ఖైదీకి హిందువులు ఏ ప్రార్థన చేసినా నచ్చేది కాదు. నిజానికి ప్రార్థన చేస్తే నచ్చకపోవడం కాదు. హిందువులు ప్రాణాలతో ఉండడమే అతడికి నచ్చదు. వాడి మీద అంతా తిరగబడ్డారు. దీనికి జైలులో తిరుగుబాటు అన్న పేరు పెట్టారు. రజాకార్లు ముస్లిం కాందిశీకులు, పోలీసులూ బాహాటంగా జైలులో చొరబడి వారందరినీ కొట్టడం ప్రారంభించారు. అసలు ఆ బ్యారక్స్‌కు అధికారులుగా ఉన్నవాళ్లంతా కాందిశీకులుగా ఉత్తర దేశం నుంచి వచ్చిన గెడ్డం ముస్లింలేనట. హిందువులు కనిపిస్తే కొట్టాలి, లేదా చంపాలి. లేకుంటే వాళ్లకి నిద్ర రాదని అంటారు దాశరథి. పైగా ఆ కొండ మీద ఏం జరిగినా లోకానికి తెలిసే అవకాశమే లేదు. నిరపరాధులూ, నిస్సహాయులూ, నిష్కల్మషులు, అమాయకులూ, పల్లెటూరి రైతులు సైతం తిరుగుబాటుదారులుగా, కాంగ్రెస్ గూండాలుగా వాళ్లకి కనిపించారు. కారణం కేవలం వారంతా హిందువులు కావడమే. కాబట్టి నిజాం వ్యతిరేకోద్యమంలో భూపోరాటం ఒక భాగం. మతపరమైన అణచివేత మరొక వాస్తవం.

ఆ జనవరి 11 నాటి దాడిలో రెండొందల మంది గాయపడ్డారు. రక్తమోడింది, ఆ చారిత్రక దుర్గంలో. దేవాలయంలో హిందువుల రక్తం. తరువాత కొందరు ఆ దెబ్బలకే చనిపోయారు. కొందరు వికలాంగులుగా మిగిలారు. ఆ మహా రాక్షసత్వం గుర్తుకు వస్తే అది కదా మతోన్మాదమని పిస్తుంది అంటారు దాశరథి. ఇప్పుడు బందీలుగా

ఉన్న వాళ్ల రాజ్యం వస్తే తప్ప మళ్లీ ఇందుపుర దుర్గాన్ని పునర్నవం చేయడం సాధ్యం కాదంటారు. కథను ఇక్కడితో ముగించినా, మనమొక వాస్తవం ఒప్పుకోవాలి. అది మనం చూస్తున్నదే. హిందువులు పోరాడారు. స్వరాజ్యం తెచ్చారు. కానీ వారి చిహ్నా లేవీ పునరుద్ధరణకు నోచుకోలేదు. చరిత్రకు ఛాయ సాహిత్యం. చరిత్ర సామాజిక గమనాన్ని మాత్రమే చిత్రిస్తుంది. కానీ సాహిత్యం ఆ సామాజిక గమనం ఆత్మను ఆవిష్కరిస్తుంది. ఇందులో దాశరథి కృష్ణమాచార్యులు అలాంటి ఆవిష్కరణమే చేశారు. ★

తెలుగు / ఆదుర్తి భాస్కరమ్మ

కైక

కుటుంబం ఆమోదిస్తుందా? చెప్పకుండా వెళ్లలేడు. ఎందుకంటే, తనే జ్యేష్ఠుడు. తన ఆశయం చెప్పినా బయలదేరనిస్తారా? అసాధ్యం. ఇలా సాగుతున్నాయి రాముడి ఆలోచనలు. తన మహత్తర ఆశయాన్ని నెరవేర్చేందుకు ఎవరు సాయపడగలరు? దశరథునితో అసలు సాధ్యమే కాదు. యాగ రక్షణ కోసం తనను విశ్వామిత్రుడు అడవులకు తీసుకుపోతానని చెప్పగానే దశరథ మహారాజు వ్యక్తం చేసిన ఆవేదన తెలిసినదే. ఇక కౌసల్య సాక్షాత్తు తల్లి. సుమిత్రకు ఇంత లీలను నడిపే సామర్థ్యం లేదు. ఇక మిగిలినది కైక.

ఆ అర్ధరాత్రి రాముడు కైక మందిరానికి వెళ్లాడు. ఆమెను ఒప్పించాడు. అప్పుడు ఆమె రంగంలోకి దిగింది. మరునాడు పట్టాభిషేకం వార్తను స్వయంగా తెలియ చేయడానికి వచ్చిన దశరథ మహారాజును కైక ఒప్పిస్తుంది. అంతా రాముడు చెప్పినట్టే వ్యవహరిస్తుంది.

మంధర అనే పాత్ర కైకమ్మలో అసూయా బీజాన్ని నాటినట్టు రామాయణంలో ఉంటుంది. ఈ ఘట్టం అందరికీ చిరపరిచితం. కానీ భాస్కరమ్మ తన కథలో అసలు మంధర పాత్రనే ప్రవేశపెట్టలేదు. రాముడు వచ్చి నేరుగా విన్నవిస్తాడు. ఎంతో తర్కించి, ఎంతో సంఘర్షణ పడిన తరువాత కైక ఆ అపనిందను మీద వేసుకోవడానికి అంగీకరిస్తుంది. అది లోక కల్యాణం పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత. రాముని మీద ఉన్న అమిత వాత్సల్యానికి కట్టుబడి చేసిన పని.

ఈ కథలో కనిపించేవి రెండే పాత్రలు. ఒకటి రాముడు, రెండు కైకమ్మ. అంతిమంగా దశరథుడు ప్రవేశిస్తాడు. ఆ రెండు పాత్రలలో రచయిత్రి నిక్షిప్తం చేసిన సంఘర్షణ ఆమె కథనంలో శిఖరాయమానంగా దర్శనమిస్తుంది. కథలో, నవలలో సంఘర్షణా చిత్రణ కీలకమైనది. పాత్ర చిత్రణను అది మరింతగా పండిస్తుంది. ఇక్కడే భాస్కరమ్మ గొప్ప విజయం సాధించారు.

రాముడి అంతరంగంలో రేగిన సంక్షోభం గురించి ముందే కొంత తెలుసు కున్నాం. ఇక కైక మనసులోని సంఘర్షణను పాత్రోచితంగా రచయిత్రి చిత్రించారు. అటు స్త్రీ సహజమైన, గొప్ప గృహిణి స్థానంలో ఉన్న, విదుషీమణిగా కీర్తి తెచ్చు కున్న ఆమె, రాముడిని అడవులకు పంపడం అనే ప్రతిపాదననే జీర్ణించుకోలేని ప్రేమమూర్తిగా పడిన సంఘర్షణ వివిధ కోణాలలో కనిపిస్తుంది. 'కుమారా! నేను కోరినా, నిన్ను అడవులకు పంపడానికి తండ్రిగారు అంగీకరించకపోవచ్చు ' అంటుందామె. 'అందుకే రాక్షసులతో యుద్ధం సమయంలో ఆయన నీకు ఇచ్చిన వరాలను ఇప్పుడు కోరు. ఆ విధంగా అయినా నన్ను సింహాసనం నుంచి దూరంగా పంపించు' అని కోరతాడు రాముడు. 'ఇలాంటి పనికి నేను సాహసిస్తే లోకం నన్ను ఎంతగా ఆడిపోసుకుంటుందో నీకు తెలియదా' అంటుందామె. చంపడానికి చూస్తారనీ చెబుతుంది. 'కన్నకొడుకు భరతుడు దూషిస్తే, లక్ష్మణుడు చంపడానికి ఉరుకుతాడు. ఒక దుశ్చర్యతో నాపేరు భవిష్యత్తంతా మారుమోగుతుంది కదా' అని వాపోతుంది. అయినా చివరికి ఆమోదిస్తుంది. నిందకు సంబంధించి, ప్రజాగ్రహానికి సంబంధించి అంతా ఆమె ఊహించినట్టే అయింది. 'కాని ధైర్యవంతరాలగు, గంభీరమగు, పరమార్థ చింత గలదగు కైక ఇంచుకైన చలింపక రాముని ఆదర్శ పురుషుని జేయ నిశ్చయించినదగుటచే రహస్యమును వెలిబుచ్చక ఓర్పుతో వీనినన్నిటినీ భరించుచుండేను' అని కథ ముగించారు రచయిత్రి. ★

మార్క్సిజం-శ్రీరామరాజ్యం

జరుగుతుంది. అల్పజ్ఞునికి సంపూర్ణ పదార్థాలను గురించిన బోధ కలిగే అవకాశం లేదు. పదార్థాన్ని నిరూపించే భేదాన్ని గురించిన జ్ఞానం కూడా లభించదు. ప్రకృతిలో సర్వవస్తువులనూ భిన్నరూపాలలో దర్శించినంత మాత్రాన పదార్థాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు.

హెగెల్ అంతర్విరోధం లేదా ద్వంద్వమానాన్ని గురించి చెప్పాడు. అందులో క్రమ వివర్తక స్వరూపమైన వివేచన కనిపిస్తుంది. దానిప్రకారం మూలవస్తువు, అఖండ బోధామయ ఆంతరిక వస్తువే. మనసు- తత్త్వవిచారము మొదలైనవి వాటియందే జరుగుతాయి. అందువల్ల వాటియందు ఉద్యమించడం ద్వారా విచారాంతరము, వస్త్వంతరము అనేవి ఉత్పన్నం అవుతాయి. తత్త్వవిచార సంఘర్షణతో విరోధించే విచారణల ద్వారా సర్వబాధ కలిగిన తరువాత బాధాధిష్ఠాన పరమార్థ వస్తువుల ఎరుక కలుగు తుంది. అప్పుడు చింతనతో విరోధించే అంశాలు, సంఘర్షణలు అంతమై పోతాయి. సుందోప సుంద న్యాయం చేత సత్యాత్మవాదులు - అసత్కార్య వాదులనే రెండు తరహాల వారి వాదనలు సాంఖ్యము - న్యాయదర్శనాల ఆధారంగా ఖండితమైపోయి నప్పుడు... ఒకానొక అనిర్వచ నీయత- వివర్తము సిద్ధమవుతూ ఉంటుంది. ఈ విధంగానే అంతర్వి రోధం ద్వారా అటువంటివన్నీ బీజదశలోనే విధ్వంస మవుతాయి. తిరిగి మొలకెత్తనేరవు.

అదేరకంగా ప్రతి ఒక్క కారణమందు అంతర్వి రోధం కలిగిన వెంటనే విధ్వంసము లేదా వికృతి ఏర్పడుతుంది. దాంతో కార్యాంతర మొకటి వికసిస్తుంది. అవ్యక్తమైన మహసు, ఆ మహసు నుంచి వచ్చిన అహం, అహము నుంచి ఆకాశం వస్తాయి. అట్టి ఆకాశం నుంచి వాయువు మొదలైన వాటి వివర్తము లేదా వికాసం పైక్రమంలోనే ఏర్పడుతుంది. సత్త్వము, రజస్సు, తమస్సు అనే మూడు గుణాల వికారము-వైచిత్రి నుంచే సృష్టి ఏర్పడుతుంది. వికారం కూడా సంఘర్షణే. నిర్విరోధమైన శాంతము - శమము మొదలైన గుణాల వల్ల సృష్టి జరగనే జరగదు. వికారము - వైషమ్యముల నుంచే తత్త్వాంత రికమైన వికాసం కలుగుతుంది. అట్టి తత్త్వాంతర కారణం అనిర్వచనీయమని ఊహించ వచ్చు. ఈ అంశాలన్నింటినీ హెగెల్ తనదైన భాషలో వాదము, ప్రతివాదము, సమన్వయము, ద్వంద్వ మానము లేదా అంతర్విరోధము అని పేర్కొన్నాడు.

అతని ప్రకారం అంతిమకార్యం అనంతరం కూడా అంతర్విరోధం చెలరేగుతుంది. సమన్వయా నికి ప్రయత్నం కొనసాగుతుంది. అయితే హెగెల్ తన ద్వంద్వవాదాన్ని వాదంగా మార్చి... దాన్ని ఏకాత్మవాదంలో లయమైనట్లుగా కల్పన చేశాడు. అప్పుడు ద్వంద్వవాదాన్ని ఆధారంగా చేసుకుని... అధినాయకవాదం, సమష్టి వాదం, భూతవాదం, చేతనావాదం వంటి పరస్పర విరుద్ధ మతాలు సిద్ధం అవుతున్నాయి. వాటి బలంపై ఆధారపడి, ఏ సిద్ధాంతాన్ని అయినా ఇదమిత్థంగా తేల్చి చెప్పలేని స్థితి ఏర్పడుతుంది.

మార్క్స్ వాదానికి పూర్వరంగం

మార్క్స్ సిద్ధాంతాన్ని గతితార్కిక భౌతికవాదం అని పిలుస్తారు. శ్రీకరపాత్రీ స్వామి మార్క్స్ కంటే ముందున్న పాశ్చాత్యులు చెప్పిన భౌతికవాదాన్ని, గతివాదాన్ని, వారి తర్క పద్ధతులలోని లోటుపాట్లను మన భారతీయ వేదాంతశాస్త్రం ఆధారంగా నిరూపించారు. అటు తర్వాత మార్క్స్ గురువు హెగెల్ సిద్ధాం తాన్ని గురించి ఇలా చెప్పారు...

హెగెల్ (1770-1831) దృష్టిలో జగత్ స్రష్ట (జగత్తును రూపొందించినవాడు) మనసే. కాంట్ చెప్పిన ద్వైతభావనను అతడు ఖండిం చాడు. స్పినోజ్ లాగే హెగెల్ కూడా ఆత్మ అనేది మనసు- పంచ భూతాలతో అభిన్నమైనది అని అంగీకరించాడు. అంటే ఆత్మకంటే వేరుకానిది మనసు... మనసు కంటే వేరు కానివి పంచ భూతాలు. హెగెల్ అభిప్రాయంలో, 'పూర్ణతత్త్వమే అంతటా నిండి ఉంది. దృశ్యమానమైన జగత్తు ఆ పరిపూర్ణతలో భాగమే.' హెగెల్ తాత్త్విక చింతన మన అద్వైతానికి దగ్గరగా ఉంటుంది. వేదాంతంలో బ్రహ్మము అఖండ బోధా స్వరూపంగా ఉంటుంది. ఈ విశ్వం కంటే ముందుగా మనస్సు రూపొందుతుంది.

స్వయం ప్రకాశశక్తి కలిగిన బ్రహ్మాత్మను గురించి మననం చేసి, ధారణ చేయగలిగితే మనస్సు బ్రహ్మముగా మారుతుంది. ఏ వస్తువు అయినా మనకు వ్యావృత్తి రూపంలో లభిస్తుంది అని వేదాంతం మనకు చెబుతోంది. తనకంటే భిన్నమైన సమస్త వస్తువులయందు నిరూపితమైన భేదమందు యుక్తులం కావడం ద్వారా వస్తుబోధ

హెగెల్ అభిప్రాయంలో, 'రాజ్యం మానవుల సామాజిక ప్రగతికి చరమస్థానం అయి ఉన్నది.' దీని అర్థమేమిటంటే, 'ఈ సంవాదానికి పైన మరో వాదం పుట్టనేరదు' అని. అయితే మార్క్స్ దానిని కూడా ఒక వాదంగా మార్చాడు. కార్మిక నాయకత్వం లేదా సమష్టి వాదాన్ని చరమ సంవాదంగా మార్క్స్ చెప్పాడు. కానీ రామరాజ్య వాదులు జడ - చేతనాలు రెండింటినీ ఆధ్యాత్మిక సంబంధం చేత సమన్వయం చేస్తారు. దానివల్లనే రాజతంత్రం - ప్రజాతంత్రం, వృష్టి - సమష్టి, విత్తవిభాగం - శ్రమవిభాగాలను సమన్వయం చేస్తారు. ఈ విధంగా ఆధ్యాత్మవాదంలో శాసించ శక్యం కాని ధర్మం నియంత్రణలో ధర్మ సాపేక్షత, పక్షపాత విహీన పాలనా తంత్రం ఏర్పడు తుంది. అదే రాజ్యానికి అంతిమ లక్ష్యం అవుతుంది.

భారతీయ ఆధ్యాత్మ వాదంలో సమష్టి అంటే అనంతకోటి బ్రహ్మాండాత్మయే... కార్య-కారణాలకు అతీతమైన బ్రహ్మకు అదే స్థూల రూపం అయి ఉన్నది. దానిలోపల సమష్టి లింగాత్మ హిరణ్యగర్భునిగా సూక్ష్మరూపంతో ఉంటాడు. ఆయన యందు కూడా ఆంతర సమష్టి కారణాత్మ మహాకారణుడైన ఈశ్వరు నిగా ఉంటాడు. కాగా వీటన్నింటియందు ఉండే సూక్ష్మాత్మ కార్యకారణాలకు అతీతమైన శుద్ధబ్రహ్మ. మహావిరాట్ రూపాన్ని గురించి శోధిస్తున్నప్పుడు... హెగెల్ చెప్పిన విశ్వాత్మ భావన చాలా స్థూలమైనది. ఇంకా సంకీర్ణమైనది కూడా.

(వచ్చేవారం...మార్క్స్ తత్త్వశాస్త్రం)

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

డిసెంబర్ 16న ధనుర్మాసం ఆరంభం

సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన నాటి నుంచి నెలరోజుల కాలం ధనుర్మాసం అన్నారు గీతాచార్యుడు. మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః. 'మార్గం' అంటే ఉపాయం/దారి .'శీర్షం' అంటే శిరస్సు. మానవ శరీరానికి తల దిశానిర్దేశం చేసినట్లే మార్గశీర్ష మాసం ఆధ్యాత్మికత వైపు దారి చూపుతుందని చెబుతారు. మార్గశీర్షం అంటే భగవత్ ప్రాప్తిని కలిగించే శ్రేష్ఠమైన మార్గమని పూర్వాచార్యులు నిర్వచించారు. 'ధనువు' అంటే యోగశాస్త్ర పరిభాషలో 'వెన్నెముక'అని అర్థం. అంటే ఇది ఒక యోగ సాధన. ధ్యానమే ధనుర్మాస వ్రతం.

భక్తిలోనూ సామాజిక స్ఫూర్తి

స్వకల్యాణాభిలాషతో పాటు లోక శ్రేయస్సును కాక్షించిన గోదాదేవి తమ ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడిని ప్రసన్నం చేసుకునేందుకు ధనుర్మాసం వ్రతం చేపట్టి రోజుకొకటి కీర్తన చొప్పున (తమిళంలో పాశురం) మాసం పాటు ముప్పయ్ కీర్తనలు ఆలపించడం ప్రత్యేకత. ఈ పాశురాలు 'తిరుప్పావై'గా ప్రసిద్ధి. 'తిరు' అంటే శ్రీ, శ్రీప్రదం, లక్ష్మి, సంపద, శ్రేష్ఠం, ఐశ్వర్యం, మోక్షం అనే అర్థాలు ఉన్నాయి. 'పావై' అంటే పాట(లు)లేక వ్రతమని అర్థం. 'తిరుప్పావై' దివ్యప్రబంధంగా శిఖరాయమానంగా వెలుగొందుతోంది. గోదాదేవి నోట నర్వ నులభరీతిలో వెలువడిన తిరుప్పావై ఉపనిషత్తుల సారమని పూర్వాచార్యులు అభివర్ణించారు. ద్వాపరంలో శ్రీకృష్ణుడిని పతిగా పొందాలన్న అభిలాషతో గోపికలు మార్గశిర మాసంలో కాత్యాయనీ వ్రతం ఆచరించినట్లే, గోదాదేవి తనను తాను గోపికగా భావించుకొని ధనుర్మాసంలో మార్గళి వ్రతాన్ని అచరించారు.

దీనినే శ్రీ వ్రతం, ధనుర్మాస వ్రతం అనీ అంటారు. ఈ తిరుప్పావు వ్రతమే తెలుగు ప్రాంతాలలో 'గొబ్బిళ్లు'గా రూపాంతరం చెంది, కన్యలు వేకువ జామునే వాటిని పెట్టి వ్రతమాచరిస్తారని విఖ్యాత సాహితీవేత్త వేటూరి ప్రభాకర శాస్త్రి పేర్కొన్నారు. ఈ వ్రతాన్ని 'మేలినోము', 'సిరినోము', 'సువ్రతం' అనీ తెనిగించారు.

తమిళదేశంలోని శ్రీవిల్లిపుత్తూరులో తులసివనంలో ఉద్భవించి, పెరియాళ్వార్ అనే విష్ణు చిత్తుని పాలనలో పెరిగిన గోదాదేవిని మధురభక్తికి ప్రతీకగా చెబుతారు. లోకంలో స్త్రీ పురుషుల మధ్య ప్రేమ లౌకికం కాగా, భగవంతుడికి భక్తుడికి మధ్య గల ప్రేమ అలౌకికం. అదే మధురభక్తి. ఆ మార్గంలో భగవంతుడిని సేవించి తరించిన వనితగా ఆమె మన్ననలు అందుకుంటున్నారు.

శ్రీరంగనాథుడి సేవ కోసం పెరియాళ్వార్ అల్లిన పూమాలలను గోదాదేవి రహస్యంగా ధరించి బావిలోని నీటిలో ప్రతిబింబాన్ని చూసి మురిసిపోయేదట. స్వామి వారి కైంకర్యానికి ఉద్దేశించిన పూమాలలను తొలుత తాను ధరించి, వాటిని స్వామి వారికి పంపడం వల్ల ఆమెకు 'శూడికొడుత్త నాచ్చియార్, ఆముక్తమాల్యద' అనే పేర్లు వచ్చాయి. ఆమె వైఖరి తెలియని పెరియాళ్వార్ ఆమె 'ధరించి విడిచిన మాలలనే స్వామికి సమర్పించేవారు. ఒకనాడు పూమాలలో శిరోజాన్ని తన కూతురిదిగా గ్రహించి, స్వామి పట్ల అపచారానికి కలత చెందారు. ఆ రోజుకు ఆలయానికి మాలలు పంపకపోవడంతో, ఆ రాత్రి స్వప్న సాక్షాత్కారం చేసిన రంగనాథుడు 'గోదా ధరించిన మాలలే నాకు ఇష్టం. ఆమెను పరిణయమాడతాను' అని సూచించాడని పురాణ కథనం. పాండ్యరాజుకు కలలో కనిపించి, 'గోదాదేవి ఆలయానికి చేరేలా పల్లకి పంపవలసిందిగా ఆదేశించాడు. ఆలయం చేరుకున్న ఆమె పరిణయం తరువాత స్వామిలో ఐక్యమైంది. 'రంగనాయకి'గా ఆరాధనీయ అయ్యింది.

గోదాదేవి సాక్షాత్తు లక్ష్మీదేవియని, ఆమె గానం చేసిన 'తిరుప్పావై' సర్వవేద సారమని, మానవులంతా తమను తాము గోపికలుగా భావించి, శ్రీ కృష్ణుడిని అర్చిస్తే సర్వశుభాలు కలుగుతాయని విశిష్టాద్వైత ప్రవర్తకులు రామానుజాచార్యులు పేర్కొన్నారు. దానిని విశిష్టతను లోకానికి వెల్లడించినందుకే ఆయనకు 'తిరుప్పావై జీయర్' అనే ఖ్యాతి కలిగింది.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ధనుర్మాసంలో సుప్రభాతానికి బదులు తిరుప్పావైని గానం చేస్తారు. ఈ మాసంలో తిరుమలేశుని శ్రీకృష్ణుడిగా, ఆయన వక్షస్థలంలోని అమ్మవారిని గోదాదేవిగా భావించి రోజుకొక్క పాశురం వినిపిస్తారు. శ్రీనివాసుడు తమ బ్రహ్మోత్సవాలలో శ్రీవిల్లిపుత్తూరు నుంచి ప్రత్యేకంగా వచ్చే పూలమాలలు ధరిస్తాడు. ఈ మాసంలో వేంకటేశ్వరుడిని తులసీ దళాలకు బదులుగా బిల్వపత్రాలతో అర్చిస్తారు. రామానుజాచార్యులు ఈ కట్టడి చేశారని వేంకటాచల మహాత్మ్యం స్థలపురాణం పేర్కొంటోంది.

ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకుంటూ స్వకార్యంతో పాటు లోకహితాన్నీ కాంక్షించడం గోదాదేవి రచనల్లోనూ, ఆమె జీవన శైలిలోనూ వెల్లడవుతుంది. వివిధ జాతుల పూలతో అందమైన మాలలు అల్లినట్లే, వివిధ వర్గాలకు చెందిన భిన్న ప్రవృత్తులు గల యువతులను సమీకరించి శ్రీవ్రతానికి శ్రీకారం చుట్టింది. ఈ తిరుప్పావై పాశురాలు కేవలం ఆధ్యాత్మికపరమైనవే కాదు. సామాజిక అంశాలూ ఇమిడి ఉన్నాయి. భగవదారాధనతో పాటు మంచి అలవాట్లతో మనుగడ సాగించాలని, తోటివారికి సాయపడాలని ఈ పాశురాలు ప్రబోధిస్తాయి. వీటిలో పరమాత్ముని వైభవం, ఆయనను చేరేందుకు అనుసరించవలసిన మార్గాలు, ప్రకృతి వర్ణనలు ఉంటాయి. 'ఏడాదికి మూడు పంటలు పండాలి. చాలినంత వర్షం కురవాలి. గోవులు సమృద్ధిగా పాలు ఇవ్వాలి. ఏ సందర్భంలోనూ 'లేదు' అనే మాట వినిపించకూడదు' అని ఒక పాశురంలో ఆకాంక్షించడం గోదామాత లోక కల్యాణాభిలాషకు ఉదాహరణ.

డా॥ ఆరవేల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ఆ రోజు రాజప్రాసాదంలో ఓ విందు సంబరం.. మేనత్త కూతురు విజమాంబ గర్భవతి అయిన సందర్భంగా జరగుతున్న సీమంతం సంబరాలు.. విందు వినోదాలు. నిజంగానే ఆ సంబరం మతి పోగొట్టేసింది.

ఇలాంటి సంబరాలు, సమావేశాలు, పండుగలు ఆనందాలు.. తన పెళ్లి వేడుకల వరకు ఎన్నెనో చూశాడు కాని ఇది ప్రత్యేకం. ఆయా బంధువుల హోదా, ఆడంబరాలు, బహుమానాలను ఇప్పుడు గణపతి చూసే దృష్టికి ఓ దృక్కోణం ఉంది. అది ఆర్థిక దృక్కోణం. మూడు రాజ్యాల మధ్య సామ్యాలు.. వైరుధ్యాలు!

సంధ్యవేళ నుండి అతిథుల రాక ఆరంభ మయ్యింది. వాళ్లను వివరంగా చూడటమే గణపతి పని.

అంబరాన్ని చుంబించే ఆ మహా మందిరాన్ని రెండురోజుల ముందు నుండే అలంకరించసాగారు. ఆ మహాకుడ్యాలకు ఎన్నెన్నో దీపాలు.. మరెందరో దీపకాంతలు నెత్తిన నూనెదీపాలతో మందిరమంతా



కదలుతుంటే అక్కడికక్కడ చీకటి పరుగెత్తి పారి పోతోంది. ఆ వెలుగులో వస్తోన్న ఒక్కొక్క అతిథీ.. బంధుమిత్ర సపరివారంగా లోపలికి వస్తోంటే మతిపోయి చూడసాగాడు గణపతి.

రాజులో.. మహారాజులో.. సామంతులో.. మంత్రులో.. సైన్యాధ్యక్షులో.. వన్నెవన్నెల పట్టుపంచలపై కళ్లు జిగేలుమనిపించే కంచుకాలు.. బంగారు కిరీటాలు.. లేకుంటే రంగురంగుల పట్టు ఉష్ణీషములు.. తలపాగాలయినా ఎంత అబ్బురంగా ఉంది ఆ అలంకరణ.. నడబందంలో రంగురంగుల వస్త్రాలు.. వాటిపై బంగారు వొరలో వజ్రాలు పొదిగిన బంగారు పిడులున్న చురకత్తులు.. ఓయమ్మో ఆ వజ్రాలు ఎంత ఖరీదైనవో.. ఎక్కడ కొనుగోలు చేశారో.. ఏ పరదేశీ వర్తకుడు కొని తెచ్చాడో.. ఆ కంచుకం ఎంత అద్భుతంగా ఉంది.. దానిపై మెరుస్తున్నది కెంపు కావచ్చు.. ఎంత ధర ఉంటుందో..

ప్రక్కన పిల్లవాళ్లు కొడుకులు కావచ్చు.. ఒక్కొక్కడి దుస్తులు లక్షల ధరలో ఉంటాయి.

ఆ ఆడవాళ్లను చూద్దామా.. రెండు కళ్లూ చాలవ్.

పొడగరులు, కోలమోములు, విశాలనేత్రాలు.. కాటుక కన్నులు, పద్మాక్షులు, మధిరాక్షులు, కామాక్షులు..

అందచందాలకేమి తక్కువలేదు. సరే.. ఆ ఆభరణాలు.. రత్నాలు పొదిగిన జడకుచ్చులు, బంగారుకుప్పెలు, తలపై మాణిక్య నాగాభరణాలు, వజ్ర నక్షత్రాభరణాలు, ముత్యాల పాపిటబొట్టు, గోమేధిక చామంతి పూలు, కంకణ, కేయూర, హార, మేఖల నూపురాలు.. తయారు చేసిన మణికారులు ఎవరో.. లెస్స లెస్స.. తయారీకి ఎన్ని నాణాలు పుచ్చుకున్నారో.. భూములు, గ్రామాలు దానం తీసుకున్నారేమో.. అసలు ఆ బంగారం, ఆ వన్నెచిన్నెల రాళ్లు.. ఎక్కడివో.. ఎలా కొన్నారో.. ఎవరు అమ్మారో..చేతులు మారినప్పుడల్లా ధరలు పెరుగు తాయి కదా..

ఆ పట్టుచీరెలు.. ఆ మిరుమిట్లు గొలిపే కోకలు.. కశ్మీర కుంకుమ వన్నెలు గరుడ పచ్చకంచుకం,

చెంపలకు పుప్పొడి అద్దిన కస్తూరి, కుంకుమ మకరికపత్ర, రత్న కర్ణికలు, కస్తూరితో చందనంతో పునుగు జవ్వాజులతో.. కుంకుమ పువ్వుతో.. కాశ్మీరు సరుకులు అవన్నీ.. ఎవరు దిగుమతి చేసుకుంటున్న వణిజులు.. కోమటి శేట్లా.. బలిజ వర్తకులా..

ఆ పాదాలకు.. ఓయమ్మా.. లత్తుకతో అలంకరించారు. ఎంత బాగా ఉంది ఆ అలంకరణ.. అసలు ఆ లత్తుక ఎక్కడిదో.. అది గోరింటా.. మరేదైనా దేశం నుండి దిగుమతి చేసుకున్న విదేశీ లత్తుకా..

అత్తమ్మ కూతురు విజమాంబ అందుకుంటున్న బహుమతులు చూస్తుంటే గణపతికి మతిపోతోంది.

వేడుక పూర్తయ్యి అతిథులందరూ వెళ్లిపోయేసరికి అర్ధరాత్రి దాటుతోంది. బహుమతులను పాతికమంది పరిచారికలు ఆపసోపాలు పడుతూ మోసుకుపోతుంటే నోరు తెరచి రెప్పవెయ్యకుండా చూస్తుండిపోయాడు.

మరునాడు అంతఃపురంలో అత్తమ్మను, మామ కోటమహారాజును వీడ్కోలు అడిగాడు.

వెళ్లవద్దు.. మరి కొన్ని రోజులు ఉండమని చెప్పడానికి వారికి కారణం కనిపించలేదు.

అప్పుడే గణపతి తను వచ్చిన కారణం వారి ముందు ప్రస్తావించాడు.

"మామా.. నేను ఇక్కడికి ఇప్పుడు రావడానికి ఓ బలీయమైన కారణం ఉంది. అది.. అది.."

"అడుగు గణా. అయినా కాకతీయ మహా మండలేశ్వరునివి. నువ్వు మమ్మల్ని అడగడమా.. ఆజ్ఞాపించు. శిరసావహిస్తాను.." అన్నాడాయన నవ్వుతూ. మధురంగా వింటూ చూస్తోంది మేనత్త నాగమాంబ.

"నాకేమీ అభ్యర్థించవలసినవి లేవు కానీ.. అక్క మైలమాంబ.. వాళ్ల రాజ్య పరిస్థితి ఏమీ బాగా లేదు మామా.. ఈ ఏడాది వర్షాలు లేక పంటలు పండక రైతులు.. అందువల్ల ఇతర వృత్తులవాళ్లు.. పన్నులు వసూలు కాక రాజ పరిపాలనా వ్యవస్థలు అన్నీ దీనాతిదీనమైనస్థితిలో ఉన్నాయి. వాళ్లకు తగిన ధాన్య సహాయం.."

వింటూనే అక్కడున్న పల్యంకంలో కూలబడి ముఖాన్ని చేతులలో దాచుకుని రోదించసాగింది నాగమాంబ.

"నా తల్లి.. మైలమా.. నీకెంత కష్టం వచ్చేందే తల్లి.." ఆమె ఏడుస్తోంది.

మేనకోడలు రాజ్యస్థితి ఆమెను తీవ్రంగా బాధ పెట్టినట్లు అక్కడున్న అందరూ గుర్తించారు.

"అందుకే వదిన నా వేడుకకు రాలేదు బావా.." విజమాంబ కూడా ముక్కులు ఎగబీలుస్తోంది.

"ఎందుకు రాలేదోనని నేను పరిపరి విధాలా మథనపడుతున్నాను గణా! నన్ను అడగలేక మైలాంబ, బేతయ్య ఎంత కుమిలిపోతున్నారో కదా.."

కోటమహారాజు మామ కూడా ఎంతో

గణపతిదేవుడు

14

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

బాధపడసాగాడు.

"నువ్వేమీ బాధపడకు గణా. వారి ధాన్యాగారాన్ని పూర్తిగా నింపేభారం నాది. నువ్వు నిశ్చంతగా అనుమకొండ వెళ్లు. నతవాడికి నేనున్నాను.. ఈ ధరణికోట రాజ్యముంది.." ప్రతిజ్ఞలా చెప్పాడు మామ.

తృప్తిగా ఆనందంగా తిరిగి అనుమకొండ చేరాడు గణపతిదేవుడు.

జరిగింది తల్లులతో పంచుకున్నాడు. ఇద్దరూ గణపతిని అభినందించి మురిసిపోయారు.

నతవాడి రాజ్యం.. చాగిరాజ్యం.. ధరణికోట రాజ్యం..

మూడు రాజ్యాల స్థితిగతులు.. ముఖ్యంగా ఆర్థిక స్థితిగతులు గణపతిదేవుని ఆలోచనా విధానాన్ని, దృక్కోణాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఏవో హద్దులు ఉన్నాయి కాని అందరూ ప్రజలే. అందరి ఆకలిదప్పులు, అవసరాలు, సౌకర్యాలు, సుఖసంతోషాలు ఒక్కటే. రాజ్యపాలకులు వేరైనంత మాత్రాన ప్రజలెందుకు బాధ పడాలి.. ఇందుకు నివారణ ఏవిటి..? ఈ నేలపై అందరూ ఒక్కలాగే జన్మించారు కదా! మరెందుకు కొందరికి బంగారు పళ్లెరంలో షడ్రసోపేతమైన భోజనం.. కొందరు ఎందుకు మన్నులో నీళ్లు కలుపుకుని తినడం.. కొందరెందుకు పస్తు పడుకోవడం.. ప్రజలు అలా ఉంటే ఈ పాలకులు ఏమి చేస్తున్నారు.. దేవుళ్లతో పోల్చుకుంటూ ఎందుకు ఈ భోగభాగ్యాలు..

ఇందుకు తనేదైనా చెయ్యాలి.. ఏమి చెయ్యాలి..?

అప్పటికప్పుడు ఏమీ తోచలేదు.

ముందు సింహాసనం అధిష్టించాలి.. పాలనా పగ్గాలు చేతపట్టాలి.

పితృసమానులు రేచర్ల రుద్రయ సేనాని, మహాప్రధాన గంగాధరమంత్రిని తన మందిరానికి రావలసినదిగా ఆజ్ఞాపించాడు. ఇద్దరూ పరుగు పరుగున వచ్చి వాలారు.

"ఎప్పటినుండో అడగాలనుకుంటున్న ప్రశ్న. మీరు నిర్వహిస్తున్న మీ నియోగాల వల్ల వేతనం.. అదే ఆదాయం ఎంత పొందుతున్నారు?"

ఇద్దరూ అర్థం కానట్లు చూసి అర్థమయ్యాక కొయ్యబారి చూడసాగారు.

చరిత్రలో ఏ మహారాజు తన మహాప్రధానిని, మహా సైన్యాధ్యక్షుని ఇలా అడిగి ఉండడు. ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు. ఆయనకు వివరించవలసిన వాళ్లం మనమే కదా అన్నట్లు ఇద్దరూ ఏకీభావం ప్రకటించుకున్నారు ఆ చూపులో.

గంగాధర మంత్రి చెప్పాడు. "మేమిద్దరం మండలేశ్వరులమే కదా మహారాజా. నేను సబ్బినాడుకు, రుద్రయ పిల్లలమర్రికి మండలేశ్వరులం. అంటే మా మండలంలో వసూలు చేసే పన్నులలో మాకు వాటా ఉంటుంది. కొంత మహామండలేశ్వరులైన మీకు.. అంటే కాకతీయ రాజ్యకోశాగారానికి వస్తుంది. మా కోశాగారానికి లభించే ఆదాయమే మా ఆదాయం. ఏ మహారాజుకయినా అంతే. వసూలయ్యే పన్నులలో వాటా నిర్ణయిస్తారు. అదే వారి ఆదాయం."

"తమరు పాలనాపగ్గాలు చేపట్టి అన్ని నియోగాలను పరిశీలిస్తే పూర్తి అవగాహన వస్తుంది. అదే మా విన్నపం."

తల పంకించాడు గణపతి. తర్వాత సంభాషణ పొడిగించకుండా మౌనంగా ఉండిపోయాడు. చేసేది లేక వాళ్లు వెళ్లిపోయారు.

దీర్ఘంగా ఆలోచిస్తూ చేతులు వెనక్కు కట్టుకుని నడుస్తూ కనిపించిన మొదటి దౌవారకుడ్ని అడిగాడు గణపతి.

"నీ పేరేమిటి?" తల వాల్చుకుని వడివడిగా వెళుతున్నవాడు ఉలిక్కిపడి లిప్తకాలం ఎవరినో అన్నట్లు వెనక్కు ముందుకు చూసి మహారాజు తననే చూస్తుండటం గమనించి.. అడుగుతున్నది తననే అని గుర్తించి స్థాణువై నిలబడి పోయాడా దౌవారికుడు.

"నిన్నే.. చెప్పు. అడిగింది చక్రవర్తి."

"క్షమించండి ప్రభు.. నాపేరు రౌరవయ.. ప్రభు"

"ఈ.. నీ వేతనం ఎంత.. మాసానికే కదా పంపిణి చేసేది?!"

వాడు మళ్లీ బిక్కచచ్చిపోయాడు.

"ఔ ..ఔ.. ఔను ప్రభు. మాసానికి పది కార్షాపణాలు. వర్షానికి రెండు తూములు ధాన్యం.."

జవాబు లేదు. వాడు తలెత్తి క్రీగంట చూశాడు. చక్రవర్తి గారు వ్రేళ్లపై లెక్కలు వేస్తున్నాడు. వాడు మెల్లగా పిల్లిలా కదిలి మాయమయ్యాడు.

అది మొదలు.. రాజప్రాసాదంలో కనపడిన ప్రతివాడిని.. ప్రతి ఉద్యోగిని.. ఒకే ప్రశ్న, "నీ వేతనం ఎంత?"

ఎవరు ఆశ్చర్యపోయినా.. తల్లులు, భార్య, రుద్రయ, గంగాధరమంత్రి.. లాంటి పెద్దలందరూ నోరు తెరచి ఉండిపోతున్నారే గాని ఓ మహామండలేశ్వరుడు ఇలాంటి ప్రశ్నలు అడగరాదు అని అనడం లేదు. కాని మండలేశ్వరుడు ఎవ్వరూ ఇలా అడగడం వాళ్ల ఎరుకలో లేదు.

చివరగా, రాజ్యప్రధాన గణికుడు మహాసంప్రతిని అడిగాడు.

"మొత్తంగా మాసానికి వేతనాల వ్యయం ఎంత.. వర్షానికి అంటే ఏడాదికి ఎంత.. చెప్పండి మహా సంప్రతి గారూ..!"

ఆయన కొత్త అంటువ్యాధి సోకిన కోడిలా కంగారుతో ఊగిపోయాడు కాని వెంటనే చెప్పలేక పోయాడు. అప్పుడన్నాడు గణపతిదేవుడు, "నేను చెప్పనా??"

సంప్రతి ఏదో సణిగాడు కానీ చెప్పలేనట్లు ఆయన ముఖం పాలిపోయింది.

గణపతిదేవుడు చెప్పబోయాడు కాని అప్పుడే అంతఃపుర పరిచారిక మహావేగంగా వచ్చి, "శుభవార్త మహారాజా.. పెద్దమ్మగారు తమరికి తెలియజేయ మన్నారు.." అంటూ ఓ వార్త ప్రకటించింది.

సంప్రతి ఆనందంతో వెర్రికేక వేయగా గణపతిదేవుని ముఖంలో రకరకాల భావనలు కదలాడి అంతిమంగా ఓ ఆనంద భావన అతని ముఖంలో నుండి పోలేక నిలిచిపోయింది.

మత్తి భానుమూర్తి

ఆమె ప్రకటించిన వార్త: "తమరు తండ్రి కాబోతున్నారు!!"

* * *

దేవగిరి రాజప్రాసాదం..

రాజప్రాసాదం ముందు పరివారంతో తరలి వచ్చిన కాకతీయ మహారాజు గణపతిదేవుని పల్లకి ఆగింది. అప్పటికే దేవగిరి మహారాజు జైత్రపాలుడు, పట్టపురాణి చిల్లాదేవి, యువరాజు సింఘణదేవ దంపతులు, ఇతర యువ రాజులు, ప్రధాన పరిపాలకులు, మహామంత్రులు, సేనాధ్యక్షులు.. అంతా గణపతిదేవ దంపతులకు అఖండ స్వాగత మిచ్చారు. తల్లి కాబోతున్న తమ ఆడపడుచు పట్ల సేవుణ రాజవంశం, కుటుంబం, ప్రభుత్వం ఆప్యాయతతో మురిసిపోతూ లోపలికి ఆహ్వానించారు.

తాను దేవగిరికి అల్లుడయినా.. జైతుగి కాళ్లు కడిగి కన్యాదానం చేసినా.. వివాహానంతరం అందరూ శత్రుత్వం మరచి గణపతిదేవునికి పూర్తి స్థాయి అతిథిమర్యాదలు జరిపి.. అనేకానేక

లేలేత యువకుడైన గణపతి అర్ధంకాని ఓ మహదానంద సందోహ తరంగాలలో తెలియాడాడు. క్రమంగా సోమలదేవిపై పేరుకున్న మంచు లాంటి చెడ్డ అభిప్రాయం ఆ నీరెండలాంటి సంతోషపు వెచ్చదనంతో మెల్లమెల్లగా.. కాదు హఠాత్తుగా కరిగిపోయింది. కవ్వల అతని గుండెకు బంధం కావచ్చు కాని అతడు సోమలను బాధపెట్టాలనుకోలేదు. ఆమె తాను భార్యను అనే అధికారంతో బలిష్టంగా తనను ఆక్రమించుకోవడం.. అందువల్లనే తను కూడా విధిలేక సహకరించడం.. ఫలితం.. తను తండ్రి కావడం కావచ్చు కాని తను తండ్రి కావడం ఆమె వల్లనే అనే ఓ అనుబంధ మధురోహ అతనికో మనోహరమైన తృప్తిని మిగిల్చింది.

దేవగిరి కోటలో.. రాజప్రాసాదంలో ఒంటరిగా తిరుగాడాడు గణపతి. అక్కడ తను.. దాదాపు సంవత్సర కాలం గడిపిన కారాగారం.. రాజప్రసాదం లోపలి కారాగారం లాంటి గది. అక్కడ తనకు నిత్యం కనపడీ కనపడ కుండా కాపాడిన నాగతిస్య..

పెళ్లిసంబరాల వద్ద కూడా కనపడలేదు. తను మహారాజు అయితే అతనికి తగిన గౌరవం, హోదా, స్థాయి ఇవ్వమని అడిగిన బంగారు మిత్రుడు.. ఏమైనట్లు.. ఎవరు ఏమి చేశారో.. కవ్వల కోసం వెళ్లిన పెళ్లి మండపంలో కనపడ్డాడు చివరిసారి. ఏదో చెప్పాడు.. జాగ్రత్త అని హెచ్చరించాడు. ఏం చెప్పాడు.. కవ్వల పిచ్చితో కన్నూ మిన్నూ కానక తిరుగుతున్న తనను హెచ్చరించడం గుర్తొచ్చింది.. ఆమెను సింఘణ కోరుకుంటున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలన్న తన కోరికను తల్లిదండ్రుల వద్ద ప్రకటించినట్లు కదూ కేయూర చెప్పింది?!

బహుమతులతో ఆడపడచునిచ్చి అనుమకొండకు పంపారు. అయినా తాను ఇక్కడ బందీగా ఉన్నానన్న సంగతి ఎప్పుడూ గణపతి మర్చిపోలేదు. మళ్లీ మళ్లీ దేవగిరి వెళ్లడం ఆతనికి ఏమాత్రం ఇష్టం లేదు.

కవ్వల.. ఆమె గుర్తొస్తే గుండె బరువెక్కుతుంది. ఇప్పుడామె తన ప్రేయసి అనే భావన కంటే తన వల్లనే చనిపోయిన ఓ అమాయకురాలైన ఆడపిల్లగా అతనిలో మనోఫలకం మీద నిలిచిపోయింది. తను ప్రక్కన ఉండగానే ఆ అమాయకురాలిని అతి దారుణంగా చంపేశారు.. అది మరింత బాధాకరం గణపతికి.

అది ఎవరో.. ఎందుకు చంపవలసివచ్చిందో.. తెలుసుకోవాలి!!

చిన్న ఆశతో సోమలదేవిని ఆమె పుట్టింట దించడం అనేది ఓ మిషగా దేవగిరిలో మరో మారు కాలుపెట్టాడు.

ఈ ముచ్చట తెలిసిననాడు అంతఃపురం పరవశించిపోయింది. అమ్మలు అయితే చెప్పనక్కర లేదు వాళ్ల ఆనందం. రాజప్రాసాదం కూడా మురిసిపోయింది. పట్టాభిషిక్త మహారాజుగారి భార్య.. పట్టపురాణి గర్భవతి కావడం రాజకుటుంబాలలో నిజంగా పండుగరోజు.

అక్కడినుండి ఆ నడవా వెంట వెళితే ఆ బయలు ప్రదేశం.. వ్యాయామశాల.. అశ్వ శిక్షణశాల, అప్పటి సంఘటనలు.. కవ్వల.. కేయూర..

అవును.. కేయూర? కేయూర ఏమైనట్లు?

పెళ్లిసంబరాల వద్ద కూడా కనపడలేదు. తను మహారాజు అయితే అతనికి తగిన గౌరవం, హోదా, స్థాయి ఇవ్వమని అడిగిన బంగారు మిత్రుడు.. ఏమైనట్లు.. ఎవరు ఏమి చేశారో.. కవ్వల కోసం వెళ్లిన పెళ్లి మండపంలో కనపడ్డాడు చివరిసారి. ఏదో చెప్పాడు.. జాగ్రత్త అని హెచ్చరించాడు. ఏం చెప్పాడు.. కవ్వల పిచ్చితో కన్నూ మిన్నూ కానక తిరుగుతున్న తనను హెచ్చరించడం గుర్తొచ్చింది.. ఆమెను సింఘణ కోరుకుంటున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలన్న తన కోరికను తల్లిదండ్రుల వద్ద ప్రకటించినట్లు కదూ కేయూర చెప్పింది?!

అయితే.. అయితే..??

సింఘణే చంపించి ఉంటాడు!!

ఈ కొత్త తలంపుతో చెమట బిందువు జుట్టు నుండి కారి చెంపను తాకింది.

ఆ రాత్రి యువరాజు సింఘణదేవుని కలిశాడు.

సోమల వివాహం అనంతరం దేవగిరి రాజ్యంలో, సేవుణ వంశంలో వెంట వెంటనే చాలా మార్పులు జరిగాయి. హఠత్తుగా జైత్రపాలుడు అస్వస్థుడయ్యాడు. గుండె బలహీనపడినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన వెంటనే సింఘణ వివాహం జరిపించి అతన్ని యువరాజుగా ప్రకటించి, అనంతరం మిగిలిన ఇద్దరు కొడుకుల పెళ్లిళ్లు కూడా చేసేసి నిశ్చింతగా మంచమెక్కి ఉన్నాడు.

గణపతిని కలిసినప్పుడు కాబోయే మహారాజైన సింఘణదేవుడు మహా ఆనందంలో హత్తుకున్నాడు. గణపతి నిర్ఘాంతపోయాడు. అప్పట్లో వ్యాయామ శాలలో సేవణ యువకులంతా గణపతి ప్రతిభను గుర్తించి వెంట తిరుగుతున్న రోజుల్లో సింఘణదేవుడు గణపతి పట్ల అంటీ ముట్టనట్లుండేవాడు.

అలాంటిది ఇప్పుడు బావమరిదిగా, అభిషిక్త యువరాజుగా.. పూర్తి ఆత్మవిశ్వాసంతో ముచ్చట్లు చెబుతూ ఆలింగనం చేసుకుని బావగారూ అంటూ వెంట నడుస్తుంటే గణపతి చకితుడయ్యాడు. అప్పట్లో కొంత బిడియంగా దూరంగా ఉన్నా ఇప్పుడు అతని మాటలు, గౌరవం, ప్రవర్తన చూస్తుంటే కవ్వలను చంపించేటంత దుర్మార్గం అతనిలో లేదనిపించింది. సందేహాలు లోపలే ఉంచుకుని అతనితో కబుర్లు చెప్పాడు గణపతి.

మరోరోజు కోట లోపల ఇతర భవనాలు.. ఆరోజు వివాహం జరిగిన ప్రాంగణం, చుట్టూ ఉన్న వివిధ భవనాలు, ఆ అర్ధరాత్రి కాకతీయుల మెరుపు దాడి వల్ల తగులబడిన భవనాలు.. చూస్తూ చూస్తూ.. ఏదో భవనాన్ని వెదుకుతూ వెదుకుతూ పోతుంటే.. అప్పుడు కనబడింది.

గుర్తించాడు.. అదే.. ఆ భవనమే.. కొట్టారువు గిడ్డంగి.. శిథిల కోష్టాగారం!

ఆగిపోయాడు. అవతలగా కారాగార భవనాలు.. ఈవలగా ఈ భవనం.. అవును ఇదే.. ఇక్కడే తామిద్దరూ తొలి యవ్వనోల్బణంతో రెండుశరీరాలు అణువణువూ స్పృశించడంతో ఆ స్పర్శ సుఖాన్ని అనుభవంలోకి తీసుకున్న రాత్రి.. ఇక్కడే.. ఆ మైమరపు పల్లవిస్తుండగానే.. మరి కొన్నినిమిషాల అనంతరం ఆమె.. ఖండఖండాలుగా..

నడుస్తున్నవాడల్లా ఆగిపోయి చటుక్కున వెనుదిరిగాడు.

ఎవరో తనను చాటుగా అనుసరిస్తున్నట్లు.. చురుగ్గా చూస్తూ అటూ ఇటూ పరుగులు పెట్టాడు. ప్చ్. ఎవ్వరూ కనపడలేదు. కేవలం వస్తూ పోతున్న పరిచారికలు, భటులు.. ఇతర పనివాళ్లు.. సాధారణంగా అంతా తల వొంచుకుని పోతుంటారు. అలాగే పోతున్నారు. ఎవ్వరిమీదా సందేహం కలగలేదు.

తిరిగి రాజప్రాసాదం లోపలికి వెళ్లబోతూ గతంలో కవ్వలను కలిసిన పెళ్లిమండపం వైపు దృష్టి పోయింది.

అక్కడ కనపడిన వ్యక్తిని చూసి నివ్వెరపోయాడు.

మహాదేవుడు!! మూడవ బావమరిది. అక్కడి నుండే గణపతి కదలికలు పరిశీలిస్తున్నాడు.

గణపతి చూడటం గుర్తించి నవ్వుతూ చేతులు ఊపాడు. వేగంగా దగ్గరకొచ్చాడు.

అతనేదో అనబోయేలోగా గణపతి అడిగాడు, "మహాదేవా.. ఏవిటి.. అక్కడ? ఏమి చేస్తున్నావ్??"

"మా రెండో తాతగారి మూడో అబ్బాయి జ్యేష్ఠ కుమార్తె వివాహం బావగారు. మండప అలంకరణ నాకు పురమాయించారు తండ్రిగారు. ఏవిటి కోట అంతా తిరుగాడుతున్నారు? పాత జ్ఞాపకాలు.. తిరుగాడిన ప్రదేశాలు.. చూస్తున్నారా?!" అన్నాడు చనువుగా.. ఆహ్లాదంగా.

అప్పట్లో తనవెంట అతి సామీప్యంలో ఉండే వాడు మహాదేవుడు. అందుకే అతనంటే గణపతికి కాస్త అభిమానం జాస్తి. కాబట్టి సందేహం నాస్తి!!

పదిరోజులుండి తిరుగు ప్రయాణమయ్యాడు గణపతిదేవుడు.

మళ్లీ రాజప్రాసాదమంతా వీడ్కోలు చెప్పింది.

సోమలను వదలలేక వదిలాడు గణపతి. తుది వీడ్కోలు వేళ ఆమె కనుకొలుకులలో కదలాడిన బాష్పాలు చూసి విచలితుడయ్యాడు. ఆ తడికన్నులతో ఆమె చూసిన చూపులు తిరిగి అనుమకొండ వెళ్లే వరకూ దారి బత్తెంగా.. దారంతా పూలు పరచినట్లు!

* * *

'గురిందల స్థల' సమయశెట్టి, మహాజనుల సమావేశం.

ఆ భవనం కిటకిటలాడుతోంది. మందిరం అంతా మెత్తని ఓరుగల్లు తివాసీలు పరచి ఉన్నాయి. వాటిపై బాసింపట్ట వేసుకుని కూర్చుని అందరూ ముచ్చట్లు చెప్పుకోసాగారు.

ప్రతిగ్రామంలో ప్రతి వృత్తికి ఓ శెట్టి ఉంటాడు. అంటే ఆ వృత్తి నాయకుడన్నమాట. అలా ఆ గ్రామంలోని అన్ని వృత్తుల నాయకులతో ఏర్పడిన సంఘమే సమయం. దీనికి మళ్లీ ఓ శెట్టి ఉంటాడు. అతడే ఆ గ్రామ సమయ శెట్టి. అతని మాటే శాసనం. అందరూ పాటించి తీరాలి. అది కట్టుబాటు.

'మహాజనులు' అంటే గ్రామంలో బ్రాహ్మణుల సమయం.

ఈ రోజు ఇక్కడ దాదాపు వందమంది గ్రామ సమయశెట్టిలు, దాదాపు అంతేమంది మహాజన పెద్దలు సమావేశమయ్యారు. సమావేశ నిర్వాహకుడు మంచి భట్టోపాధ్యాయుడు చాలా హడావిడిగా ఒక్కొక్కరి ముఖాలు చూసి గుర్తిస్తూ పలుకరిస్తూ ఆహ్వానం పలుకుతూ ఎవరెవరు వచ్చారో ఓ అంచనాకు వస్తున్నాడు.

"ఇంకా ఎవరు రావాలి భట్టూ! సమావేశం ప్రారంభించు మహానుభావా!" అన్నారెవరో.

సభంతా ఘోల్లున నవ్వులు. ఆ నవ్వుల మధ్య మంచిభట్టు ముందువరుసలో కూర్చున్న ఓ వ్యక్తి వద్ద ఆగి ఆయనను ప్రసంగించవలసినదిగా కోరాడు. ఓ స్ఫురద్రూపి లేచి నవ్వుతూ అందరిని కలయజూశాడు. ఆయన కనిపించగానే అందరూ మందస్మితంతో ఆయనను తేరపారి చూడసాగారు. ఆయన ఆహార్యం సమున్నతంగా ఉంది. ఆయన బ్రాహ్మణుడేమో అన్నట్లున్నాడు. కాని పూర్తి బ్రాహ్మణ ఆహార్యంలో లేడు. క్షత్రియుడేమో అన్నట్లున్నాడు కానీ క్షత్రియుడు కాదు. శూద్రునిలా ఉన్నాడు కాని శూద్రుడు కాదు. మొత్తంగా ఓ సాధారణ పౌరునిలా కాక.. అసాధారణ పౌరునిలా అందరూ చేతులెత్తి నమస్కరించేలా ఉన్నాడు.

"తెలుగుజనులారా.. నా పేరు తిక్కన. నేను తెలుగువాడిగా పుట్టినందుకు.. సంపూర్ణమైన, స్వచ్ఛ మైన తెలుగుభాష మాట్లాడుతున్నందుకు గర్విస్తున్నాను. నేను విక్రమసింహపురం నుండి వచ్చాను. ఎప్పుడో అనాది నుండే తెలుగుభాష ఉంది, ప్రాకృతంలోనే తెలుగుమాటలున్నాయి, ఆరవ శతాబ్దిలోనే ఆ మహా రాజెవరో తెలుగులోనే శాసనం వేశాడు. ఎప్పటినుండో తెలుగులో పాటలున్నాయి. నృత్తాలున్నాయి. గాసట బీసట రచనలున్నాయి.. మౌఖిక సాహిత్య ముంది.. లిఖిత సాహిత్యం కూడా ఉంది. 'మా తాతగారి భోషాణప్పెట్టే నిండా ఆయన రాసిన తాళపత్ర గ్రంథాలున్నాయి..' అని చాలామంది నాతో చెబుతుంటారు.

శ్రీ రమణీ గృహాంగణము చెన్ను వహింప నలంకరింపగా / దోరణముం ప్రదీపమును దోహలి యై యెడుగూర్చే నాదగం

జేరి యురంబు నందు దులసీవనమాలయు గౌస్తుబంబు నో / ప్పారగ నుల్లసిల్లు హరి యన్నమ తిక్కని ధన్యజేయుతన్

(లక్ష్మీకాంత చక్కగా అలంకరించిన గృహ ప్రాంగణానికి తోరణంగా తులసిమాల.. గృహంలోని దీపంలా మెడలో కౌస్తుభమణి కలిగిన శ్రీహరిలా ప్రకాశిస్తున్న మన అన్నమాంబ పుత్రుడు తిక్కన ధన్యుడు కదా!)

సభలో 'ఆయనే తిక్కన'..'తిక్కనార్యుడు'.. 'తిక్కన పండితుడు'.. 'తిక్కన మహామాత్యుడు'.. 'తిక్కన సోమయాజి'.. 'హరిహర తత్త్వవేత్త తిక్కనయ్య'.. తలోమాట గుసగుసగా అంటూ ఆయనవైపు చేతులెత్తి నమస్క రిస్తున్నారు.

తెలుగుభాష సామ్రాజ్య స్థాపించాల్సిన సమయం ఆసన్నమైనదని గుర్తించి మొదట ప్రకటించిన వాడు తిక్కనార్యుడు. అందుకు తగిన ప్రాతివదిక ఏర్పరచడానికి నడుం కట్టవలసినవాడు కూడా తానేనని భావించి తెలుగు రాజ్యాలన్నీ విస్తృతంగా పర్యటిస్తూ తన భావాలను అంగీకరించిన మిత్రులతో ప్రచార బృందాలను ఏర్పాటు చేసుకుంటూ అవిశ్రాంతంగా సాధారణ సమాజంలోకి చొచ్చుకుపోతున్నాడు.

మాట్లాడటానికి సిద్ధమైన ఆయన గొంతు సవరించుకున్నాడు. అంతా నిశ్శబ్దం.

"తెలుగుజనులారా.. నా పేరు తిక్కన. నేను తెలుగువాడిగా పుట్టినందుకు.. సంపూర్ణమైన, స్వచ్ఛ మైన తెలుగుభాష మాట్లాడుతున్నందుకు గర్విస్తున్నాను. నేను విక్రమసింహపురం నుండి వచ్చాను. ఎప్పుడో అనాది నుండే తెలుగుభాష ఉంది, ప్రాకృతంలోనే తెలుగుమాటలున్నాయి, ఆరవ శతాబ్దిలోనే ఆ మహా రాజెవరో తెలుగులోనే శాసనం వేశాడు. ఎప్పటినుండో తెలుగులో పాటలున్నాయి. నృత్తాలున్నాయి. గాసట బీసట రచనలున్నాయి.. మౌఖిక సాహిత్యముంది.. లిఖిత సాహిత్యం కూడా ఉంది. 'మా తాతగారి భోషాణప్పెట్టే నిండా ఆయన రాసిన తాళపత్ర గ్రంథాలున్నాయి..' అని చాలామంది నాతో చెబుతుంటారు. అలాంటి మాటలు ఎప్ప టినుండో నేను వింటున్నాను. అన్ని నిజమే.

కానీ మనమంతా ఇప్పుడు ఇక్కడ స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలి. అదేమంటే ఇప్పుడు ఈ కాలానికి స్వచ్ఛమైన తెలుగుభాష జన జీవనంలో పూర్తిగా ఎదిగి ప్రతి పండితుని, ప్రతి వణిజుని, ప్రతి సాధారణ గ్రామీణుని నాలుకపై కూడా నడయాడుతోంది. కాబట్టి మన రాజ్యం తెలుగురాజ్యం. ఇప్పటివరకు అన్ని కలగూరగంపలా సంకర భాష, సంకర పాలన, సంకర జీవితాలు మనవి. వొద్దు.. చాలు!! రాచరిక వ్యవస్థ, వాణిజ్య వ్యవస్థ, సామాజిక జీవన చట్రం మూడు పూర్తిగా తెలుగు భాషా పూరితం అయ్యాయి. ఇక మన భాష. మన జీవనం.. మన ప్రభుత్వం.. సమస్తం తెలుగుమయం కావాలి. ఇంతకాలం మనం మరచిపోయిన లేదా వాడుకలోలేని మన జాతి పదం ఆంధ్రం. మనం ఆంధ్రులం. అంధ్రులం.. నేను తెలుగుచేస్తున్న భారతం కూడా మహాంధ్రభారతం. ఆంధ్ర శబ్దమే ముందు. ఎప్పుడో మౌర్యసామ్రాజ్య కాలానికే ఆంధ్రులకు ముప్పై కోటలున్నాయని అందరికి తెలుసు. ఆ గ్రీకువాడెవరో రాశాడు కూడా."

అందరూ అక్షరం కూడా కోల్పోకూడదన్నట్టు చెవులు రిక్కించి మరీ వింటున్నారు. ఆయన మాటల్లో ఒక్క కన్నడ మాట, ఒక్క తమిళ మిశ్రమ పదం దొర్లకపోవడం, అచ్చమైన స్వచ్ఛమైన తెలుగులో ఆయన మాట్లాడటం వారందరినీ ఉత్సాహ పరుస్తోంది.

అందరిని స్పందనను పరకాయించి చూస్తూ.. గుర్తిస్తూ తన వాదనను చెబుతున్నాడు తిక్కనార్యుడు.

(సశేషం)

నాలుగు దశాబ్దాల నెల్లి

భారత చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయిన నెల్లి మారణకాండకు సంబంధించి అస్సాం ప్రభుత్వానికి సమర్పించిన త్రిభువన్ ప్రసాద్ తివారీ కమిషన్ నివేదికను అసెంబ్లీలో నవంబర్ 25న హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం ప్రవేశపెట్టడం నిజంగా సాహసోపేతమైన చర్యగా చెప్పుకోవాలి. తద్వారా దీనిపై జాతీయస్థాయిలో చర్చకు తెర లేపినట్లయింది.

ఫిబ్రవరి 18, 1983న జరిగిన ఈ హింసాకాండకు కారణాలు, పూర్వాపరాల పరిశీలన కోసం అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి హితేశ్వర్ సైకియా నేతృత్వంలోని అస్సాం రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తివారీ నేతృత్వంలో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. మే, 1984లో ఈ కమిషన్ తన నివేదికను సమర్పించగా, సంఘటన సున్నితత్వాన్ని సాకుగా

చూపుతూ అప్పటినుంచి ప్రభుత్వాలు దీన్ని బహిర్గతం చేయలేదు. ఈ హత్యాకాండ అస్సాంలోని మొరైగాన్ (ప్రస్తుతం నాగోన్) జిల్లాలోని 14 గ్రామాల్లో చోటుచేసుకుంది. ఈ గ్రామాలు వరుసగా అలీసింఘా, ఖులాపత్తర్, బసుంధరి, బుగ్దుబాబీల్, బుగ్దుబా హాబీ, బోర్జోలా, బుటూనీ, దొంగాబోరి, ఇందుర్‌మారి, మాటి పర్బత్, మూలాదరి, మాటీ పర్బత్ నెం.8, సిల్‌భెటా, బోర్బురి, నెల్లి. అయితే ఈ దారుణం జరగడానికి పాలనాపరమైన నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తివారీ కమిషన్ నివేదిక స్పష్టం చేయడం గమనార్హం. ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరికలను పట్టించుకోకపోవడం, ముందస్తు నివారణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం, పౌర, పోలీసు విభాగాల మధ్య సమన్వయ లోపం ఈ విషాదానికి దారితీసాయని నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వం తగిన సమయంలో సరైన రీతిలో స్పందించినట్లయితే ఈ దారుణం జరిగి ఉండేది కాదని కూడా నివేదిక కుండబద్దలు కొట్టింది.

తక్షణ కారణం

బాంగ్లాదేశ్‌నుంచి వలసల కారణంగా తీవ్రంగా ప్రభావితమైనవారు లౌలాంగ్ (తెవా) గిరిజన తెగ ప్రజలు. విపరీతంగా పెరిగిన బాంగ్లా వలస దార్ల అధీనంలోకి వీరి భూములు వెళ్లిపోయాయి. ప్రశ్నించిన వారిపై దాడులు సర్వసాధారణంగా మారిపోయింది. లౌలాంగ్ గిరిజన కుటుంబానికి చెందిన నలుగురు యువతులను బాంగ్లా ముస్లింలు కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డారని, ఆరుగురు చిన్న పిల్లలను కూడా హతమార్చారన్న పుకార్లు చెలరేగడంతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. నెల్లి మారణకాండకు తక్షణ కారణం ఇది. తెవా తెగ పెద్దల నిర్ణయం మేరకు బొర్‌బరీ గ్రామం నుంచి వందల సంఖ్యలో ప్రజలు, చుట్టుపక్కల బాంగ్లా అక్రమవలసదారులు అధికంగా ఉన్న 14 గ్రామాలపై దాడులకు దిగారు.

మారణకాండ

బాంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను తిప్పి పంపాలని కోరుతూ నిర్వహించిన అస్సాం ఆందోళన పరాకాష్ట దశలో ఉన్న సమయంలో ఈ సామూహిక మారణకాండ చోటుచేసుకోవడం గమనార్హం. ఈ హింసాకాండలో 1800 నుంచి 2191 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నప్పటికీ, ఈ సంఖ్య మరింత అధికమని అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో సిక్కుల ఊచకోత కూడా ఇదే స్థాయిలో జరిగిందని చెప్పాలి. అధికారిక గణాంకాల ప్రకారం 370 మంది పిల్లలు అనాథలుగా మిగిలారు. ఈ సంఘటనకు సంబంధించి 688 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా తగిన ఆధారాలు లేని కారణంగా 378 కేసులను మూసివేశారు. 1985లో కుదిరిన అస్సాం ఒప్పందం ప్రకారం ఛార్జ్‌షీటు దాఖలు చేసిన 310 కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ సంఘటనపై విచారణ జరగలేదు, శిక్షలు పడలేదు.

మైనారిటీలుగా మారిన స్థానికులు

అస్సాంలో అక్రమ వలసల కారణంగా స్థానిక జనాభా మైనారిటీలుగా మారుతున్నారని, ఇక్కడి సంస్కృతి, సామాజిక స్థితిగతులు, ప్రజల గుర్తింపు, పూర్తిగా దెబ్బతింటున్న

నేపథ్యంలో అస్సాం ఉద్యమం మొదలైంది. ముఖ్యంగా బాంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకున్నవారి జనాభా విపరీతంగా పెరగడంతో, స్థానికులు రాజకీయంగా తమ గుర్తింపును, ప్రాబల్యాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఉద్యమం మొదలు కావడానికి ఒక కారణం ఉంది. 1978లో లోక్‌సభ సభ్యుడు హీరాలాల్ పట్వారీ మరణించడంతో మంగళ్‌డోయ్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరపాల్సి వచ్చింది. ఈ ఎన్నిక ప్రక్రియ సందర్భంగా ఈ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య విపరీతంగా పెరిగినట్టు గుర్తించారు. దీనిపై విచారణ జరుపగా అక్రమంగా వలస వచ్చిన వారి పేర్లను పెద్ద సంఖ్యలో ఓటర్ల జాబితాలో చేర్చడమే ఇందుకు కారణమని తేలింది. ఈ పాపం కాంగ్రెస్ నాయకులదేనని వేరే చెప్పాల్సిన అవసరంలేదు. ఈ విధంగా అక్రమంగా చేర్చిన మొత్తం పేర్లను తొలగించేవరకు ఎన్నికను వాయిదా

మారణకాండ వెనుక వాస్తవాలు

వేయాలని అఖిల అస్సాం విద్యార్థి సంఘం (ఏఏఎస్‌యూ) డిమాండ్ చేయడమే కాదు ఉద్యమం మొదలు పెట్టింది. అఖిల అస్సాం విద్యార్థి సంఘం (ఏఏఎస్‌యూ), అస్సాం గణ సంగ్రామ పరిషత్ (ఏఏజీఎస్‌పీ) విద్యార్థి సంఘాల నేతృత్వంలో ఈ సామాజిక-రాజకీయ ఉద్యమం 1979లో మొదలై 1985 వరకు కొనసాగింది. వీరి ప్రధాన డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి. 1951 తర్వాత వలస వచ్చిన వారిని గుర్తించి స్వదేశానికి పంపాలి. ఓటర్ల జాబితాలో ఇటువంటి వారి పేర్లను గుర్తించి తొలగించాలి. వీరిని తమ స్వదేశానికి అంటే బాంగ్లాదేశ్‌కు తిప్పి పంపాలి. ఉద్యమకారులను సంతృప్తిపరచడానికి 1971 తర్వాత

రాష్ట్రంలోకి ప్రవేశించిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని అప్పటి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఉద్యమకారులు కోరుతున్న 1951 సంవత్సరానికి, కేంద్రం నిర్ణయించిన 1971కి పొంతన లేకపోవడం గమనార్హం. ఎట్టకేలకు ఆగస్టు 15, 1985న నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, అస్సాం రాష్ట్ర ప్రభుత్వం, ఏఏఎస్‌యు, ఏఏజీఎస్‌పీ విద్యార్థి సంఘాల మధ్య మధ్యేమార్గంలో ఒక ఒప్పందం కుదిరింది. ఇదే అస్సాం ఒప్పందంగా ప్రసిద్ధి పొందింది. దీని ప్రకారం జనవరి,1966 – మార్చి,1971 మధ్యకాలంలో వచ్చిన వారిని విదేశీయులుగా పరిగణిస్తారు. పదేళ్లపాటు వీరి పేర్లను ఓటర్ల జాబితానుంచి తొలగిస్తారు. ఈ కాలం తర్వాత వీరికి పౌరసత్వం, ఓటింగ్ హక్కులను తిరిగి కల్పిస్తారు. మార్చి, 1971 తర్వాత మనదేశంలోకి ప్రవేశించిన వారిని అక్రమ వలసదార్లుగా గుర్తించి వీరిని బాంగ్లాదేశ్‌కు పంపుతారు. అస్సాం ప్రజల భాష, సంస్కృతులను ప్రభుత్వం పరిరక్షిస్తుంది. ఆస్సామీ భాషాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. స్థానిక ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

అక్రమ వలసలతో అవస్థలు

బాంగ్లాదేశ్ సరిహద్దు జిల్లాల్లో జనాభా విపరీతంగా పెరిగిపోవడం, ఈవిధంగా అక్రమంగా చొరబడిన వారు క్రమంగా భూములను కొనుగోళ్లు చేసి, రాజకీయంగా ప్రాబల్యాన్ని పెంచుకోవడం, ఉద్యోగావకాశాలను కొల్లగొట్టడం అప్పట్లో ఒక రివాజుగా మారిపోయింది. ఓట్ల రాజకీయం కోసం స్థానిక రాజకీయ నాయకులు వీరికి పూర్తి సహాయ సహకారాలు అందించడం స్థానిక అస్సాం ప్రజలకు ఇబ్బందిగా మారింది. క్రమంగా తమ భాష, సంస్కృతి పూర్తిగా దెబ్బతింటాయన్న భయం వీరిలో పెరుగుతూ వచ్చి చివరకు విద్యార్థి ఉద్యమానికి దారితీసింది. ఒకపక్క ఈ ఉద్యమం తీవ్రస్థాయిలో కొనసాగుతుండగానే, కేంద్రంలో అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 1983లో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరపాలని నిర్ణయం తీసుకోవడమే కాదు, ఏ అక్రమ వలసలకు వ్యతిరేకంగా ఉద్యమం సాగుతున్నదో, అటువంటి 40 లక్షల బాంగ్లా ముస్లింలకు ఓటు హక్కు కల్పించాలని తీసుకున్న వివాదాస్పద నిర్ణయం సమస్యను మరింత పెద్దది చేసింది. తమ ఉనికి కోసం పోరాడుతున్న స్థానికుల్లో ఈ నిర్ణయం ఆగ్రహావేశాలను కట్టలు తెంచుకునేలా చేసింది. లౌలాంగ్ తెగ ప్రజలతో పాటు స్థానిక అస్సామీ తెగల వారు (ముఖ్యంగా వలస ప్రజల దాష్టీకానికి గురైన తెగల ప్రజలు) ఎన్నికలను తిరస్కరించగా, సహజంగానే బాంగ్లా వలసదార్లు ఈ ఎన్నికలను సమర్థించడం గమనార్హం.

అఖిల అస్సాం విద్యార్థి సంఘం సహా ఇతర స్థానిక సంస్థలు ఈ ఎన్నికలు బహిష్కరించినప్పటికీ కేంద్రం మొండి పట్టుదలతో ఎన్నికలు నిర్వహణకే ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మొత్తం 63 నియోజకవర్గాల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే హింసాకాండ చెలరేగితే నియంత్రించడం కష్టం కనుక దశలవారీగా ఎన్నికలు జరపాలని అప్పటి రాష్ట్ర డీజీపీ కె.పి. గిల్ ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాదు వీటిల్లో 23 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరపడం సాధ్యం కాదని కూడా స్పష్టం చేశారు. ఇటువంటి కల్లోలిత ప్రాంతాల్లో నెల్లీ కూడా ఉండటం గమనార్హం. దశలవారీగా నిర్వహించిన ఈ ఎన్నికలకు 400 కంపెనీలు సెంట్రల్ పారా మిలిటరీ దళాలను, 11 బ్రిగేడ్ల సైన్యాన్ని మోహరించారంటే, అస్సాంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

తివారీ కమిషన్ ఏం చెప్పింది?

జులై 14, 1983న హితేశ్వర్ సైకియా నేతృత్వంలోని (కాంగ్రెస్) అస్సాం రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి త్రిభువన్ ప్రసాద్ ఏర్పాటు చేసిన తివారీ కమిషన్ మే, 1984లో తన నివేదికను సమర్పించింది. హింసాకాండకు ప్రధాన కారణాలైన ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యంపై విచారణ జరిపి, భవిష్యత్తులో ఇటువంటివి చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిఫారసులు చేసింది. తన నివేదికలో ఈ క్రింది అంశాలను స్పష్టంగా వివరించింది.

నెల్లీ మారణకాండకు ముందు పరిస్థితి నివురు కప్పిన నిప్పులా ఉన్నదని, అగ్నిపర్వతం ఎప్పుడైనా బద్దలు కావచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు ఇచ్చిన సమాచారం ద్వారా అధికారులకు ముందే తెలుసు. ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరిస్తున్నా అధికారులు వాటిని ఎంతమాత్రం ఖాతరు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీసులకు మధ్య ఏమాత్రం సమన్వయం లేదు. హింసాకాండ వేగంగా విస్తరిస్తున్నప్పుడు తక్షణం స్పందించాల్సిన అధికారులు తాపీగా వ్యవహరించడం ఘోరం. అల్లర్లు జరుగుతాయని భావించిన ప్రాంతాల్లో ముందస్తు అరెస్ట్‌లు, ఆయా ప్రాంతాలను భద్రతాపరంగా నియంత్రణలోకి తెచ్చుకోవడం, ఆయా తెగల పెద్దలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపినట్లయితే ఇంతటి స్థాయి ఉద్రిక్తతను కొంతమేర నివారించడం సాధ్యమయ్యేది. ప్రమాదం అంచున ఉన్న జనాభాకు తగిన రక్షణ, సురక్షిత ప్రాంతాలకు తరలింపు వంటి చర్యలు చేపట్టినట్లయితే ఈ హింసాకాండ జరిగి ఉండేది కాదు అని నివేదిక పేర్కొంది.

రాజకీయ అస్త్రంగా మారుతుందా?

తివారీ కమిషన్ నివేదికను అస్సాం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా, జవాబుదారీతనం, బాధితులకు తగిన న్యాయం, మారణకాండ తర్వాత ఎటువంటి శిక్షలు పడకపోవడం వంటి అంశాలపై చర్చను తిరిగి ప్రారంభించినట్టయింది. ప్రజలకు ఈ మారణకాండ వెనుక అసలు నిజాలు వెల్లడవుతాయి. అయితే అస్సాంలో త్వరలో ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఈ నివేదిక రాజకీయ అస్త్రంగా మారే

అవకాశం లేకపోలేదు. సంఘర్షణ, సంక్లిష్ట పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ, ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవచ్చు. అస్సాం ఒప్పందంలో పేర్కొన్న అక్రమ వలసదార్ల గుర్తింపు, వారిని స్వదేశానికి తరలించడమన్న అంశం ఇప్పటివరకు అమలు కాలేదు. దీనిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం ఎన్ఆర్సీ, సీఏఏలపై తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో పౌరసత్వం, వలసలు, సామాజిక సంబంధాలపై ప్రభావం వంటి ఆంశాలపై వ్యక్తమవుతున్న ఆందోళనను తీవ్రంగా పరిగణించక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మారణకాండలో తన తప్పిదాన్ని

మొట్టమొదటిసారి అంగీకరించడం ద్వారా అసలు వాస్తవాన్ని వెల్లడించినట్లవుతుంది.

గత ప్రభుత్వ చారిత్రక తప్పిదం నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం చారిత్రక అన్యాయాన్ని అంగీకరించడంతోపాటు, స్థానిక తెగల సామాజిక సంక్షేమం అనే అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికి వీలవుతుంది. సమ్మిళితత్వం, గుర్తింపు రాజకీయాలను సమన్వయం చేసుకుంటూ పాలనను ముందుకు తీసుకెళ్లడానికి మార్గం సుగమం అవుతుంది. గతాన్ని అంగీకరించడం సలుపుతున్న పాత గాయాలను మాన్పే ప్రయత్నమైనప్పటికీ, ఈ పారదర్శకత ధ్రువాత్మకతకు దారితీయకూడదు. వాస్తవం, సహానుభూతి, సుసంఘటితత్వాల మధ్య ఇదొక వారధిలా పనిచేయాలి. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక జాతుల మధ్య నెలకొన్న సంక్లిష్ట సంబంధాల నేపథ్యంలో తన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి మరింత సమన్వయంతో ముందుకెళ్లాలి.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

తొలిగా నృత్యప్రదర్శన ఇచ్చినపుడు ఆమెకు 17 ఏళ్లు. మరో మూడేళ్లకే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు. దేశీయ సంస్కృతి పరివ్యాప్తికి 'నృత్య కౌస్తుభ'ను స్థాపించారు. కాలక్రమంలో 'విశ్వమోహిని' అనిపించుకున్నారు. పద్మవిభూషణ అయ్యారు. స్వర్ణకమలం అందుకొన్నారు. తమిళ, కన్నడ, ఒడిస్సా భాషాభిమానులకు అభిమాన పాత్రులయ్యారు. ఇది ఆమె 85వ జయంతి ఉత్సవ సందర్భం.
తన పేరు యామినీ కృష్ణమూర్తి. సొంత ఊరు చిత్తూరు ప్రాంత మదనవల్లి. మరింత విశేషం ఒక బెంగాలీ చిత్రంలో తన పాత్ర పోషణ తానే చేయడం! నర్తన కళనీ జీవిత భాగస్వామిగా భావించడం!!

యామినీ!

యామిని పుట్టిన తేదీ డిసెంబర్ ఇరవై.

'కృష్ణమూర్తి' తండ్రిపేరు.

తండ్రి, తాత భాషావేత్తలు. ఒకరు సంస్కృతంలో. ఒకరు ఉర్దూలో.

ఇంట్లో ఎప్పుడూ సాహిత్య, సంగీత, నృత్య చర్చలే! అంతా సమలంకృతం.

కుటుంబ పరిస్థితులు ఆమె మకాం మారేలా చేశాయి. తెలుగు నాట నుంచి తమిళనాడుకు వెళ్లింది కుటుంబమంతా. అది చిదంబరం ప్రాంతం.

నటరాజ స్థలం. చిదంబరం అంటేనే పరమశివుడు నర్తించిన ప్రదేశమని భావం. ఆయనది ఆనంద తాండవం. (స్వామి నృత్యభంగిమ చిదంబర ప్రాంత ఆలయంలో ఇప్పటికీ కనువిందు చేస్తూనే ఉంది). వేదికమీద కొలువైన ఆ దేవదేవుడి సందర్శనం బాల యామిని మదిలో చెదరని ముద్ర వేసింది. నాట్యం నేర్చుకోవాలన్న అభిలాష విస్తరించిందీ అప్పుడే.

భరతనాట్యం, కూచిపూడి.

భరతముని రూపుదిద్దిన శాస్త్రీయ నృత్యరీతి ఒకటైతే, సిద్ధేంద్రయోగి దిద్ది తీర్చిన విశిష్ట ప్రక్రియ మరొకటి. ఈ రెండూ భారతీయ కళారంగ కీర్తి కిరీటాలు.

నర్తనకు ఆలంబన సంగీత సాధన. అందుకే 'కర్ణాటక' వైపు చూపు సారించారు యామిని. దక్షిణాదిన ప్రశస్తం, గాత్ర ప్రాధాన్యం కర్ణాట. స్వరరాగ తాళ సమన్వితం. ఇందులోని 'శ్రుతి' ధ్వని విశిష్టం. గీతశ్రుతుల పరంగా ప్రత్యేకించి ప్రభావతి, కాంత, ధీర రూపాలు ఆమెను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పరిపూర్ణ కళాభిరుచితో 'పూర్ణతిలకం' అనిపించుకున్నారు. యామిని నాట్య కళను నేర్చుకుంది రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో! చెన్నైలో 'కళాక్షేత్ర' నర్తన విద్యాలయ వ్యవస్థాపకురాలిగా రుక్మిణికి అనంత ఖ్యాతి.

గమనార్హ అంశం ఏమిటంటే గురు శిష్యులైన రుక్మిణీదేవి, యామిని జీవితకాలం దరిదాపు ఒకటే.

భరతనాట్యానికి సంబంధించి, శిక్షకుల్లో బాలసరస్వతి, మైలాపూర్ గౌరి అమ్మ ఉన్నారు. అభినయం చేస్తూనే, తన గీతాన్ని తానే పాడుకున్న ప్రజ్ఞానిధి గౌరి అమ్మ. 'నృత్యకళానిధి' బిరుదాంకిత.

ఇక కూచిపూడిని అభ్యసించింది వేదాంతం, పసుమర్తివంటి విఖ్యాతుల సన్నిధానంలో.

మరో నృత్య ప్రక్రియలోనూ మేటితనం సంపాదించారు యామిని. ఒడిస్సీ నాట్యం. భారతీయ శాస్త్రీయ నృత్యరీతుల్లో ప్రఖ్యాతం (ఈ రీతి నర్తన శిల్పరూపాలు కోణార్క ఆలయంలో నేటికీ దర్శనమిస్తున్నాయి). మంగళాచరణంతో కూడిన సంప్రదాయ విధానమే ఒడిస్సీ. ఇందులో ఆమెకు గురువు కేలూచరణ్ మహాపాత్ర. మరొక శిక్షకులు పంకజచరణ్‌దాస్. ఒడిశా నుంచి పద్మవిభూషణులైన మొదటి కళావేత్త కేలూచరణ్. ఒడిస్సీ నృత్య పితామహ చరణ్‌దాస్.

వీణావాదనంలోనూ మేటి శిక్షణ అందుకున్నారు యామినీ కృష్ణమూర్తి. కల్పకం స్వామినాథన్ వద్ద శిష్యరికం చేశారు. ఆవిడ కర్ణాటక వీణా విద్వాంసురాలిగా కీర్తి గడించినవారు. భారత రాష్ట్రపతి చేతులమీదుగా అప్పట్లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్న నిపుణురాలు. అంతటి కల్పకం సమక్షాన వాద్య సంగీత అభ్యాసం చేసిన భాగ్యశీలి యామిని.

పలువురు గురుమూర్తులు. అనేక విధాల కళారీతులు. ఎందరి నుంచి ఎన్ని నేర్చినా, తనదైన ప్రత్యేకత కోసమే పరితపించారామె.

ఆ విభిన్నతను నిరూపించే నిదర్శనాలు ఎన్నో. ప్రధానంగా పరిగణించాల్సింది క్షీరసాగర మథనంలోని విశ్వమోహిని పాత్ర పోషణనే! ఆ నృత్యరూపక కర్త దేవులపల్లివారు. రచన చేసింది ఆనాడు ఆకాశవాణి కోసం. ఆధ్యాత్మికత, సామాజికత కలగలసిన రూపచిత్రణం అది. ఆ రూపకంలో

విశ్వమోహినీ!

ప్రముఖపాత్ర యామినిదే. శ్రీమహావిష్ణువు అవతార ఫలితం. సాగరమథనంతో వెలువడిన అమృతాన్ని దేవదానవులకు పంచిన విధం. వారిని రెండు పంక్తులుగా కూర్చోబెట్టి, కలశాన్ని చేతబట్టి, అందించిన తీరును వేదికమీద చూసి తరించాల్సిందే!

అప్పటినుంచీ యామిని విశ్వమోహిని అయ్యారు. అలనాడు రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సమక్షంలో అదే నృత్య నాటికను ప్రదర్శించి, భామావేణి బిరుదాన్ని అందుకున్నారామె.

మరొక ఉదాహరణం భామాకలాపం. అందులో సత్యభామాదేవి. ఆ సుప్రసిద్ధ కూచిపూడి రూపకంలో సత్యాకృష్ణుల సరసకలాపం ఆపాత మధురం. ఇక్కడ కలాపం అంటే ఆసక్తిదాయక సంభాషణం.

మాట మీరగలడా, నే గీచిన గీటుదాటగలడా... అని సత్యాదేవి.

'మీరజాలగలడా నా ఆనతి... సత్యావతి' అనే దృఢ విశ్వాసం.

'ఆ నటన సూత్రధారీ' అంటూ భావనావిష్కరణం.

వీటన్నింటినీ ప్రదర్శించడంలో యామిని ప్రజ్ఞాపాటవాలు అనితర సాధ్యాలు. రసాభినయంలో ఆమె ఒడుపు అసంఖ్యాక కళాభిమానుల్ని ముగ్ధుల్ని చేసేది. కళ్లార్పకుండా చూసేలా ఉండది ఆ పటిమ.

'కృష్ణశబ్దం' రూపకంలో సైతం లలిత, గంభీర భావాలను అభినయించి ఎందరెందరినో ఆశ్చర్యచకితులను చేసిన ఘనత ఆమెది.

శాస్త్రీయతను జోడించి, సమరసతను మేళవించి, భిన్నవిభిన్న రీతుల్లో యామిని ఇచ్చిన నృత్యప్రదర్శనలు వేటికి అవే విలక్షణం.

దేశ విదేశాల్లో పర్యటించారు. చూడని ప్రాంతం లేదు. అందుకోని సత్కారం లేదు. అమెరికా, ఐరోపాలలో ఖండాంతర పర్యటనలు అనేకం. ఎక్కడ ఏ దేశానికి వెళ్లినా, భారతీయ సంప్రదాయ నృత్యరీతులకే పెద్దపీట వేసిన నర్తకీమణి. ప్రతీ ప్రదర్శనలోనూ తనదైన ధోరణిని చాటిచెప్పిన విదుషీమణి యామిని.

భాష, భావం మధ్య సమతుల్యతకు మొదటి ప్రాధాన్యం ఇచ్చేవారు.

'ఏ కళ అయినా ప్రజలకోసమే. కళాభిమానుల గురించే నా ఆలోచనలన్నీ. ఏ ఊళ్లో ఏ కార్యక్రమం చేపట్టినా, ముందుగా నృత్య అంశ కథాక్రమాన్ని వివరిస్తాను. పురాణ, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని విపులీకరిస్తాను. అందువల్ల, నా ప్రదర్శన పూర్వాపరాల మీద వీక్షకులకు ముందుగానే ఒక అవగాహన కలుగుతుంది. ఆ క్రమంలో వారంతా ప్రదర్శన అంశంతో మమేకమవుతారు. వేదికమీది హావభావాలతో వరివూర్తిగా అనునంధానమవుతారు. ఏ కళాకారులైనా మొదట చేయాల్సింది అటువంటి సంసిద్ధతా ప్రయత్నమే' అని ఒక ముఖాముఖిలో ప్రస్ఫుటం చేశారామె.

ఎటువంటి కళావ్రక్రియనైనా వర్తమాన స్థితిగతులకు అనువుగా మలుచుకోవాలన్నది ఆమె స్థిర అభిప్రాయం. రచనా సంవిధానానికి, నర్తన విధానానికి సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నది తన కృత నిశ్చయం. ఇందుకు అనుగుణంగానే, ప్రదర్శనలను నిర్వహించేవారు.

కేంద్ర / రాష్ట్ర సంగీత నాటక అకాడమీలు ఏర్పాటుచేసే నాట్య ప్రదర్శనల గురించి అమూల్య భావాలెన్నింటినో ఆమె వ్యక్తీకరించారు. నర్తకులకు ఆహ్వానం మొదలు ప్రదర్శన ముగిసేవరకు ఉండాల్సిన నిబద్ధతను సోదాహరణంగా విశదీకరించేవారు. కళను గౌరవించడం, ప్రజల్లో విస్తరింపజేయడం అకాడమీల మొదటి బాధ్యత. అనుగుణంగా వ్యవహరించి కళాభ్యుదయాన్ని సాధించడం నాట్యకారుల విధి అని కర్తవ్యప్రబోధం చేశారు ఆమె. ప్రాంతం, భాషలకు అతీతంగా నృత్య కార్యక్రమాల రూపకల్పనను ఎంతో ప్రోత్సహించిన ఘనురాలు.

తిరుమల-తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా ఉన్నారు. ఆలయ కార్యక్రమాల్లో సంప్రదాయ నృత్యరీతుల సమధిక ప్రోత్సాహానికి అన్ని విధాలా దోహదమయ్యారు. నాట్య విశిష్టతలను తేటతెల్లంచేస్తూ, తన ప్రస్థాన రీతులను అవలోకిస్తూ, పుస్తకాన్ని రచించి కళాప్రియులకు అంకితం చేసిన సార్థక జీవని యామిని.

ప్రతీ ప్రక్రియా కళాత్మకం, సృజన పూరితం. అందుకే ఔత్సాహిక యువతను మరెంతో ప్రోత్సహించాలని ప్రభుతకు ఆమె విజ్ఞాపనలు సమర్పించారు. నాట్యకళాభివృద్ధికి సూచనలెన్నింటినో ప్రతిపాదించారు.

'సంగీత, నృత్యకళలకు ప్రస్తుత విద్యాబోధనలో ఉన్న ప్రాధాన్యం ఎంత? పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళలను చూడండి. అక్కడ కళలకు విద్యలో ఎంతో ప్రాముఖ్యమిస్తున్నారు. మరి తెలుగునాట వర్తమాన స్థితిని ఒక్కసారి గమనించండి. ఇక్కడ ఇతర ప్రాంతాలమాదిరి ఉత్సాహ ప్రోత్సాహాలున్నాయా?' – ఇది దశాబ్దాల క్రితమే ఒక కార్యక్రమ వేదిక నుంచి యామిని వేసిన ప్రశ్న. జవాబు ఏమిటన్నది ప్రభుత్వాలకే తెలియాలి.

సృజనకు ప్రోత్సాహం తోడైతేనే కళకు రాణింపు. అందునా నృత్యరంగపరంగా యువకళాకారులను ఎంత ముందుకు తెస్తే, అంతటి సామాజిక వికాసం సాధ్యపడుతుంది. ఏ ఉద్యోగంచేసినా / వ్యాపారం చేపట్టినా / ఎవరు ఏ వృత్తిలో ఉంటున్నా ఆ అందరినీ ప్రభావితం చేసేది కళారంగమే! ఆ కారణంగానే ప్రభుత్వాలు / స్వచ్ఛంద కళాసేవ సంస్థలు విస్తృత కార్యాచరణకు సిద్ధం కావాలంటూ గతంలోనే ఆమె 'నృత్యమూర్తి' పేరిట ధారావాహికకు రూపకల్పన చేసి, దూరదర్శన్‌లో వరస ప్రసారాలు చేశారు కూడా. శాస్త్రీయ సృజన అంశాలన్నింటినీ సదవగాహన చేసుకునేలా యువతకు మార్గదర్శినిగా నిలిచారు. ఆమె వెళ్లిపోయి పలు నెలలు గడిచిపోయాయి. ఆ జ్ఞాపకాలన్నీ అందరి హృదయాల్లో పదిలంగానే ఉన్నాయి. బిరుదుకు తగినట్లు యామినీ కృష్ణమూర్తి – నాట్య విద్యాభారతి. భారతీయతను విశ్వవ్యాప్తం చేసిన ఆ నర్తకికి ఇదే అక్షర హారతి!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



‘తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్’ అని ఆ చదువుల తల్లిని తలచుకుంటూ పుస్తకం తెరుస్తాం. మరి ఆ పుస్తకం ఈ రూపానికి రావడానికి ఎన్ని దశలను దాటింది? అదొక గొప్ప చరిత్ర. అచ్చు యంత్రం కనుగొన్న తరువాత తాళపత్ర గ్రంథాలన్నీ అచ్చులో దర్శనమిచ్చాయి. అక్షరం అందరి పరమైంది. ఈ క్రమంలోనే పరిష్కరణ ఆవశ్యకత పెరిగింది. తాళపత్ర గ్రంథాలను సేకరించడం ఒక ఎత్తు అయితే వాటిని పరిష్కరించడం మరో ఎత్తు. తెలుగులో సి.పి. బ్రౌన్, మానవల్లి రామకృష్ణకవి, వేటూరి ప్రభాకరశాస్త్రి, నిడదవోలు వెంకట్రావు, కందుకూరి వీరేశలింగం వంటి వారు ఎందరో గ్రంథాలను సుష్టుగా పరిష్కరించి అందుకు దారులు వేశారు. పుస్తక ప్రచురణ చరిత్రలో ఇదొక ప్రత్యేక కృషి.

సీపీ బ్రౌన్ సేవ

బ్రౌన్ కొలువులో నేలటూరి వేంకటాచలం పని చేసేటప్పుడు చెప్పిన కథలు, శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి ‘పాపులర్ తెలుగు టేల్స్’గా అనువదించి ఆంగ్లంలో ముద్రించాడు బ్రౌన్. తెలుగుపై ప్రేమతో మద్రాసులో కోదండరామయ్య పంతులు వద్ద తెలుగు నేర్చుకున్నాడు. సొంత పబ్లిషింగ్ హౌస్ లేకపోయినా బ్రౌన్ తొలిసారిగా తెలుగు క్లాసిక్స్‌ను పరిష్కరించి వ్యాఖ్యానాలతో ప్రచురించిన ఇండాలజిస్ట్. చెల్లా చెదురుగా ఉన్న తాళపత్ర గ్రంథాలను సేకరించి, పండితులతో చక్కగా పరిష్కరింపచేసి ప్రచురించాడు. ఆయన రాసిన తెలుగు, ఇంగ్లీషు డిక్షనరీ ఇప్పటికీ ప్రామాణికమే. వేమన పద్యాలను 1829లో 693, 1839లో 1164 ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాశాడు. 1841లో ‘నలచరిత్ర’, ‘ఆంధ్ర మహా భారతము’, ‘శ్రీమద్భాగవతము’ లను ప్రచురించాడు. లండన్‌లోని ఇండియా హౌస్ లైబ్రరీలో పడివున్న 2106 దక్షిణ భారత భాషల గ్రంథాలను మద్రాసుకు తెప్పించాడు.

వ్యయప్రయాసలకోర్చి బ్రౌన్ సేకరించిన తెలుగు, సంస్కృత గ్రంథాలు ఎన్నో. ‘మనుచరిత్ర’, ‘రాఘవ పాండవీయం’, ‘రంగనాథ రామాయణం’, ‘పండితారాధ్య చరిత్ర’, ‘దశావతార చరిత్ర’ మొదలైనవి బ్రౌన్ కృషివలనే ముద్రణకు నోచుకున్నాయి. హరిశ్చంద్రుని కష్టాలను గౌరన పరిష్కరించగా బ్రౌన్ ముద్రించాడు. 1844లో ‘వసుచరిత్ర’, 1851లో ‘మనుచరిత్ర’లకు జూలూరి అప్పయ్య శాస్త్రి వ్యాఖ్యానాలు రాశారు. 1852లో పల్నాటి వీరచరిత్రను బ్రౌన్ ముద్రించాడు.

1826లో కడపలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నాడు బ్రౌన్. అక్కడ ఒక బంగ్లా కొని, సొంత డబ్బుతో పండితులను నియమించి అందులో తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించాడు. అయోధ్య పురం కృష్ణారెడ్డి అనే ఆయన ఈ వ్యవహారాలను పర్యవేక్షించేవారు. కడపలోనూ మచిలీపట్నంలోనూ ఉచితంగా పాఠశాలలు పెట్టి వాటిని నిర్వహించే వాడు. పుస్తక ప్రచురణ కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అయినా చేపట్టిన పనిని పూర్తిచేశాడు. ఆంధ్ర గీర్వాణ చందము కాలేజీ ప్రెస్– మద్రాసులో రాజుల యుద్దాలు – అనంతపురం ప్రాంత చరిత్ర, తెలుగు–ఇంగ్లీషు, ఇంగ్లీషు– తెలుగు నిఘంటువు, వేమన పద్యాలు ఆంగ్లానువాదము ఇక్కడే ముద్రించారు.

ప్రముఖ పరిశోధకుడు బంగోరె (బండి గోపాలరెడ్డి)తెలుగు భాషకు బ్రౌన్ చేసిన సేవ గురించి ఇలా అన్నాడు. “నిలువ నీడ లేకుండా పోయిన తెలుగు సరస్వతిని ఆహ్వానించి, తన బంగాళాలో సాహిత్య పర్ణశాల ఏర్పరచి, ఆ వాగ్దేవిని నిండు

సి.పి. బ్రౌన్

మానవల్లి రామకృష్ణకవి

వేటూరి ప్రభాకరశాస్త్రి

ప్రాచీనకవులు తాళపత్రాలు, బూర్జపత్రాల మీద రాశారు. కాలక్రమంలో అవి విరిగిపోవడం, క్రిమి ద్రష్టం కావడం, రాత అర్థం కాకపోవడం, లేఖనా దోషాలను తరువాత పరిశోధకులు గమనించారు. ఇక్కడ చాటు పద్య రత్నాకరంలోని ఒక పద్యం గుర్తు చేసుకోవాలి. యముడు ఒక ప్రాణి గురించి “గతాయుఃˮ అని చెబితే చిత్రగుప్తుడు ‘గ’ కారం బదులు ‘శ’ చేర్చాడట “శతాయుఃˮ అయింది. ప్రాణికి కొత్తగా జీవం వచ్చింది. బ్రౌన్ వేమన పద్యాలను పరిష్కరించే క్రమంలో, ‘ఇహం బనందె సుఖము ఇంపారలేకున్న /పరము నందు సుఖము బడయుటెట్లు/మొదలు “చావు” లేక తుదనెట్లుగల్గురా’ దీనిలో మూడవ పాదంలో ఉండాల్సింది ‘చావు’ కాదు ‘చేవ’ అని డా॥ వేటూరి ఆనందమూర్తి పరిష్కరించారు.

ముత్తైదువులాగా నడయాడేటట్లు చేయగలిగాడు బ్రౌన్’’, ప్రపంచంలోని తెలుగు ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యావేత్తలు, సాహితీ సంస్థలు అన్నీ కలిసి తెలుగుభాషకు చేసిన సేవ, బ్రౌన్ ఒక్కడే చేసిన సేవలో ఓ చిన్న భాగం కూడా కాదు”. “సి.పి.బ్రౌన్ అనునాతడు ఆంధ్ర భాషామతల్లి సేవకే జన్మించినట్లు కానవచ్చుచున్నది. అతడు వాఙ్మయాభివృద్ధికి చేసినంతటి పని ఇటీవల వారెవరూ చేయలేదని చెప్పిన అతిశయోక్తికానేరదు” అని కొమర్రాజు లక్ష్మణరావు అన్నారు. ఆంధ్ర భాషోద్ధారకులలో కలకాలం స్మరింపదగిన మహానీయుడు. మహా విద్వాంసుడు సి.పి.బ్రౌన్ అని వేటూరి ప్రభాకరశాస్త్రి అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా కడప నగరంలో చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ లాంగ్వేజెస్

(సి.పి.బి.ఆర్.సి.ఎల్) ఏర్పాటు చేశారు. నేడు ఇది ద్రావిడ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పనిచేస్తున్నది.

కాశీనాథుని కృషి

స్వాతంత్రోద్యమకాలంలో పాత్రికేయుడుగా, వ్యాపారవేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, గ్రంథాలయాల విస్తరణకు కృషి చేసిన విద్యావేత్తగా, దానశీలి, మహోన్నత వ్యక్తి దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు (అమృతాంజన్ సృష్టికర్త). 1907లో సూరత్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సభలో పాల్గొన్న తరువాత తెలుగువారికి తెలుగులో వార్తా సమాచారాలను అందించాలన్న అవసరాన్ని గుర్తించాడు. అప్పుడే విస్తరిస్తున్న దేశీయ పత్రికలపై శ్వేత ప్రభుత్వ ధోరణి కక్షపూరితంగా ఉండేది.అయినా ఆయన సెప్టెంబరు 1908లో బొంబాయిలో మొదట ఆంధ్ర సచిత్ర వారపత్రికను ప్రారంభించాడు. నాగేశ్వరరావు వ్యాసాలు, సామాజిక చేతనా దృక్పథం, సమకాలీన చరిత్రపై ఆయన అవగాహననూ ప్రతిబింబించాయి. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆంధ్రపత్రిక పేరుతోనే దినపత్రికను మద్రాసు నుంచి వెలువరించారు. 1924లో భారతి అనే సాంస్కృతిక, సాహితీ పత్రికను ప్రారంభించారు. 1926లో ఆంధ్ర గ్రంథమాల అనే పుస్తక ప్రచురణ సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ తొలి విడతలోనే 20 పుస్తకాలను ప్రచురించింది. మొత్తం దాదాపు 90 పుస్తకాలు వెలువరించింది. వాటిలో 27వ పుస్తకం తిరుమల వెంకటరంగాచార్యులు సంకలనం చేసిన 'పారిభాషిక పదకోశము'. సామాన్యులకు అందుబాటులో ఉండేలా వెల కొద్ది మొత్తంగా నిర్ణయించాడు. తెలుగు నాట గ్రంథాలయోద్యమానికి నాగేశ్వరరావు పితామహుడనవచ్చును. కాలక్రమంలో 120కు పైగా గ్రంథాలయాలు తెలుగునాట వెలిశాయి. ఉప్పు సత్యాగ్రహ సమయంలో నాగేశ్వరరావు సంవత్సరం జైలులో వున్నారు. అప్పుడు గీతపై వ్యాఖ్య రాశారు

నాగేశ్వరరావు తెలుగు భాషాభిమాని, సాహిత్యం, విజ్ఞాన శాస్త్రములపై ఆశక్తితో బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర, జీర్ణ విజయనగర చరిత్ర, తంజావూరు ఆంధ్ర నాయకుల చరిత్ర, మొదలైన పూర్వపు గ్రంథాలను, మాలపిల్ల, మహాత్మాగాంధీ ఆత్మకథ.. అలా ఎన్నో ప్రచురించారు. తెలుగు నాటక రంగానికి కూడా పలురకాల సేవలను అందించారు.

సురవరం తపస్సు

సురవరం ప్రతాపరెడ్డి 1941లో విజ్ఞానవర్ధిని పరిషత్తును స్థాపించారు. నిజాం పాలన వాస్తవాలను ప్రజలకు చేరవేయడానికి గోల్కొండ పత్రికను ప్రారంభించారు. పరిషత్తు ద్వారా మృత్యు సిద్ధాంతము, ఆంధ్ర ప్రతాప రుద్ర యశోభూషణము వంటి గ్రంథాలను ప్రచురించింది, సురవరం సాహితి వైజయంతి ట్రస్టు. తెలంగాణ వైతాళికుడు పేరుతో నడుస్తున్న ఈ ట్రస్టు తెలుగు సాహిత్యం, విద్య, సంస్కృతి, జర్నలిజం అభివృద్ధికి కృషి చేస్తున్నది. 'గొల్కొండ కవుల సంచిక' వంటి గొప్ప గ్రంథాలను వెలువరించారు.

నిడదవోలు వెంకట్రావు

కందుకూరి వీరేశలింగం

కాశీనాథుని నాగేశ్వరరావు

విజ్ఞానచంద్రికా మండలి

హైదరాబాదులో 1906లో "విజ్ఞాన చంద్రికా మండలి"ని అయిదుగురు ప్రముఖ వ్యక్తులు స్థాపించారు. దానికి కొమర్రాజు వేంకట లక్ష్మణరావు ప్రధాన సంపాదకుడు. అయ్యదేవర కాళేశ్వర్రావు ప్రజా గ్రంథాలయాల ఉద్యమకారులు. గాడిచర్ల హరి సర్వోత్తమరావు గ్రంథాలయోద్యమ పితామహుడు. నాయని వేంకట రంగారావు మునగాల జమీందార్, ఆయన ఆర్థికమద్దతు ఇచ్చారు. డా॥ ఆచంట లక్ష్మీపతి, ఆయుర్వేద పండితులు. వీరిదే విజ్ఞాన చంద్రికా మండలి. మండలి ముఖ్యలక్ష్యం పాశ్చాత్య విజ్ఞానాన్ని సాహిత్యాన్ని తెలుగులోనికి అనువదించి ప్రజలకు అందించడం. ఆధునిక విజ్ఞానాన్ని అందించడానికి తెలుగులో విజ్ఞానశాస్త్రం, చరిత్ర వంటి విషయాలలో పుస్తకాలు ప్రచురించే పనిని స్వీకరించారు. ఈ మండలి ప్రధానోద్దేశం ఇది: 'స్వరాజ్యము కొరకు ఆంధ్రదేశంలోనూ, యావత్ భారతంలోనూ కూడా గాఢవాంఛ ప్రబలియున్నది. కులమత భేదాలు లేక యుక్త వయసు వచ్చిన ప్రతీ పురుషునికి స్త్రీకి లోటు కలిగిన స్వరాజ్యమే మన గమ్యస్థానము. పంచముల అస్పృశ్యత రూపు మాపనిదే స్వరాజ్యము రానేరదు. ఆంధ్రప్రజలకు నవీన ప్రపంచంలో అత్యంతముగా వృద్ధియైన ప్రకృతిశాస్త్ర, చారిత్రక, రాజకీయ, ఆర్థిక విజ్ఞానముల నిచ్చుట ఆవశ్యకము". విజ్ఞాన చంద్రికా మండలి అందించిన మొదటి పుస్తకం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు రచన, 'అబ్రహాం లింకన్'. దీని ప్రచురణ, ప్రూఫులు దిద్దడం నుండి తొలి పలుకు రాయడం వరకు కొమర్రాజు లక్ష్మణరావు చేశారు. కొమర్రాజు 'హిందూ యుగము', 'మహమ్మదీయ యుగం', ఆచంట లక్ష్మీపతి, 'జీవశాస్త్రము', 'కలరా', 'చలిజ్వరము' వంటి పుస్తకాలు రాశారు. మంత్రిప్రగడ సాంబశివరావు, 'పదార్థ విజ్ఞానశాస్త్రము', చిలుకూరి వీరభద్రరావు 'ఆంధ్రదేశ చరిత్ర', గోవేటి జోగిరాజు 'వ్యవసాయ శాస్త్రము', వి. శ్రీనివాసరావు 'వృక్షశాస్త్రము', వేమూరి విశ్వనాథశర్మ 'రసాయనశాస్త్రము', వేలాల సుబ్బారావు 'రాణి సంయుక్త', కట్టమంచి రామలింగారెడ్డి 'భారత అర్థశాస్త్రము', దుగ్గిరాల రాఘవయ్య చౌదరి 'విజయనగర సామ్రాజ్యం', కందుకూరి వీరేశలింగం 'స్వీయచరిత్ర' ఈ సంస్థ నుంచి బాగా అమ్ముడు పోయిన గ్రంథాలు. ఈ గ్రంథాలన్నిటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు ముద్ర సుస్పష్టం. 1908లో సంస్థను మద్రాసుకు తరలించారు. మండలి నవలల పోటీ కూడా నిర్వహించింది. మండలి ఏర్పాటు తరువాత ఆంధ్రదేశంలో దాదాపు పాతిక సంస్థలు ఇదే ఉద్దేశంతో ఆవిర్భవించాయి. ఈ సంఘాలే కాక, పలువురు గ్రంథకర్తలు కూడా వారి గ్రంథాలను వారే ప్రచురించడం ఆరంభించారు.

19వ శతాబ్ది తొలి అర్ధ భాగంలో తెలుగు పత్రికలు ప్రారంభమయ్యాయి. ఆ శతాబ్దిలో వచ్చిన పత్రికల గురించి తిరుమల రామచంద్ర '19వ శతాబ్ది ఉత్తరార్ధంలో కవులు పండితులు పలువురు ఉండేవారు. అందరి వద్ద తాటాకు పుస్తకములుండేవి. అప్పట్లో ప్రతీ పండితుడు ఏదో ఒక పత్రిక నడపడం, దానిలో ఒక ప్రాచీన కావ్యం నాలుగు పుటలో, ఎనిమిది పుటలో ప్రచురించడం పరిపాటైంది, వీటిలో కొన్నింటిలో వార్తలు ఉండేవి"

అని రాసారు. తెలుగుపత్రికలన్నిటికీ స్వంత ముద్రణాలయాలు లేవు. సంపన్నులైన వారు స్వంతంగానే ముద్రణాలయాలు పెట్టి పత్రికలను ముద్రించుకునే వారు. వాటితో పాటు పురాతన గ్రంథాలను ముద్రించే వారు. పురాణం నారాయణ శాస్త్రి అనే పండితుడు తొలి ముద్రణాలయాన్ని స్థాపించాడు. ముద్దంశెట్టి పార్థసారథి శెట్టి ఆదర్శ ముద్రాక్షరశాలను, పుదూరు వంశీకులు భాస్కర ముద్రాక్షర శాలను స్థాపించారు, వారి వంశంలోని వాడైన వావిళ్ల రామస్వామిశాస్త్రులు ఆదర్శ ముద్రణాలయంలో భాగస్థుడుగా ఉండి 1854లో సరస్వతీ నిలయం అనే ముద్రణాలయాన్ని స్థాపించాడు.

వావిళ్ల వారి ప్రచురణలు

వావిళ్ల రామస్వామి శాస్త్రులు (1826–1891) సుప్రసిద్ధ తెలుగు గ్రంథ ప్రచురణ కర్త. ఎన్నో అమూల్యమైన గ్రంథాలను ప్రచురించిన సంస్కృతాంధ్ర పండితులు. భాషోద్ధారక బిరుదాంకితుడు. రామస్వామిశాస్త్రులు మరణానంతరం ఆయన కుమారుడు వేంకటేశ్వరశాస్త్రి దాన్ని వావిళ్ల ప్రెస్‌గా మార్చారు. ఇది గోరఖ్‌పూర్‌లోని గీతాప్రెస్, వారణాసి చేఖంబా ప్రెస్‌తో కలసి పనిచేసింది. ఈ రంగంలో నిపుణులచే పరిపూర్ణ ప్రూఫ్ రీడింగ్‌తో ప్రచురించాడు, వీరు సుమారు 150 సంవత్సరాలలో ప్రధానంగా సంప్రదాయ సాహిత్యం, ఇతిహాసాలు, పురాణాలు, వ్యాఖ్యానాలను ప్రచురించారు. సంస్కృత గ్రంథాన్ని తెలుగు లిపిలో ప్రచురించారు.

తెలుగు సాహిత్యం అంతరించి పోతుంది, ఆ జ్వాల సాకెట్‌లో మిణుకు మిణుకు మంటోంది. 1825లోనే తెలుగు సాహిత్య చచ్చిపోయిందని నేను గ్రహించాను. 30 సంవత్సరాలలో నేను దానికి ప్రాణం పోసుకున్నాను. (సి.పి.బ్రౌన్).

మూలం:

1. ఔచిత్యం మాగిజైన్ మార్చి 2025: తెలుగులో గ్రంథ పరిష్కరణ, ఆవశ్యకత – సమస్యలు బై డా॥ టి.ఎస్.వేంకటేష్, 2. చాటు పద్యరత్నాకరము బై దీపాల పిచ్చియ్య శాస్త్రి, 3. వేమన పద్యాలు బై ఎన్.గోపి (పారిస్ ప్రతి – 11వ పద్యం), 4. విజ్ఞాన చంద్రికామండలి కార్యనివేదనము (1913 వరకు) (12.04.1914) పేజీ నెం. 5–7, 5. సి.పి. బ్రౌన్ చరిత్ర బై ఎం.ఎస్.శాస్త్రి.

డా. కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు రాజధాని నుంచి జిల్లా కేంద్రానికి, అక్కడి నుంచి మండలాలకు, చివరిగా గ్రామాలకు నిధులు చేరడంలో జాప్యాన్ని సహజంగా చూస్తుంటాం. ఆ ఆలస్యాన్ని తగ్గించి, పాలనను ప్రజల ముంగిటకు తెచ్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన నూతన సంస్కరణే 'డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీస్' (డీడీఓ) వ్యవస్థ. రెవెన్యూ డివిజన్ల స్థాయిలో ఈ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ పాలనలో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకొచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 77 డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి డీడీఓ, డీఎల్‌పీఓ, ఏపీడీ, డ్వామా ఇతర అధికారులు సేవలందిస్తారు. డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాల ఏర్పాటుతో ప్రతి పంచాయతీ స్వయం ప్రతిపత్తి కలిగి స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలను తీరుస్తుంది.

గ్రామ స్వరాజ్యం దిశ

అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలను సమీక్షతం చేస్తూ క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఆ కోణంలోనే 'డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీస్' (డీడీఓ) వ్యవస్థను తీసుకొచ్చింది.

జిల్లాలో పరిపాలనకు కలెక్టర్, శాంతి భద్రతలకు ఎస్పీ ఉన్నట్లే... రెవెన్యూ డివిజన్ (కొన్ని మండలాల సముదాయం) స్థాయిలో పరిపాలనకు ఆర్డీవో, పోలీసులకు డీఎస్పీ ఉంటారు. కానీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి డివిజన్ స్థాయిలో ఇంతకాలం బలమైన వ్యవస్థ లేదు. 'డివిజనల్ పంచాయతీ ఆఫీసర్' (డీపీఓ) ఉన్నప్పటికీ, వారికి పరిమిత అధికారాలు, అరకొర వసతులు ఉండేవి. ఇప్పుడు ఆ లోపాన్ని సరిదిద్దుతూ, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా పూర్తి స్థాయి అధికారాలతో, మౌలిక వసతులతో డీడీఓ ఏర్పాటు చేస్తున్నారు. ఇది జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల మధ్య వారధిగా పనిచేస్తుంది. జిల్లా స్థాయి అధికారి పని భారాన్ని తగ్గించి, క్షేత్రస్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ఈ కార్యాలయాల ప్రధాన ఉద్దేశం.

విధులు, బాధ్యతలు లక్ష్యాలు

ఈ కార్యాలయాలు కేవలం పర్యవేక్షణకే పరిమితం కాకుండా, క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శుల పనితీరును డివిజన్ స్థాయిలోనే నిరంతరం సమీక్షించడం. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం నిధులు గ్రామాల్లో సక్రమంగా వినియోగమవుతున్నాయా? లేదా? అనే తనిఖీ, నిధుల మళ్లింపును అరికట్టడం, గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల వంటి సమస్యలపై వచ్చే ఫిర్యాదుల కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లనవసరం లేకుండా, డివిజన్ స్థాయిలోనే పరిష్కారం చూపడం. చిన్న, మధ్య తరహా అభివృద్ధి పనులకు సంబంధించిన పరిపాలనా పరమైన, సాంకేతిక అనుమతులను జిల్లా స్థాయి వరకు పంపకుండా డివిజన్ స్థాయిలోనే మంజూరు

గా నూతన వ్యవస్థ

చేయడం. దీనివల్ల పనుల్లో జాప్యం తగ్గుతుంది.

పంచాయతీల స్వయం ప్రతిపత్తి సాధ్యమేనా?

ఈ కార్యాలయాల ఏర్పాటు వల్ల పంచాయతీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందా? లేక బలపడుతుందా? అనే సందేహం రావడం సహజం. అయితే, ఇది పంచాయతీలను నియంత్రించడానికి కాకుండా, వాటిని 'సాధికారత' వైపు నడిపించడానికి ఉద్దేశించి నదిగా భావించవచ్చు. ఇంతకుముందు ప్రతి చిన్న అనుమతికి జిల్లా కేంద్రంలోని డీపీఓ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు డివిజన్ స్థాయిలోనే ఆమోదం లభిస్తుంది కాబట్టి, సర్పంచులు స్వతంత్రంగా, వేగంగా పనులు చేపట్టగలరు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కార్యదర్శులకు పరిపాలనా పరమైన మెళకువలు, నిబంధనలపై డీడీఓ కార్యాలయం ఒక మార్గదర్శిలా పనిచేస్తుంది. ప్రజాధనం వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీలపై ఉంటుంది. డీడీఓ కార్యాలయాలు ఆ జవాబుదారీతనాన్ని గుర్తుచేస్తాయి. కాబట్టి, ఇది పంచాయతీల విధుల్లో జోక్యం చేసుకోవడం కంటే, వాటిని బలోపేతం చేసే వ్యవస్థగా చూడాలి.

పాలనా వికేంద్రీకరణతో మేలు

నిజమైన వికేంద్రీకరణ అంటే అధికారాలను క్రింది స్థాయికి బదిలీ చేయడం. డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ఏర్పాటు వికేంద్రీకరణ స్ఫూర్తికి అద్దం పడుతుంది. గ్రామాల్లో విద్య, వైద్యం, అంగన్‌వాడీ, వ్యవసాయం వంటి వివిధ శాఖల కార్యకలాపాలను డివిజన్ స్థాయిలో సమన్వయం చేయడానికి ఈ కార్యాలయం వేదికగా మారుతుంది. అధికారం ఒకే చోట (జిల్లా కేంద్రంలో) కేంద్రీకృతమై ఉంటే అవినీతికి ఆస్కారం ఎక్కువ. వికేంద్రీకరణ వల్ల పారదర్శకత పెరుగుతుంది. అధికారులు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటారు. తాగునీటి పైపులైను పగిలిపోయినా, అంటువ్యాధులు ప్రబలినా జిల్లా యంత్రాంగం కదిలేలోపు డివిజన్ అధికారి తక్షణమే స్పందించ గలరు. దీనివల్ల ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయి.

దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఈ తరహా వ్యవస్థలు వివిధ రూపాల్లో ఉన్నాయి. బ్రిటిష్ కాలం నుండి రెవెన్యూ శాఖలో 'సబ్-కలెక్టర్' లేదా 'ఆర్డీవో' వ్యవస్థ బలంగా ఉంది. పరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో ఇది విజయవంతమైంది. ఇప్పుడు అదే నమూనాను పంచాయతీరాజ్ శాఖలోనూ అమలు చేస్తున్నారు. కేరళలో వికేంద్రీకరణ చాలా బలంగా ఉంటుంది. అక్కడ బ్లాక్ పంచాయతీలు, జిల్లా పంచాయతీల మధ్య సమన్వయం కోసం పటిష్టమైన యంత్రాంగం ఉంది. కర్ణాటకలో తాలూకా పంచాయతీలు బలంగా ఉంటాయి. అక్కడ కూడా మధ్యంతర వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 'డివిజనల్ పంచాయతీ ఆఫీసర్' పోస్టులు ఉన్నప్పటికీ, వాటికి కార్యాలయాలు, సిబ్బంది, వాహన సౌకర్యం, అధికారాలు నామమాత్రంగా ఉండేవి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, 'కార్యాచరణ కేంద్రాలు'గా మారుస్తోంది.

22 ఏళ్ల తర్వాత పదోన్నతులు

గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలలో పని చేస్తున్న వారికి పదోన్నతులకు సంబంధించి అనేక సమస్యలు ఉండేవి. గ్రూప్-1 ద్వారా ఎంపీడీఓలుగా నియమితులైన వారికి కూడా 22 ఏళ్ల వరకు పదోన్నతులు లేవు. సీనియార్టీ సమస్యల కారణంగా పదోన్నతులు లేకుండా ఇబ్బందులు పడేవారు. వీటిని పరిష్కరించి సుమారు 10 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించారు. జిల్లా పరిషత్ విభాగాన్ని, జిల్లా పంచాయతీ విభాగాన్ని ఏకీకృతం చేశారు. అలాగే డీపీఓ స్థాయి అధికారిని డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించారు.

పంచాయతీ సెక్రెటరీ పేరు మార్పు

గ్రామ స్థాయిలో 7,244 క్లస్టర్‌లను రద్దు చేసి 13,350 గ్రామ పంచాయ తీలను స్వయం పాలన సంస్థలుగా మార్చి, ప్రతి పంచాయతీకి సెక్రెటరీని నియమించారు. 10 వేలు జనాభా దాటిన గ్రామ పంచాయతీలకు ఒక గెజిటెడ్ ఆఫీసర్‌ను పంచాయతీ అభివృద్ధి అధికారిగా నియమించారు. ప్రస్తుతం ఉన్న 5 గ్రేడ్ల పంచాయతీ సెక్రెటరీలను మూడు గ్రేడ్‌లుగా చేస్తూ పంచాయతీ సెక్రెటరీ పేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటీ వింగ్‌ను ఏర్పాటు చేశారు.

డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ఏర్పాటు అనేది కేవలం ఒక కొత్త భవనం లేదా కొత్త అధికారి నియామకం మాత్రమే కాదు. ఇది గ్రామ స్వరాజ్య స్థాపనలో ఒక కీలక మలుపు. జిల్లా కలెక్టరేట్‌లోని ఫైళ్లు గ్రామాలకు కదిలి రావడానికి పట్టే సమయాన్ని ఇది సగానికి తగ్గిస్తుంది. సర్పంచులు తమ సమస్యల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించే అవస్థను తప్పిస్తుంది. ఈ వ్యవస్థ విజయవంతం కావాలంటే, ఈ కార్యాలయాలకు సరిపడా సిబ్బందిని కేటాయించడం, రాజకీయ జోక్యం లేకుండా అధికారులు నిష్పక్షపాతంగా పనిచేసేలా చూడటం అత్యంత అవసరం. ఇది సక్రమంగా అమలైతే, గాంధీజీ కలలు కన్నట్లుగా.. అధికారం ఢిల్లీ లేదా అమరావతిలో కాకుండా, నిజంగా గ్రామీణ ప్రజల చెంతనే ఉంటుంది.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

హైదరాబాద్ ఇక బృహత్ నగరం

తెలంగాణ రాజధాని హైదరాబాద్ బృహత్ నగరంగా మారనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు, ప్రక్రియలు, అధికారిక నిర్ణయాలు, ఆర్డినెన్సులు కూడా పూర్తయ్యాయి. దీంతో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఇప్పటిదాకా కొనసాగుతున్న హైదరాబాద్ పట్టణ పరిపాలన బృహత్ నగరంగా పరిణామం చెందనుంది రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తం ప్రక్రియను కేవలం వారం రోజుల్లోనే పూర్తి చేసింది. వాస్తవానికి ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి కనీసం ఆరు నెలలు పడుతుందని రాజకీయ వర్గాలే కాకుండా, అధికార వర్గాలు కూడా అంచనా వేశాయి. కానీ, ఈ పరిణామం అందరిలోనూ ఆశ్చర్యాన్ని నింపింది. ముఖ్యంగా నగర శివారులో ఇప్పుడున్న మున్సిపాలిటీల అధికారులు గుక్క తిప్పుకునేలోపే జీహెచ్ఎంసీలో మొత్తం 27 మున్సిపాలిటీలను విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేసేసింది.

ఈ విలీన ప్రక్రియ కోసం ప్రభుత్వం చట్టపరంగా కీలక మార్పులు చేసింది. ఇందుకోసం మంత్రివర్గంలో డ్రాఫ్ట్ ఆర్డినెన్స్‌కు ఆమోదం తీసుకోగా, వాటికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో వరుసగా మూడు ఆర్డినెన్స్‌లను ప్రభుత్వం జారీ చేసింది. తొలుత జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 పరిధిలో ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను ఆ చట్టం నుంచి తొలగిస్తూ ఆర్డినెన్స్ ఇచ్చింది. వెనువెంటనే ఈ 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని 'సిటీ' నిర్వచనం కిందకు మారుస్తూ మరో ఆర్డినెన్స్ జారీ చేసింది.

దీంతో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పరిధిలో ఉన్న ఈ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ప్రాంతాలన్నీ ఇకపై ఏకీకృత పాలన కిందకు రానున్నాయి.

హైదరాబాద్ ఆనుకొని ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయ్యాయి. ఈ నెల 2వ తేదీ నుంచే ఇవన్నీ జీహెచ్ఎంసీలో విలీనమైనట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో, హైదరాబాద్ మహానగర సరిహద్దులు ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించాయి. జీహెచ్ఎంసీ విస్తరణను నవంబర్ 25వ తేదీన మంత్రివర్గం ఆమోదించింది. డిసెంబర్ 1వ తేదీన జీహెచ్ఎంసీ చట్టం, తెలంగాణ పురపాలక చట్టాల సవరణకు గవర్నర్ ఆమోదముద్ర వేశారు. దీంతో, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పుర పాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వెనువెంటనే నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ విలీనంతో ఏర్పడిన విస్తృత ప్రాంతాన్ని 'సిటీ ఆఫ్ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్' (టీసీయూఆర్)గా పేర్కొంటూ రామకృష్ణారావు జీవో విడుదల చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ చట్టం-1955కు సవరణలు చేసింది. డిసెంబర్ 2వ తేదీ నుంచే 27 పట్టణ స్థానిక సంస్థలు జీహెచ్ఎంసీలో విలీనమైనట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం డిసెంబరు 2 నుంచి ఈ మొత్తం ప్రాంతం అధికారికంగా 'సిటీ ఆఫ్ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్'గా పిలుస్తారు. ఈ మేరకు అసాధారణ గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రచురించాల్సిందిగా ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. మున్సిపల్ శాఖ, లా డిపార్ట్‌మెంట్, ఆయా జిల్లాల కలెక్టర్లకు ఈ ఉత్తర్వుల ప్రతులను పంపించారు.

విలీనమైన మున్సిపాలిటీల జాబితా

1. పెద్ద అంబర్‌పేట్, 2. జల్‌పల్లి, 3. శంషాబాద్, 4. తుర్కయంజాల్, 5. మణికొండ, 6. నార్సింగి, 7. ఆదిభట్ల, 8. మేడ్చల్, 9. నాగారం, 10. దమ్మాయిగూడ, 11. పోచారం, 12. ఘట్‌కేసర్, 13. గుండ్ల పోచంపల్లి, 14. తూంకుంట, 15. తుక్కుగూడ, 16. కొంపల్లి, 17. దుండిగల్, 18. బొల్లారం, 19. తెల్లాపూర్, 20. అమీన్‌పూర్, 21. బడంగ్‌పేట్, 22. బండ్లగూడ జాగీర్, 23. మీర్‌పేట, 24. బోడుప్పల్, 25. నిజాంపేట్, 26. ఫిర్జాదిగూడ, 27. జవహర్‌నగర్.

ఈ విలీనంతో సదరు మున్సిపల్ కార్యాలయాలు ఇక జీహెచ్ఎంసీ నర్మిల్ కార్యాలయాలుగా రూపాంతరం చెందుతాయి. అక్కడి మున్సిపల్ కమిషనర్లు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లుగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వారి కార్యాలయాలు జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చాయి. ఆ మున్సిపాలిటీలు

సర్కిళ్లుగా మారి దగ్గర్లోని సంబంధిత జోన్ల పరిధిలోకి వచ్చేశాయి.

మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ విస్తరణపై నోటిఫికేషన్ వెలువడిన వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ కూడా విలీన ప్రక్రియకు సంబంధించిన ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డును ఆనుకొని ఉన్న రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 27 పట్టణ స్థానిక సంస్థల రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయా స్థానిక సంస్థల పర్యవేక్షణ బాధ్యతలను సమీపంలో ఉన్న జోనల్ కమిషనర్లకు అప్పగించారు. అంతే కాకుండా 27 స్థానిక సంస్థల అకౌంట్లను తక్షణమే నిలుపుదల చేస్తూ ఆయా నిధులను జీహెచ్ఎంసీ అకౌంట్‌కు బదలాయించాలని ఆదేశించారు. అలాగే 9 ప్రొఫార్మాలు సిద్ధం చేశారు. ఉద్యోగులు, స్థిర, చరాస్తులు, పెట్టుబడులు, పన్నులు, జరుగుతున్న పనులు, వాటి చెల్లింపులు, గడిచిన మూడేళ్లలో భవనాలు, లేఔట్లకు ఇచ్చిన అనుమతుల వివరాలను ఆయా ప్రొఫార్మాల్లో పూర్తి చేసి సమర్పించాలని కర్ణన్ ఆదేశించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల ప్రకారం పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ రికార్డులను సర్కిల్ 3లోని డిప్యూటీ కమిషనర్ స్వాధీనం చేసుకోనుండగా, ఆ బాధ్యతలను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పర్యవేక్షించనున్నారు. జల్‌పల్లి మున్సిపల్ రికార్డులను సర్కిల్ 8లోని డిప్యూటీ కమిషనర్ స్వాధీనం చేసుకోనుండగా, చార్మినార్ జోనల్ కమిషనర్ పర్యవేక్షిస్తారు. అలాగే శంషాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన రికార్డులను సర్కిల్ 11లోని డిప్యూటీ కమిషనర్ స్వాధీనం చేసు కోనుండగా, చార్మినార్ జోనల్ కమిషనర్‌కు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలతో పాటు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ రికార్డుల పర్యవేక్షణ బాధ్యతలను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్లకు అప్పగించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ, బడంగ్‌పేట కార్పొరేషన్ రికార్డుల పర్యవేక్షణ బాధ్యతలను చార్మినార్ జోనల్ కమిషనర్‌కు అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

తుక్కుగూడ, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలతో పాటు మీర్‌పేట, పీర్జాదిగూడ కార్పొరేషన్ల రికార్డుల పర్యవేక్షణ బాధ్యతలను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌కు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, కొంపల్లి, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలతో పాటు నిజాంపేట కార్పొరేషన్ రికార్డుల బాధ్యతలను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు అప్పగించారు. నాగారం, తూంకుంట మున్సిపాలిటీలతో పాటు బోడుప్పల్ కార్పొరేషన్ల పర్యవేక్షణ బాధ్యతలను సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు అప్పగిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కంటోన్మెంట్ మినహా 1,942 చ.కి.మీ.ల విస్తీర్ణం

ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి దాదాపు 650 చదరపు కిలోమీటర్లుగా ఉంది. ఓఆర్ఆర్ పరిధిలో మొత్తం 1,982.9 చదరపు కిలోమీటర్ల మేర ఉండగా, ఇందులో 40.17 చదరపు కిలో మీటర్లు కంటోన్మెంట్ పరిధిలో ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉండటంతో ఇక్కడ ప్రత్యేకంగా బోర్డు ఉంది. ఈ పరిధి మినహా మిగతా మొత్తం టీసీయూఆర్ పరిధిలోకి రానున్నది. ఇక విలీనం తర్వాత గ్రేటర్ పరిధి 1,942.73 చదరపు కిలోమీటర్లుగా మారింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 98,74,600 మంది ఓటర్లు ఉండగా మొత్తం జనాభా 1,45,15,662గా ఉంది. అలాగే విలీనం కానున్న స్థానిక సంస్థలలో మొత్తం 12,72,094 మంది ఓటర్లు ఉండగా, మొత్తం జనాభా 20,16,978 మంది ఉన్నారు. విలీనం తరువాత సిటీ ఆఫ్ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ మొత్తం జనాభా 1.65 కోట్లకు చేరింది.

వైఎస్ బాటలో రేవంత్..
300కు పెరిగిన వార్డులు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన విధానంలో తెలంగాణ ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. నగర శివారులోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన ప్రభుత్వం వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ జీవో జారీ చేసింది. అయితే 2026లో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక రాజకీయ వ్యూహానికి తెరలేపినట్లు కనిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అనుసరించిన పద్ధతిలోనే జీహెచ్ఎంసీ స్వరూపాన్ని పూర్తిగా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

దశాబ్దాలుగా హైదరాబాద్ నగర పాలక సంస్థలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగానే ఉంది. 2002లో జరిగిన అప్పటి ఎంసీహెచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానానికే పరిమితమైంది. అయితే, 2007లో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. అప్పటి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌లో చుట్టుపక్కల ఉన్న 12 మున్సిపాలిటీలను విలీనం చేసి ఏకంగా 150 వార్డులతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని ఏర్పాటు చేశారు. ఈ విస్తరణతో అప్పటి వరకు బలంగా ఉన్న టీడీపీ, ఎంఐఎంలు బలహీన పడ్డాయి. ఈ వ్యూహం ఫలితంగా 2009 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 52 సీట్లు గెలుచుకుని మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఇది జీహెచ్ఎంసీ చరిత్రలోనే కాంగ్రెస్‌కు అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది.

ఆ తర్వాత జరిగిన రెండు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైంది. 2016, 2020 ఎన్నికల్లో కేవలం రెండు సీట్లు మాత్రమే గెలుచుకుని పార్టీ బలహీనపడింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు వైఎస్సార్ 2007 ఫార్ములాను మళ్లీ అమలు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఆ క్రమంలోనే ప్రస్తుతం ఉన్న 150 వార్డులను ఏకంగా 300 వార్డులకు పెంచారు. నగర పరిధిలో ప్రస్తుతం బలంగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీ కంచుకోటలను బద్దలు కొట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించనుంది. ఇది ప్రస్తుత అతిపెద్ద కార్పొరేషన్ లైన ఢిల్లీ 250 వార్డులు, ముంబై-227 వార్డులు కంటే కూడా విస్తీర్ణం, వార్డుల సంఖ్యలో పెద్దదిగా మారుతుంది. ఈ విస్తరణ ద్వారా రాబోయే 2026 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును పెంచుకోవడమే కాకుండా కొత్తగా విలీనం అయ్యే ప్రాంతాల మద్దతుతో మేయర్ పీఠాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

ఇటీవల సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అక్రమ చొరబాట్లను ప్రోత్సహించేవారికి చెంపపెట్టులా తగిలాయి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి ఎర్ర తివాచీ పరచి స్వాగతం పలకాలా?..అసాధారణ రక్షణలు కల్పించాలా? అని ఆగ్రహం వ్యక్తంచేసింది ధర్మాసనం. ఇప్పటికే ఇక్కడ తిష్టవేసినవారిని ఎందుకు బయటకు పంపించకూడదు? అని ప్రశ్నించింది. దేశంలో ఉండడానికి చట్టపరమైన అనుమతి లేనివారంతా చొరబాటుదారులే నని తేల్చిచెప్పింది. మన సొంత పౌరులు పేదరికంలో మగ్గిపోతున్నారని, పరాయి వ్యక్తులను భరించలేమని పరోక్షంగా స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది మన దేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న రొహింగ్యాల గురించే.

రొహింగ్యాల ఎర్ర తివాచీ

మానవ హక్కుల కార్యకర్త రీటా మన్‌చందా దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం డిసెంబర్ 1వ తేదీన విచారణ చేపట్టింది. ఈ ఏడాది మే నెలలో ఢిల్లీలో కొందరు రొహింగ్యాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, తర్వాత వారి జాడ తెలియడం లేదని పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. బాధితుల ఆచూకీ బయటపెట్టేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. ఒకవేళ రొహింగ్యాలను వెనక్కి పంపించాలనుకుంటే చట్టప్రకారం నడుచుకోవాలని 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వును వారు ప్రస్తావించారు. దీనిపై ధర్మాసనం స్పందించింది

చొరబాటుదార్లు సరిహద్దును దాటేసి మన దేశంలోకి యథేచ్ఛగా ప్రవేశిస్తున్నారని ధర్మాసనం గుర్తు చేసింది. సొరంగం తవ్వుకొని, కంచెను ఛేదించి అక్రమంగా అడుగుపెడుతున్నారు. భారతదేశంలోకి వచ్చారు కాబట్టి వారిని ఇక్కడి పౌరులుగా గుర్తించాలని, స్థానిక చట్టాలను వర్తింపజేయాలని కొందరు వాదిస్తున్నారు. ఆహారం, నివాసం, విద్య వంటి వసతులు కల్పించాలని అంటున్నారు. నిజంగా చొరబాటుదార్లకు రెడ్‌కార్పెట్ స్వాగతం పలకాలా? వారికి అన్ని రకాల వసతులు కల్పించాలా? ఇదెక్కడి చోద్యం? అని ప్రశ్నించింది.

చొరబాటుదార్లను పక్కనపెట్టి మన దేశంలో పేదల బతుకులను బాగు చేయడంపై దృష్టి పెడితే బాగుంటుందని సూచించింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ దాఖలు చేసే అర్హత రీటా మన్‌చందాకు లేదని, పోలీసుల అదుపులో ఉన్న రొహింగ్యాలెవరూ కోర్టును ఆశ్రయించలేదని పేర్కొన్నారు.

రొహింగ్యాలకు సంబంధించి వచ్చిన పిటిషన్లను 3 భాగాలుగా విభజించి ఆ తర్వాత విచారణ చేపడతామని వెల్లడించింది. ఈ విషయంలో స్పష్టత వస్తే తదుపరి చర్యలు చేపట్టవచ్చని సూచించింది. రొహింగ్యాలను శరణార్థులుగా గుర్తిస్తే వారికి ఎలాంటి రక్షణలు, ప్రయోజనాలు, హక్కులు కల్పించాలన్నది పరిగణనలోకి తీసుకోవచ్చని తెలియజేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

భారత్‌లో ఉన్న రొహింగ్యా శరణార్థులు విదేశీయులని తేలితే భారత చట్టం ప్రకారం తిరిగి పంపించాలని పేర్కొంది. ఒకవేళ అక్రమ వలసదారులే అయితే వారిని వెనక్కి పంపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని వివరించింది. యూఎన్‌హెచ్‌సీఆర్ జారీ చేసిన ఐడీ కార్డులు కూడా వాళ్లకి ఏ విధంగా కూడా సహాయ పడకపోవచ్చని చెప్పింది. మరోవైపు దేశంలో 12 రాష్ట్రాల్లో రొహింగ్యాలు ఉన్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వివరించాయి. ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, తమిళనాడుతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో రొహింగ్యాలు ఉంటున్నట్లు పేర్కొన్నాయి. కానీ ఏ రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదు.

మనకేల ఈ తలనొప్పి?

రొహింగ్యాల తలనొప్పి భారత్‌కి 2012 నుంచి మొదలైంది. వాస్తవానికి ఇది భారతదేశానికి ఎలాంటి సంబంధం లేని సమస్య. మన దేశంతో రొహింగ్యాలకు ఎలాంటి సంబంధం లేదు. బాంగ్లాదేశ్, మయన్మార్‌ల మధ్య నలుగుతున్న సమస్య ఇది. ప్రపంచంలో నేడు ఇస్లాం రెండవ పెద్ద మతం. ప్రపంచంలోని 193 దేశాలలో ముస్లిం మెజారిటీ దేశాలు 50 దాకా ఉన్నాయి. ఎవరికీ లేని బాధ ఒక్క భారత్‌కే ఎందుకు? రొహింగ్యాల పోషణ రక్షణ భారాన్ని భుజాల కెత్తుకోవాల్సిన బాధ్యత భారత్‌కే ఎందుకు?

ప్రపంచంలో మలేసియా, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి సంపన్న ముస్లిం దేశాలున్నాయి. అలాంటప్పుడు రొహింగ్యా ముస్లింలకు ఈ సంపన్న దేశాలలో ఎందుకు ఆశ్రయం లభించడంలేదు? దీన్ని బట్టి రొహింగ్యాలు ఎంత ప్రమాదకారులో అర్థం చేసుకోవచ్చు. మానవతా వాదుల ముసుగులోని కొన్ని సంస్థలు రొహింగ్యాల మీద ఎక్కడ లేని ప్రేమను చూపిస్తూ భారత్ వీరికి ఆశ్రయం కల్పించాలని వాదిస్తున్నాయి. నిజంగా రొహింగ్యా ముస్లింలపై శ్రద్ధ ఉన్నట్టయితే వారికి సంపన్న ముస్లిం దేశాల్లో వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలి.

రొహింగ్యాల సమస్య ఏంటి?

బ్రిటిష్ వారి కాలంలో మయన్మార్(బర్మా) పాలనాపరంగా భారత్‌లో కలిసి ఉండేది. ప్రస్తుత బాంగ్లాదేశ్ (తూర్పు బెంగాల్) ప్రాంతానికి చెందిన బెంగాలీ మాట్లాడే ముస్లింలు బర్మాలోని రఖైన్ ప్రాంతంలో పనుల కోసం వలసపోయారు. వీరినే రొహింగ్యా ముస్లింలుని పిలస్తారు. వారి ఉన్మాద, విద్రోహ వైఖరికారణంగా మొదటి నుంచీ వీరిని మయన్మార్‌వాసులు అనుమానంగానే చూశారు. భారత దేశ విభజన సమయంలో రొహింగ్యాలు తమను తూర్పుపాకిస్తాన్‌లో కలపాలని డిమాండ్ చేశారు. రొహింగ్యాల కోరిక ఫలించకపోగా. మయన్మార్ వీరిని తమ పౌరులుగానే గుర్తించలేదు. వారు బాంగ్లాదేశ్ నుండి అక్రమంగా వచ్చిన వలసదారులని ఆ దేశం చెబుతుంది. అయితే క్రమంగా రొహింగ్యాలు బర్మాకు సమస్యగా మారిపోయారు. తమ ప్రాంతానికి స్వయంప్రతిపత్తి కల్పించాలని ఆందోళనలు చేపట్టారు. అక్కడ బౌద్దుల మీద దాడులు, అత్యాచారాలకు పాల్పడ్డారు. దీంతో మయన్మార్ బౌద్ధులు వీరిపై తిరగబడ్డారు. అక్కడి సైన్యం కూడ కఠినంగా వ్యవహరించడంతో రొహింగ్యాలు

పరవాలా?

మయన్మార్ నుంచి వలస పోవడం ప్రారంభించారు. పొరుగు ఉన్న థాయిలాండ్, మలేసియాలు వారిని తమ దేశంలోకి రానివ్వలేదు. దీంతో దాదాపు 7 లక్షల మందికి పైగా రొహింగ్యాలు బాంగ్లాదేశ్‌లోకి పారిపోయారు. కానీ బాంగ్లాదేశ్ రొహింగ్యాల ప్రవేశాన్ని పరిమితం చేయడంతో వారి దృష్టి భారత్ మీద పడింది. పశ్చిమ బెంగాల్-బాంగ్లాదేశ్ సరిహద్దుల గుండా అక్రమంగా మన దేశంలోకి ప్రవేశించడం మొదలైంది.

కశ్మీర్ నుంచి హైదరాబాద్ దాకా..

భారత్‌లో దాదాపు 40,000 మంది రోహింగ్యాలు ఉండొచ్చని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ చొరబాటుదారుల సంఖ్య లక్షల్లోనే ఉంటుందని అంచనా. వివిధ మార్గాల్లో మన దేశంలోకి ప్రవేశించిన వీరంతా వివిధ రాష్ట్రాలు, నగరాల్లోకి వేగంగా విస్తరించారు. విచిత్రంగా హైదరాబాద్ పాతబస్తీ రొహింగ్యాలకు స్థావరంగా మారిపోయింది. బాలాపూర్, చాంద్రాయణగుట్ట, కాలాపత్తర్, ఫలక్‌నుమా, బార్కాస్, షాహిన్ నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమంగా స్థిరపడ్డారు. పాతబస్తీలో 1200 రొహింగ్యా కుటుంబాలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కానీ వీరి సంఖ్య వేలలోనే ఉంటుంది. సరిహద్దు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, అస్సాం మీదుగా రైలు లేదా బస్సుల్లో ప్రయాణించి ఇక్కడికి వచ్చేశారు. వీరిలో చాలా మంది స్థానికుల్లో కలిసిపోయారు. పైగా రేషన్ కార్డులు, ఆధార్, పాన్ కార్డులు కూడా సంపాదించారు. వీటి ద్వారా పాస్‌పోర్టులు కూడా పొందుతున్నారు. ఎంఐఎం ఓటు బ్యాంకు రాజకీయాలకు తోడు స్థానికంగా రొహింగ్యాలకు అండగా నిలిచే సంస్థలు కూడా ఉన్నాయి. రొహింగ్యాలు ఓటర్ల జాబితాలో చేరడం ద్వారా ఎన్నికలను కూడా ప్రభావితం చేస్తున్నారని బయట పడింది. ఇటీవల బిహార్, పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్‌లో రొహింగ్యాల ఓట్లను ఏరివేశారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇలాంటి ఓట్లను గుర్తించారు. స్థానికంగా నేరాల్లో కూడా రొహింగ్యాల ప్రమేయం బయట పడుతోంది. కాగా రొహింగ్యాల్లో అరాచక శక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, ఉగ్రవాదులకు స్లీపర్స్ సెల్స్‌గా కూడా పని చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

శరణార్థులు కాదు చొరబాటుదారులు

దేశంలో అక్రమంగా చొరబడిన వారికి శరణార్థ లకు ఉండే హక్కులు వర్తించవు. రొహింగ్యాలు శరణార్థులు కాదు. కాబట్టి శరణార్థులకు ఉండే హక్కులు వారికి వర్తించవు. శరణార్థుల స్థితిగతులపై 1951నాటి అంతర్జాతీయ తీర్మానంపై భారత్ సంతకం చేయలేదు. శరణార్థుల పట్ల అనుసరించాల్సిన విధివిధానాలపై 1967లో కుదిరిన 'ప్రొటోకాల్'నూ మన దేశం ఆమోదించలేదు. రొహింగ్యాలవల్ల దేశ భద్రత తీవ్ర ప్రమాదంలో పడుతుందనేందుకు అనేక ఆధారాలున్నాయి. భారతీయ భద్రతా సంస్థలు ఆ మేరకు పూర్తి సాక్ష్యాలు సేకరించాయి. పాకిస్థానీ ఉగ్రసంస్థలతో ప్రత్యక్ష సంబంధాలున్న కొందరు రొహింగ్యాలు సరిహద్దుల ఆవలనుంచి అందుతున్న సంకేతాల ప్రకారమే జమ్ము, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు తరలివెళ్లినట్లు భారతీయ భద్రతా విభాగాలవద్ద సమాచారం ఉంది. ఇలాంటివారివల్ల దేశ అంతర్గత భద్రత పెను ప్రమాదంలో పడుతోంది.

ఈ సోకాల్డ్ మానవతావాదులకు భారత పౌరుల సంక్షేమం కన్నా రొహింగ్యాల బాగోగులే ముఖ్యం. ఉగ్రవాదులతో సంబంధాలున్న రొహింగ్యాలు భారత్‌లో అక్రమంగా స్థిరపడితే జాతి భద్రతకు తూట్లు పడతాయి. వీళ్లకు దేశం పట్టదు, జాతి సంక్షేమం గిట్టదు. అసలైన దేశ పౌరుల సంక్షేమం సంక్షోభంలో పడుతుంది

రాజ్యాంగం ఏం చెబుతోంది

రాజ్యాంగంలోని 14వ అధికరణ, చట్టం ముందు అందరూ సమానులేనని చెబుతోంది. ప్రాణ రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ గురించి 21వ అధికరణం ప్రస్తావిస్తోంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతోపాటు దేశంలో ఏ ప్రాంతానికైనా నిరభ్యంతరంగా వెళ్లేందుకు, నివాసం ఉండేందుకు, స్థిరపడేందుకు రాజ్యాంగంలోని

దేశంలో అక్రమంగా చొరబడిన వారికి శరణార్థ లకు ఉండే హక్కులు వర్తించవు. రోహింగ్యాలు శరణార్థులు కాదు. కాబట్టి శరణార్థులకు ఉండే హక్కులు వారికి వర్తించవు. శరణార్థుల స్థితిగతులపై 1951 నాటి అంతర్జాతీయ తీర్మానంపై భారత్ సంతకం చేయలేదు.

19వ అధికరణ వీలు కల్పిస్తోంది. అయితే సరిహద్దులు దాటుకుని దేశంలోకి చొరబడిన అక్రమ వలసదారులందరికీ- భారత పౌరులకు వర్తింపజేసే హక్కులు ఉండాలనడం అసమంజసం. అక్రమంగా దేశంలోకి చొచ్చుకు వచ్చిన వారంతా తమకు ఆ హక్కులు వర్తింపజేయాలని వాదించడం అర్థ రహితం. మన రాజ్యాంగం ప్రవచించిన ప్రాథమిక హక్కులు చాలావరకు భారత పౌరులకే వర్తిస్తాయి.

1946 విదేశీయుల చట్టంలోని సెక్షన్ 3 కేంద్ర ప్రభుత్వానికి విదేశీ పౌరులను "గుర్తించడానికి, నిర్బంధించడానికి, బహిష్కరించడానికి" అనుమతిస్తుంది, అయితే 1920 పాస్‌పోర్ట్ చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం , అక్రమ విదేశీయులను బలవంతంగా తొలగించే అధికారం ఉంది. ఇంకా, శరణార్థుల స్థితి, వారి రిజిస్ట్రేషన్‌ను నిర్ణయించే సమయంలో కూడా వారిని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి అధికారులకు విస్తృతమైన అధికారాలు ఉన్నాయి. చివరగా, 2019 పౌరసత్వ సవరణ చట్టం ఆఫ్ఘనిస్తాన్, బాంగ్లాదేశ్, పాకిస్తాన్‌లలో హింసించబడిన హిందూ, సిక్కు, క్రైస్తవ, పార్సీ, జైన, బౌద్ధ 'వలసదారులను' మాత్రమే రక్షిస్తుంది. శరణార్థులు, అక్రమ వలసదారులు, పౌరులు కాని వారిని రక్షించడానికి రాజ్యాంగ రక్షణలు, అంతర్జాతీయ చట్ట సూత్రాలను తరచుగా ఉపయోగించే న్యాయ వ్యవస్థకు ఈ చట్టాలు పెద్దగా సహాయపడలేదు.

దేశ పౌరులను కాపాడుకోవడం భారత ప్రభుత్వ ప్రాథమిక విధి. పౌరుల రక్షణకు విఘాతం కలించే ఏ విధానమైనా అహేతుకమైనదే! కాబట్టి పౌర భద్రతకు తొలి ప్రాధాన్యమిచ్చి- పరిస్థితి పూర్తిగా చేతులు దాటిపోకముందే రొహింగ్యాలను ప్రభుత్వం వెనక్కి తిప్పి పంపాలి.



క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

భారతదేశ స్వాతంత్ర్య పోరాటమనేసరికి మన ఆలోచనలు, అభిప్రాయాలు 1947లో బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడడంతోనే ఆగిపోతుంటాయి. అయితే, మరో అమానుష వలసవాద శక్తి భారతదేశంలోని మరికొన్ని ప్రాంతాలను తన ఉక్కు పాదాల కింద అణచివేసిందనే విషయాన్ని చరిత్ర విస్మరించలేదు.

స్వయంసేవకుల త్యాగఫలం.. గోవాకు స్వాతంత్ర్యం..!

భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న తర్వాత కూడా పోర్చుగల్ ఈ దేశంలోని గోవా, డయ్యూ, డామన్ ప్రాంతాలను తన గుప్పిట్లో బంధించే ప్రయత్నాన్ని కొనసాగించింది. పోర్చుగీస్ వారు బ్రిటిష్ పాలకుల కంటే కిరాతకులు. తమకు ఎక్కడ ఎటువంటి ప్రతిఘటన ఎదురైనా, తమను ఎవరు విమర్శించినా వాటిని తీవ్రంగా పరగణించి, అత్యంత దారుణంగా, అమానుషంగా అణచి వేసేవారు. తమ చర్యలు, కార్యకలాపాలకు అంతర్జాతీయంగా విమర్శలు ఎదురవుతున్నా పోర్చుగీస్ పాలకులు పట్టించుకునేవారు కాదు. ఆ చీకటి రాజ్యంలో కూడా కొందరు సాహసోపేత దేశభక్తులు ఈ అణచివేతలను, దమననీతిని తీవ్రంగా వ్యతిరేకించారు.

ఇటువంటి దేశభక్తుల వరుసలో గోవాకు చెందిన విశ్వనాథ్ నారాయణ్ లావాండే ముందుండేవారు. ఆయనలోని జాతీయవాద విలువలు, ఆదర్శాలకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్), జనసంఘ్ వంటి జాతీయవాద సంస్థల మద్దతు పుష్కలంగా లభించింది. లావాండేతో పాటు ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్ సంస్థల నాయకులు ఎంతో నిర్ణయాత్మంగా వ్యవహరించి, తిరుగులేని పోరాట స్ఫూర్తితో పోర్చుగల్ పాలకులను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. సుమారు 1961 వరకు కొనసాగిన భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి లావాండేతో సహా వందలాది మంది దేశభక్తుల బలిదానాలు ఒక ప్రబల సాక్ష్యంగా నిలిచాయి. 1955లో గోవా రాజధాని పనాజీలోని సచివాలయంలో మొట్టమొదటగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన వ్యక్తి ఒక స్వయంసేవకుడు. ఆయన గోవా విముక్తి పొందిన తర్వాత కూడా, అంటే 1961 తర్వాత కూడా పోర్చుగల్ జైలులో మగ్గారు.

జాతీయవాదుల పోరాటం

1955లో గోవా, డయ్యూ, డామన్‌ల విముక్తి కోసం ప్రదర్శనలు, ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన అఖిల పక్ష జాతీయ పోరాటసమితికి నాయకత్వం వహించిన ఆర్.ఎస్.ఎస్ ఈ క్రమంలో ఎంతోమంది తమ కార్యకర్తలను పోగొట్టుకొంది. పోర్చుగల్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు, ఉద్యమాలు జరిపిన సత్యాగ్రహులు అనేక మంది పోలీస్ కాల్పులకు ప్రాణాలు కోల్పోగా,మరి కొందరు వికలాంగులయ్యారు. ఇంకొందరు పోర్చుగీస్ జైళ్లలో మగ్గిపోయారు. ఆ పాలకుల దారుణాలకు బలయిన వారిలో ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్ సీనియర్ నాయకుడు జగన్నాథరావు జోషీ కూడా ఉన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన రాజభావ్ మహంకాల్ గోవా సరిహద్దులో శాంతియుతంగా సత్యాగ్రహాన్ని నిర్వహిస్తుండగా పోర్చుగీస్ పోలీసులు కాల్పులు జరపడంతో ఒక తూటా ఆయన కంటిలోంచి దూసుకుపోయింది. అయినప్పటికీ, ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ, సాటి సత్యాగ్రహులను ఉత్తేజపరుస్తుండడం చూసి పోలీసులు ఆయన మీద తూటాల వర్షం కురిపించారు. జలియన్‌వాలాబాగ్ కన్నా అన్యాయంగా జరిగిన ఆ కాల్పుల్లో రక్తపుటేరులు పారాయి.

వాస్కోడిగామా కాలికట్‌లో అడుగుపెట్టిన తర్వాత 12 ఏళ్లకు, అంటే 1510లో పోర్చుగీస్ పాలకులు గోవాను ఆక్రమించుకున్నారు. బ్రిటిష్ పాలకులైతే రాజకీయ చర్చలకు, ఒత్తిళ్లకు లొంగేవారు. పోర్చుగీస్ పాలకుల్లో మాత్రం అటువంటి దౌత్యపరమైన అంశాలకు అవకాశం ఉండేది కాదు. ఎటువంటి కనికరం లేకుండా దారుణంగా చంపడం, బలవంతంగా మత మార్పిళ్లకు పాల్పడడం, అమానుషంగా అణచివేయడం చేసేవారు. 1947లో బ్రిటిష్ వారు భారత దేశాన్ని వదిలివెళ్లిన తర్వాత కూడా పోర్చుగీస్ పాలకులు నాటో దేశాల మద్దతుతో గోవా, డయ్యూ, డామన్ ప్రాంతాలను తమ గుప్పిట్లో ఉంచుకున్నారు. అప్పట్లో జవాహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం పోర్చుగీస్ పాలకుల పట్ల పూర్తిగా మెతక వైఖరిని అవలంబించింది. వారితో చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రయత్నించిందే తప్ప ఏనాడూ పోరాట స్ఫూర్తితో వ్యవహరించిన పాపాన పోలేదు. సైనిక బలాన్ని ఉపయోగించాలన్న ఉద్దేశం కూడా ఉండేది కాదు. నెహ్రూ ప్రభుత్వం తమ పట్ల అనుసరిస్తున్న మెతక ధోరణిని పోర్చుగీస్ ప్రభుత్వం సరైన అవకాశంగా మార్చుకుని, గోవా ప్రజలను మరింతగా అణచివేయడం ప్రారంభించింది.

అగ్రనాయకులే స్ఫూర్తి

వాస్తవానికి, లావాండే 1942 నుంచే గోవాను పోర్చుగీస్ పాలన నుంచి విముక్తి కలిగించే ప్రయత్నాలు ప్రారంభించారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆయన ఈ నిరసనలను, సత్యాగ్రహాలను తీవ్రతరం చేశారు. నెహ్రూ ప్రభుత్వం గోవా విషయంలో అనుసరిస్తున్న ధోరణి ఏ మాత్రం నచ్చని లావాండే సొంతగా ఆజాద్ గోమంతక్ దళ్ అనే విప్లవాత్మక పార్టీని ప్రారంభించారు. నారాయణ్ హరినాయక్, దత్తాత్రేయ దేశ్ పాండే, ప్రభాకర్ సినారీ వంటి దేశభక్తుల అండదండలలో ఈ పార్టీ పోర్చుగీస్ పాలకుల మీద ప్రత్యక్ష చర్యలకు దిగింది. లావాండే పార్టీని ప్రారంభించిన సమయంలోనే ఆర్.ఎస్.ఎస్,

భారతీయ జనసంఘ్‌లు గోవా ప్రజలను కూడగట్టడం ప్రారంభమైంది. అక్కడి ప్రజలకు మద్దతుగా దేశవ్యాప్తంగా కూడా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టింది. పోర్చుగీస్ పాలకుల నిరంకుశత్వాన్ని బహిర్గతం చేయడానికి ఇవి దేశవ్యాప్తంగా వేలాదిమంది మద్దతుదారులను కూడగట్టుకుని గోవా సరిహద్దులో మోహరించాయి. జగన్నాథరావు జోషీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వంటి దేశభక్తులు, జాతీయవాదుల నాయకత్వంలో సుమారు 5 వేల మంది కార్యకర్తలు గోవా సరిహద్దులో సత్యాగ్రహాలు నిర్వహించారు. "పోర్చుగీస్ క్విట్ ఇండియా" అంటూ



కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. అప్పుడు పోర్చుగీస్ పోలీసులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 51 మంది స్వయంసేవకులు అమరులైనారు.

విషాదకరమైన విషయమేమిటంటే, గోవా విముక్తి కోసం ఒకపక్క ఆజాద్ గోమంతక్ దళ్, మరోపక్క ఆర్.ఎస్.ఎస్, భారతీయ జనసంఘ్‌లు ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాటాలు జరుపుతున్నా, నెహ్రూ ప్రభుత్వంలో మాత్రం ఉలుకూపలుకూ లేకపోవడం గోవా ప్రజానీకానికి తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించింది. ప్రభుత్వం పోర్చుగీస్ ప్రభుత్వానికి, నాటో దేశాలకు భయపడి, పిరికితనంతో వ్యవహరిస్తోందని, తమకు తీరని ద్రోహం చేస్తోందని గోవా ప్రజలు అర్థం చేసుకోవడం ప్రారంభించారు. ప్రభుత్వం సత్వరం పోర్చుగీస్ పాలకుల మీద సైనిక చర్యలకు ఉపక్రమించాలని, రక్తం చిందించనిదే పోర్చుగీస్ పాలకులు గోవాకు విముక్తినిచ్చే అవకాశం లేదని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఢిల్లీలో గర్జించారు. దేనికీ స్పందించని నెహ్రూ ప్రభుత్వం పోర్చుగీస్ పాలకులతో చర్చలు, సంప్రదింపుల కోసం ప్రయత్నాలు సాగిస్తూనే ఉంది. పైగా, విముక్తి పోరాటాల్లో వీర మరణాలు చోటు చేసుకుంటున్నా ఏమాత్రం స్పందించ లేదు.

ముప్పేట దాడులు

ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్‌లతో పాటు, ఆజాద్ గోమంతక్ దళ్ ఎన్నో త్యాగాలు చేసిన అనంతరం పోర్చుగీస్ పాలకులు ఎట్టకేలకు 1954లో డయ్యూ, డామన్‌లకు మాత్రం విముక్తి కల్పించారు. ఉద్యమకారులు దాద్రా, నాగర్ హవేలీలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అయితే, పోర్చుగీస్ పాలకులు గోవా విషయంలో మాత్రం ఎటువంటి చర్యా తీసుకోలేదు. నెహ్రూ ప్రభుత్వం ఈ విషయంలో పట్టుబట్ట లేదు కూడా. ఆజాద్ గోమంతక్ దళ్, ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్ అటు పోర్చుగీస్ పాలకుల మీదే కాక, ఇటు నెహ్రూ ప్రభుత్వంపై కూడా పోరాటాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోర్చుగల్‌కు నాటో మద్దతు ఇచ్చినప్పటికీ దాని ఆటలు తమ ముందు సాగవని ఉద్యమకారులు నిరూపించారు. అంతర్జాతీయ దేశాలతోనూ, పోర్చుగల్ ప్రభుత్వంతోనూ తాము నెరపుతున్న దౌత్యం విఫలమైందని నెహ్రూ ప్రభుత్వం గుర్తించింది కానీ, తమ ప్రయత్నాలను మాత్రం అదే దిశలో కొనసాగిస్తూ వచ్చింది. పాకిస్థాన్ ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకుని, లబ్ధి పొందే ప్రయత్నం చేసింది. గోవా సమస్య, కశ్మీర్ సమస్య ఒకటేనన్న అభిప్రాయాన్ని అంతర్జాతీయ స్థాయిలో వ్యక్తం చేసింది కానీ, దాని ప్రయత్నం పురిట్లోనే సంధి కొట్టుకుపోయిన చందంగా మారింది.

మొత్తం మీద సాయుధ పోరాటాలు, జాతీయవాద ధోరణులు, ప్రజల సత్యాగ్రహాలన్నీ కలిసి రెండు ప్రాంతాలకు విముక్తి కల్పించాయి. ఇదే ధోరణిలో తమ పోరాటాలు కొనసాగించడానికి ఆజాద్ గోమంతక్ దళ్, ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్‌లు నిర్ణయించుకున్నాయి. వీటన్నిటినీ గమనించిన నెహ్రూ ప్రభుత్వం క్రమంగా తమ తామరాకు మీద నీటి బొట్టు వైఖరిని వదిలేయడం ప్రారంభించింది. కొద్ది కాలం గడిచేసరికి ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. నవంబర్, 1961లో పోర్చుగీసు పోలీసులు కొందరు మత్స్యకారుల మీద కాల్పులు జరపడంతో అటు ఉద్యమకారుల్లోనూ, ఇటు ప్రజల్లోనూ ఓపిక, సహనం నశించిపోయాయి. అనేక రకాలుగా ఒత్తిళ్లు పెరగడంతో కేంద్ర ప్రభుత్వం అదే ఏడాది డిసెంబర్‌లో 'ఆపరేషన్ విజయ్' పేరుతో సైనిక బలగాలను రంగంలోకి దించింది. భారతీయ సైనిక బలగాలకు, పోర్చుగీసు సైనికులకు మధ్య సుమారు 36 గంటల పాటు జరిగిన పోరాటంలో పోర్చుగీసు సైనికులు గోవా నుంచి పరారయ్యారు. డిసెంబర్ 19, 1961న గోవాలోని పాంజిమ్ నగరంలో ఆజాద్ గోమంతక్ దళ్, ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్ నాయకులు కలిసి మొదటిసారిగా త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు.

ఇది సైనిక విజయమని ఆ తర్వాత నెహ్రూ ప్రభుత్వం ప్రకటించింది కానీ, ఇది అంతకన్నా ఎక్కువగా ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్, ఆజాద్ గోమంతక్ దళ్ ల అవిశ్రాంత పోరాటాలకు లభించిన ప్రతిఫలమని స్థానిక ప్రజలకే కాక, దేశ ప్రజలకు కూడా అర్థమైపోయింది. ఎట్టకేలకు గోవా, డయ్యూ, డామన్‌లకు పూర్తిగా స్వేచ్ఛ లభించింది. 1987లో గోవాకు రాష్ట్ర ప్రతిపత్తి లభించింది కానీ, గోవా విముక్తి పోరాటం రాష్ట్ర ప్రజల్లో చెరగని ముద్ర వేసింది.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనేవి దౌత్యపరమైన కానుకలేమీ కాదని, పోరాటాలు, త్యాగాలు, ఉద్యమాలు, సత్యాగ్రహాల ద్వారా మాత్రమే వాటిని సాధించుకోగలమని గోవా విముక్తి పోరాటం ద్వారా అర్థమవుతోంది. పోర్చుగల్ పట్ల అనుసరించాల్సిన విదేశీ విధానం విషయంలో నెహ్రూ ప్రభుత్వం మొదటి నుంచి డోలాయమాన స్థితిలోనే ఉంటూ వచ్చింది. కానీ, ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్‌లు మాత్రం రాష్ట్ర ప్రజలను సంఘటితపరచడంతోపాటు, దేశవ్యాప్తంగా ప్రజలను కూడగట్టి, పోర్చుగీస్ సైనికులు, పోలీసులను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాయి. 1955 నుంచి ప్రారంభమైన పోరాటాలను, 1961లో లభించిన విముక్తిని దృష్టిలో పెట్టుకుని ఆలోచించినప్పుడు, భారతదేశం ఏనాటికీ విదేశీ ఆధిపత్యాన్ని సహించదనే విషయం రూఢి అయింది.

జి.రాజశేఖర్
సీనియర్ జర్నలిస్ట్

కథ

నిశ్శబ్దం.. నిశ్శబ్దం.. భరించలేని నిశ్శబ్దం విసుగు తెప్పిస్తోంది. గదిలో గడియారం కూడా నిశ్శబ్దం పాటిస్తూ ముళ్ల శబ్దాన్ని గొంతులోకి నొక్కేసింది. కిటికీలోంచి బయటకు చూశాను. తెల్లని మంచు అవని మీద ముగ్గులు పెడుతోంది. ఎడతెరిపిలేకుండా పడుతున్న మంచుని కప్పుకున్న రోడ్డు, మొద్దు నిద్రలో ఉన్న శ్వేతనాగులా ఉంది. రోడ్డు పక్కన తెల్లరగ్గు కప్పుకున్న చెట్లు, దెయ్యాల్లా నిలబడి ఉన్నాయి. బాత్ రూమ్ కుళాయిలో నుంచి టప్ టప్‌మంటూ ఆగాగి పడుతున్న నీటి చుక్కల శబ్దం డాల్బీ సౌండ్ లా వినబడుతోంది. బయటకు వెళ్లాలని ఉన్నా, ఈ భయంకరమైన చలి, మంచులో కాలు కూడా బయటకు పెట్టలేని పరిస్థితి. వైదేహి దగ్గరకు వెడుతూంటే, "అసలే ఆస్థ్మా ఉంది మీకు. బయటకు వెళ్లద్దు" అని గట్టిగా చెప్పింది రాధి. ఇన్ని రోజులు ఒంటరిగా ఇంట్లో ఉండడం నరకమే. చలి తగ్గాకా, ఎట్టి పరిస్థితిలో న్యూయార్క్ సెంట్రల్ పార్క్ కి వెళ్లాలి. ఏకాంత్, గాయత్రీలను కలవాలి. ఏమైపోయారో?.. విచిత్రంగా పరిచయమయ్యారిద్దరూ.. ఆరోజు.

* * *

పార్క్ లో పిల్లలను ఆడిస్తున్న జంటలను చూస్తూ కూర్చున్నాను. వరుణ్, వైదేహిలను ఇలాగే ఆడించేవాళ్లం. వాళ్ల బాల్యపు జ్ఞాపకాల పరిమళం నా గుండెను మళ్లీ తాకింది. అప్పుడే వాళ్లిద్దరూ పెళ్లిళ్లు చేసుకుని దేశంలో చెరో మూల స్థిరపడి పోయారు. కాలానికి ఎంత కంగారు. దాని పని ఏదో దానిదే గాని మనల్ని పట్టించుకోదు కదా! కాస్త ఆగితే ఏం కొంప మునిగిపోతుందో ? కాలమా ఆగిపో? అంటూ ఎవరో కవి గారు రాసిన పాట గుర్తుకు వచ్చింది. గ్రేట్ అమెరికాలో తెలుగు పాటలు గుర్తుకు రావడం యాదృచ్ఛికం కాదని నా మనసు చెప్తోంది. ఈ మధ్య ఇక్కడ ఉన్న తెలుగు వాళ్లకు తమ భాష మీద మక్కువ పెరిగింది. ఇక్కడ స్థిరపడి పాతిక సంవత్సరాలు అయ్యింది. అస్తిత్వం మాత్రం ఎక్కడో ఉందని మనసు గుర్తుచేస్తూ ఉంటుంది అప్పుడప్పుడు. రాధి పక్కన ఉంటే, కనీసం ఏవో నాలుగు మాటలు, దెబ్బలాటలూ ఉండేవి. అలాగైనా కాస్త కాలం గడుస్తూ ఉండేది. ఆలోచనల్లో పడి, పక్కన ఎవరు కూర్చున్నారో గమనించలేదు. బాగా పెరిగిన జుట్టు, గుబురు గెడ్డం, లోతైన కళ్ల క్రింద నల్లటి వలయాలు. బలహీనంగా ఉన్న ఒక యువకుడు బెంచీ చివర కూర్చున్నాడు. నాకేసి చూసి, మోహమాటంగా నవ్వినా నవ్వు అతని మొహంలో కనిపించి మాయమయ్యింది. సభ్యత కోసం నేనూ నవ్వాను. అతని నవ్వులో జీవం లేదు. అయినా నాకెందుకు? పరాయివాళ్లను పరిశీలించడం సభ్యత కాదు, ఎవరు ఎలాంటివారో తెలియదు. అమెరికాలో నేర్చుకున్న మూతి బిగింపు అలవాటు వలన, అతణ్ణి పలకరించలేదు. హ్యాండ్‌బ్యాగ్‌లో నుంచి పుస్తకం తీసుకుని చదవడం ప్రారంభించి నాలుగు పేజీలు చదివి, పుస్తకం పక్కన పెట్టి, పార్క్ అంతా పరికించి చూస్తూ, యధాలాపంగా పక్కనున్నతన్ని మళ్లీ చూశాను. అరచేతులతో ముఖం కప్పుకుని, ముందుకు వంగి మోకాళ్ల మధ్య తలదాచుకున్నాడు. అతని ప్రవర్తన నాకు చిత్రంగా అనిపించలేదు. న్యూయార్క్ లో చాలా చోట్ల ఎందరో డ్రగ్స్ ఎడిక్టర్స్, హోమ్‌లెస్ వాళ్లు అలా ప్రవర్తిస్తూ కనిపిస్తారు. వాళ్లతో చాలా జాగ్రత్తగా ఉండాలనేది ఎన్నో ఏళ్ల అనుభవం.పక్కన కూర్చోవడమే ప్రమాదం, కానీ ఇతను ఏదో బాధల్లో ఉన్నట్టుగా అనిపించి పలకరిద్దామని అనుకున్నాను, కానీ మనసులోని భయం నా గొంతు నొక్కేసింది.

చిన్నగా చీకటి కమ్ముకుంటోంది. ఇంక లేద్దామనుకునేలోపు,.. హఠాత్తుగా అతను బెంచీ మీద నుంచి నేలమీద బోర్లా పడిపోయాడు. కంగారు పడుతూ అతని దగ్గరకు వెళ్లి నాతో తెచ్చుకున్న బాటిల్ లోంచి కాసిని నీళ్లు అతని మొహం మీద జల్లాను. కాసేపటికి నెమ్మదిగా కళ్లు తెరిచాడు. చెయ్యి ఆసరా ఇచ్చి పైకి లేపి బెంచ్ మీద కూర్చోబెట్టాను. చెయ్యి చాలా వేడిగా ఉంది. జ్వరం వచ్చినట్టుంది.

"వాట్ హ్యాపెండ్ మిస్టర్!" అడిగాను అతని కేసి కంగారు పడుతూ చూస్తూ..

"నథింగ్ సర్.. జస్ట్ గిడ్డి నెస్ థాంక్ యు" అన్నాడు. అతని మొహం చూస్తే జాలేసింది. ఇంతలో నా ఫోన్ రింగ్ అయ్యింది. ..రాధి..

"ఎంత సేపు కూర్చుంటారు పార్క్‌లో? చీకటి పడింది త్వరగా రండి".

"వచ్చేస్తున్నా".. అన్నాను.

"మీరు తెలుగువారా?" అడిగాడు స్వచ్ఛమైన తెలుగులో.

"అవును" అన్నాను... అతని మొహంలో కాస్త వెలుగు.

"ఏం చేస్తూ ఉంటారు మీరు?" తప్పని పరిస్థితుల్లో మాటలు కొనసాగించాను.

"నా పేరు ఏకాంత్ సర్! ఎం.ఎస్ చేశా. రిసెషన్ తీవ్రంగా ఉండడం వలన జాబ్ ఓపెనింగ్సు లేవు".. అంటూ మొదలు పెట్టి, ఉన్న ఒక్క ఇల్లు బ్యాంక్‌లో

నిర్ణయం

చాగంటి ప్రసాద్

తాకట్టు పెట్టి తండ్రి వద్దన్నా వినకుండా, అమెరికాలో చదువుకి రావడం, చదువు తర్వాత ఉద్యోగం రాకపోవడం, రెండు వారాల్లో జాబ్ వస్తేనే అతను అమెరికాలో ఉండగలడని చెప్పాడు. చదువుకి ఇచ్చిన వీసా గడువు టైము కూడా అయిపోవచ్చిందిట. ఉద్యోగం వస్తే, లోన్ తీర్చగలడట. తాను పడుతున్న పాట్లు అన్నీ ఏకరవు పెట్టాడు. దక్షిణ ఆసియా దేశాల నుండి, ముఖ్యంగా భారతదేశం నుండి చదువులకు, ఉద్యోగాల కోసం వచ్చిన ఎందరినో నేను ఎరుగుదును. వాళ్లకు దిన దిన గండం. ఒక రోజు కనిపించిన వాళ్లు మర్నాడు కనిపించేవారు కాదు. ఈ దేశం అందర్నీ బాగా వాడుకుని అది ఎదుగుతూ ఉంటుంది. అవసరం తీరిపోయాక ఏదో ఒక రూలు చూపించి నిశ్శబ్దంగా బయటకు గెంటేస్తుంది. ఇలా ఎందరో? రేపు ఇతని పరిస్థితి కూడా ఇంతేనా? మాటల్లో భోజనం సరిగ్గా చేయడం లేదని చెప్పాడు. మరో ఆలోచన చేయకుండా, వెంటనే అతణ్ణి దగ్గరలో ఉన్న మెక్సికన్ హోటల్ టాకో బెల్‌కి తీసుకువెళ్లాను. రైస్ బౌల్ తెప్పించాను. నాలుగు మాటల ధైర్యం చెప్పిన తర్వాత, ఆకలిగా ఉందేమో తల ఎత్తకుండా గబగబా తిన్నాడు. హోటల్ లోంచి బయటకు వచ్చి, మ్యాన్ హాట్టన్ రోడ్డు మీద నడుచుకుంటూ వెడుతున్నాము.

"థాంక్యూ సర్. భోజనం పెట్టించారు. నా మీద నాకే సిగ్గేసింది. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా అనుకోలేదు సర్. అమెరికా వచ్చి భోజనం అడుక్కుంటున్నాను".. అతని కంటి నిండా నీళ్లు. మాటలు పెగలడం లేదు.

"బాధపడకు! ఆకలికి అమెరికా అయితే ఏమిటి? ఇండియా అయితే ఏమిటి? నీ కడుపుకి తెలుస్తుందా ఆ విషయం!".. అంటూ ఓదార్చాను.

"ఇంటినుంచి మెయింటెనెన్స్ అమౌంట్ రావడం ఆగింది. చదువుకునేప్పుడు పార్ట్‌టైమ్ చేసి సంపాదించేవాడిని. ఇంటి నుండి మెయింటెనెన్స్ కూడా తెప్పించు కోకుండా మ్యానేజ్ చేసుకున్నాను. ఇప్పుడు రోజు గడవడం చాలా కష్టంగా ఉంది. ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు ముగ్గురు ఫ్రెండ్స్‌కి ఫోన్ చేశాను. ఎవ్వరూ హెల్ప్ చేయలేకపోయారు. ఇంత కాంపీటేషన్ ఈ మధ్య కాలంలో లేదుట సర్. మా సీనియర్స్ చెప్తున్నారు. హోటల్స్‌లో వెయిటర్ ఉద్యోగానికి కూడా చాలా పోటీ ఉంది సర్" అంటూ వాపోయాడు.

"నేను కూడా అమెరికా వచ్చిన కొత్తలో కొంతకాలం కష్టపడ్డాను. కానీ అప్పటి పరిస్థితి వేరు. చాలా తక్కువ మంది అమెరికా వచ్చేవారు. ఉద్యోగాలు కూడా బాగానే ఉండేవి. ఇప్పుడు వేలల్లో వస్తున్నారు. దానికి సరిపడా ఉద్యోగావ కాశాలు లేవు. అదీగాక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే కొత్త భూతం తరుముకు వస్తోంది. అది ఎన్నో ఉద్యోగాలను మింగేస్తోంది. ఆ భూతాన్ని లొంగ దీసుకోవాలి." అన్నాను.

నా మాటలకు సమాధానం చెప్పకుండా నాకేసి అభావంగా చూశాడు. అనవసరంగా అమెరికా వచ్చానేమోననే బాధ అతని మొహంలో కనబడింది. ఇటువంటి విషయాలు మాట్లాడితే మరీ డీలా పడిపోతాడు. ధైర్యం చెప్పాలి అనుకుంటూ, "ఏదో ఒక ఉద్యోగం వస్తుందిలే కంగారు పడకు"అని భుజం తట్టాను. "థాంక్యు సర్! ఉంటాను".. అంటూ నాకు షేక్ హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోయాడు. అలాగే గాయత్రి పరిచయం కూడా విచిత్రంగా జరిగింది.

* * *

ఆరోజు సాయంకాలం పార్కులో జనం పల్చగా ఉన్నారు. బెంచ్ మీద కూర్చుని పుస్తకం చదువుతున్నా, కళ్లు మాత్రం పార్క్‌లో అటూ ఇటూ తిరుగు తున్నాయి. ఇంతలో హఠాత్తుగా జరిగిందది. ఒక రెండేళ్ల పాప నెమ్మది నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ పార్క్ మధ్యలో ఉన్న లేక్ అంచు వరకు వెళ్లిపోయింది. నాలుగు అడుగులు వేస్తే నీళ్ళల్లో పడిపోయే ప్రమాదం ఉంది. గట్టిగా అరిస్తే, కంగారు పడి నీళ్లల్లో పడిపోతుందని, నెమ్మదిగా నడుచు కుంటూ వెళ్లి పాపను ఎత్తుకుని, పాప తాలూకు వాళ్లు ఎవరా! అని చుట్టూ చూసాను. ఎవరూ కనబడలేదు. కొద్దిగా దూరంగా ఒక యుక్త వయసులో ఉన్న అమ్మాయి పుస్తకం చదువుకుంటోంది. ఆ అమ్మాయి దగ్గరకు వెళ్లి "ఎక్స్క్యూజ్ మీ! ఈ పాప మీ పాపా? నేను చూడకపోతే లేక్‌లో పడిపోయి ఉండేది అన్నాను, కాస్త గట్టిగా. నా మాట వినగానే ఆ అమ్మాయి ఉలిక్కిపడి నా చేతిలో ఉన్న పాపకేసి కంగారు పడుతూ చూసి, చదువుతున్న పుస్తకం పక్కన పడేసి, ఓమై గాడ్ అంటూ, నా చేతిలోంచి పాపను లాక్కుని గుండెలకు హత్తుకుంది. థాంక్ యు సర్.. థాంక్ యు సర్.. అంటూ పిల్లను ముద్దులు పెట్టుకుంటోంది.

"పాపను ఇలా నిర్లక్ష్యంగా వదిలేశారేంటీ" ... కోపంగా అడిగాను..

"సారీ సర్.! పుస్తకం చదువుతూ లీనమై పోయాను. ఎంత ప్రమాదం తప్పిందీ" అంటూ గుండెల మీద ఆ పాపను హత్తుకునే, నన్ను కృతజ్ఞతా పూర్వకంగా చూస్తూ "పాపను నీటి ప్రమాదం నుంచి, నన్ను పెను ప్రమాదం నుంచి కాపాడారు సర్! ఈ పాపకు ఏమైనా జరిగి ఉంటే నేను జైల్లో ఉండే దాన్ని. మీకు ఎన్ని సార్లు థాంక్స్ చెప్పినా తక్కువే" అంటూ నా చేతులు పట్టుకుని ఏడ్చేసింది. తర్వాత

నేను అడగకుండానే తన వివరాలు చెప్పింది. బెంగళూర్ లో ఒక పెద్ద హాస్పిటల్‌లో నర్సుగా పని చేసి, అడ్వాన్స్ నర్సింగ్ కోర్సు చేయడానికి ఇక్కడకు వచ్చిందిట. తప్పదు గనుక నానీగా పార్ట్ టైమ్ ఒకరింట్లో చేస్తోందిట. ఖాళీ దొరికినప్పుడు చదువు కుంటున్నానని తన దగ్గర ఉన్న పుస్తకం చూపించింది. ఆమె తవన చూసి, ''వెరీ గుడ్'' అంటూ అభినందించాను.

ప్రతి వీకెండ్, పార్కులో గాయత్రి కలిసేది. కొన్ని రోజులకు ఏకాంత్ కూడా మాతో కలిసాడు. ముగ్గురం ఒకే బెంచ్ మీద కూర్చుని ఎన్నో విషయాలు మాట్లాడుకునేవాళ్లం. ఈ వయసులో నాకు కూడా బాగా కాలక్షేపం అయ్యేది. టైము తెలిసేది కాదు. చాలా కాలం తర్వాత నాలో కొత్త ఉత్సాహం పెల్లుబికింది. కానీ ఏకాంత్ మాత్రం బాగా టెన్షన్‌గా

మేము ఎప్పుడూ కూర్చునే పార్క్ బెంచ్ మీద గాయత్రి కూర్చుని ఉంది. ఏకాంత్ గురించి ఏం చెప్తుందోఅన్న ఆలోచనవలన గుండె వేగంగా కొట్టు కుంటోంది. "చెప్పు గాయత్రీ ! వెంటనే రమ్మన్నావు ఏమిటి విషయం" "ఫ్యూ మినిట్స్ అంకుల్! చెప్తాను".. అంటూ నన్ను ఆపుతోంది. మనస్సు పరిపరి విధాలా పోతోంది. ఏమై ఉంటుంది ఏకాంత్‌కి ? మా ఇద్దరి మధ్య మౌనం తాండవిస్తోంది. ఆతృతను అదిమిపెట్ట లేక, లేచి నిలబడి అటూ ఇటూ తిరుగుతున్నాను. గాయత్రి మొహంలో కూడా ఏ భావాలు కనబడడం లేదు.

ఉండేవాడు. మరి కొద్ది రోజుల్లో వీసా టైం అయిపోతుందనే భయం అతన్ని వెంటాడుతూ ఉండేది. డిప్రెషన్‌లోకి వెళ్లకుండా గాయత్రి ధైర్యం చెప్తూ ఉండేది. నా చిరకాల మిత్రుడు ఒక కంపెనీలో డైరెక్టర్ హోదాలో ఉన్నాడు. వాడికి చెబుతామని అనుకున్నాను. కానీ ఏదో భయం నన్ను ఆ పని చెయ్య నివ్వలేదు. అదీగాక, ఏకాంత్ మామూలు పరిచయస్తుడు. బాంధవ్యం ఏమీ లేదు. పరాయివాళ్ల విషయంలో జాగ్రత్త పాటించడం మంచిదని అమెరికా నేర్పిన భయం. కొన్ని రోజులు పార్క్‌కి వెళ్లడం మానేశాను. కానీ ఏకాంత్ దీనమైన మొహం తరచు గుర్తుకు వస్తోంది. ఉద్యోగం వచ్చిందో లేదో పాపం! ఉండబట్టలేక అతనికి చాలా సార్లు ఫోన్ చేశాను, ఎత్తడం లేదు. ఫీల్ అయినట్టున్నాడు. దానికి కూడా నేనే కారణం. అతను క్రిందటి వారం చాలా సార్లు ఫోన్ చేశాడు. ఉద్యోగం కోసం నన్ను రికమెండ్ చెయ్యమని అడుగుతాడనే భయంతో ఫోన్ ఎత్తలేదు. ఎందుకు ఫోన్ చేశాడో? బయటకు వెళ్లలేని పరిస్థితి. న్యూయార్క్‌లో చలి పులి తన కోరలతో చీల్చి చెండాడుతోంది. కాలం మందంగా సాగుతోంది..

* * *

కొన్ని రోజుల తర్వాత చలి తగ్గు ముఖం పట్టింది. రాధి కూడా వచ్చేసింది. వెచ్చనిఎండ శరీరానికి హాయిగొల్పుతోంది. పార్క్ లో అడుగు పెట్టాను. సూర్య కిరణాల కాంతిలో అరుదుగా కనబడే ఇండిగో బాంటింగ్స్ పక్షులు, అమెరికన్ రాబిన్ పక్షులు పచ్చిక బయళ్లలో ఆడుకుంటున్నాయి. గాయత్రి, ఏకాంత్ కనబడతారేమోనని ఆశగా చుట్టూ చూశాను. వాళ్ల జాడ లేదు.. నాలుగు రోజులు గడిచాయి. ఇంతలో ఎలెక్షన్స్ రిజల్ట్ వచ్చాయి. అమెరికా అధికార పగ్గాలు వేరే వాళ్ల చేతుల్లోకి వెళ్లాయి. దేశంలో ఉన్న అక్రమ వలసదారులను శిక్షిస్తారని, అనధికారంగా అమెరికా ఉండే వారిని వారివారి దేశాలకు పంపించే స్తారని వార్తల్లో వస్తోంది. నా గుండెలో ఏదో తెలియని బాధ మెలిపెడుతోంది. నిద్ర కరువైంది. ఏకాంత్ పరిస్థితి ఎలా ఉందో? గాయత్రికి ఫోన్ చేశాను. జవాబు లేదు. ఏ సమాచారం తెలియలేదు.

కొన్ని రోజుల తర్వాత టీవీలో ఆ వార్త చూసి, గుండె గొంతుకలో కొట్టాడింది. వలసదారులను సంకెళ్లు వేసి విమానాలు ఎక్కించడం చూసి తట్టుకోలేకపోయాను. గాలిలో స్వేచ్ఛగా ఎగురుతూ ప్రపంచ నలుమూలలా తిరిగే పక్షుల జీవితాలు మెరుగు. జ్ఞానమున్న మనిషికి మాత్రం తన గమనానికి ఎన్నో అడ్డంకులు. మనసు వికలమైపోయింది. ఆశ చావక మళ్లీ ఏకాంత్‌కి ఫోన్ చేశాను.. రిప్లయ్ లేదు. దుఃఖం పెల్లుబికింది. అన్యమనస్కంగా ఉన్న నన్ను రాధి గమనించి నట్టుంది. నా భుజం మీద చెయ్యి వేసి, "ఏమైందండి రెండు రోజుల నుంచి డల్‌గా ఉన్నారు" .. అనునయంగా అడిగింది. చెప్పాను.. "అయ్యో పాపం ! మన పిల్లలకో, మీకు తెలుసున్న వాళ్లకో.. ఎవరికైనా రిఫర్ చెయ్యవలసింది కనీసం అతను నిలదొక్కుకునే వరకు" అంది. ఆ అబ్బాయి పరిస్థితి ఏమిటో పాపం ఇప్పుడు?అతను ఉండే ప్లేస్ తెలుసా? వెళ్లి చూద్దామా?" ఆతృతగా అడిగింది. "అతను ఉండే ప్లేస్ తెలుసుకుని వెళ్లడం పెద్ద పని కాదు. కానీ వెళ్లినా ఏం సాయం చేయగలం? అంతా అయిపోయింది" .. నిరాశగా అన్నాను.

ఇంతలో గాయత్రి నుండి ఫోన్. వెంటనే ఎత్తి, మాట్లాడి ఫోన్ పెట్టేయగానే, రాధి ఆతృతగా "ఎవరండీ!ఫోన్లో"... అని అడుగుతున్నా సమాధానం చెప్పకుండా బయటకు నడిచాను.

* * *

మేము ఎప్పుడూ కూర్చునే పార్క్ బెంచ్ మీద గాయత్రి కూర్చుని ఉంది. ఏకాంత్ గురించి ఏం చెప్తుందోఅన్న ఆలోచనవలన గుండె వేగంగా కొట్టు కుంటోంది. "చెప్పు గాయత్రీ ! వెంటనే రమ్మన్నావు ఏమిటి విషయం" "ఫ్యూ మినిట్స్ అంకుల్! చెప్తాను".. అంటూ నన్ను ఆపుతోంది. మనస్సు పరిపరి విధాలా పోతోంది. ఏమై ఉంటుంది ఏకాంత్‌కి ? మా ఇద్దరి మధ్య మౌనం తాండవిస్తోంది. ఆతృతను అదిమిపెట్ట లేక, లేచి నిలబడి అటూ ఇటూ తిరుగుతున్నాను. గాయత్రి మొహంలో కూడా ఏ భావాలు కనబడడం లేదు. దీక్షగా పుస్తకం చదువుతోంది. ఇంతలో చేతులు ప్యాంట్ జేబులో పెట్టుకుని నెమ్మదిగా నడుచుకుంటూ వస్తున్న ఏకాంత్ కనబడ్డాడు. దగ్గరకు వచ్చాక అతని మొహంలోకి చూశాను. ప్రశాంతంగా ఉంది. నా గుండె వేగం తగ్గింది. "సారీ గాయత్రి! నిన్ను వెయిట్ చేయించినట్టు న్నాను ".. అంటూ నాకేసి చూసి, "నమస్తే అంకుల్" అంటూ విష్ చేశాడు. ఇంతలో గాయత్రి హఠాత్తుగా బెంచ్ లోంచి లేచి గంతులేస్తూ, గట్టిగా అరుస్తూ .. "ఏకాంత్‌ని కంగ్రాట్ చేయండి అంకుల్ తనకి జాబ్ వచ్చింది" అంది. ఆ మాట వినగానే, నాకు కలిగినది ఆనందమో, అపరాధ భావమో తెలియలేదు. కాసేపు నోట్లోంచి మాట రాలేదు. ఇద్దరూ నాకేసి చూస్తున్నారు నా స్పందన కోసం. వెంటనే తేరుకుని, "రియల్లీ వండర్ ఫుల్ ఏకాంత్ ! హౌ దిస్ మిరాకిల్ హ్యాపెండ్" అంటూ ఏకాంత్ చెయ్యి పట్టుకుని ఊపేశాను.

"దిస్ మిరాకిల్ వాజ్ పాజిబుల్ బై వన్ యాంజిల్ ఆన్ ద ఎర్త్" అంటూ గాయత్రిని చూపించాడు.అర్థం కానట్టు మొహం పెట్టాను. "ఈ అభినందనలు తనకే చెందాలి, తను పనిచేసే ఇంటి వాళ్లకు ఒక స్టార్ట్‌అప్ కంపెనీ ఉంది. వాళ్లకు నా పరిస్థితి చెప్పింది".. చెప్తుంటే అతని కళ్లు చెమర్చడం గమనించాను.

"నువ్వు తెలివైన వాడివి, ఇంటర్వ్యూ కూడా బాగా చేశావుట, అందువలనే ఉద్యోగం వచ్చింది. నాదేముంది జస్ట్ ఒక మాట సాయం అంతే" అని మనోహ రంగా నవ్వింది. ఆ నవ్వులో ఏదో తెలియని దివ్యత్వం కనిపించింది నాకు. వాళ్లిద్దరిని అభినందించాను. 'ఏకాంత్ చాలా డిప్రెషన్లో ఉన్నాడు వీసా లాప్స్ అయిపోయేలోపులో అతనికి చిన్న ఉద్యోగం దొరికితే బావుణ్ణు' గాయత్రి అన్నప్పుడు నా ఫ్రెండ్‌కి ఫోన్ చెయ్యడానికి ఉపక్రమించి చివరి క్షణంలో మనసు మార్చుకున్నాను. నేను చేయలేని పని వయసులో చిన్నదైనా, పెద్ద మనసుతో గాయత్రి చేసింది. చిన్నబోయిన మొహంతో నెమ్మదిగా నడుచుకుంటూ ఇంటికి వచ్చి పడ్డాను. ★

భారత క్రికెట్ నిత్యనూతన జోడీ విరాట్ కొహ్లీ, రోహిత్ శర్మ వయసుతో పని ఏముందంటూ సెంచరీలజోరు, సిక్సర్లహోరుతో తమ దూకుడు కొనసాగిస్తున్నారు. 37 ఏళ్ల వయసులో విరాట్, 38 ఏళ్ల వయసులో రోహిత్ లేరెవ్వరూ మాకు సాటి అని చెప్పకనే చెబుతున్నారు.

శతక వీర సిక్సర్ల ధీర.. ఇద్దరూ ఇద్దరే..!

ఆధునిక భారత క్రికెట్ చరిత్రలో విరాట్, రోహిత్.. ఇద్దరూ ఇద్దరే. ఈ ఇద్దరు మాజీ కెప్టెన్లు లేని భారత, అంతర్జాతీయ క్రికెట్‌ను ఊహించడం అసాధ్యం. సాంప్రదాయ టెస్టు, యాభై ఓవర్ల వన్డే, ధూమ్ ధామ్ టీ-20.. ఫార్మాట్ ఏదైనా తమదైన శైలిలో రాణించి తమజట్టుకు చిరస్మరణీయ విజయాలు, అఖండఖ్యాతిని తెచ్చిన వీరి గురించి ఎంత చెప్పుకొన్నా అది తక్కువే అనిపిస్తుంది. భారత క్రికెట్ ప్రతిష్టను, గౌరవాన్ని ఎవరెస్టు ఎత్తుకు చేర్చిన ఈ ఇద్దరు ఘనాపాటీలు వన్డే క్రికెట్ నుంచి నిష్క్రమించాల్సిన సమయం వచ్చిందని బీసీసీఐ పెద్దలు ఓవైపు సంకేతాలిస్తుంటే.. మరోవైపు 2027 ప్రపంచకప్ వరకూ తాము భారత క్రికెట్‌ను వీడేదిలేదంటూ వరుస శతకాలతో ఒకరు, భారీసిక్సర్లతో మరొకరు బదులిస్తున్నారు.

ఇద్దరూ ఇద్దరే

భారత క్రికెట్‌కు గత 15 సంవత్సరాలుగా అమూల్యమైన సేవలతో, అనితరసాధ్యమైన రికార్డులు నెలకొల్పిన శర్మ, కోహ్లీలకు పరుగులు, సెంచరీలు, రికార్డులు, ఘనవిజయాలు, ఘనతలు కొత్తేమీకాదు. అయినా నవతరం ఆటగాళ్ల నుంచి గట్టిపోటీ ఎదురవుతున్నా లేటు వయసులోనూ ఫాటైన క్రికెట్‌తో వారేవ్వా అనిపించుకొంటున్నారు. బోర్డు పెద్దల ఒత్తిడితో ఇప్పటికే టీ-20, టెస్టు ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ తీసుకొన్న ఈ ఇద్దరూ 2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌ను భారత్‌కు అందించి మరీ పరిపూర్ణ రిటైర్మెంట్ తీసుకోవాలని గట్టిగా నిర్ణయించారు. అయితే బీసీసీఐ ఎంపిక సంఘం మాత్రం దానికి సుముఖంగా లేకపోయినా తిరుగులేని తమ బ్యాటింగ్‌తో, కుర్రాళ్లను మించిన ఫిట్‌నెస్‌తో భారతజట్టును వీడేది లేదన్నట్లుగా తమ పోరాటం కొనసాగిస్తున్నారు.

శతకాలబాదుడులో ఒకే ఒక్కడు

యాభై ఓవర్ల వన్డే క్రికెట్లో అత్యధికంగా శతకాలు బాదిన ఒకే ఒక్కడు విరాట్ కొహ్లీ. యాభైకి పైగా వన్డే శతకాలు సాధించిన భారత రెండో ఆటగాడిగా మాస్టర్ సచిన్ తర్వాతి స్థానంలో నిలిచినా, 53 శతకాలు నమోదు చేసిన తొలిఆటగాడి ఘనత విరాట్‌కే సొంతమయ్యింది.

ఇటీవలే ఆస్ట్రేలియాతో ముగిసిన వన్డే సిరీస్‌లో వరుసగా రెండుమ్యాచ్‌ల్లో సున్న స్కోర్లకే అవుటైన విరాట్.. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో వరుసగా రెండుమ్యాచ్‌ల్లో శతకాలు బాదడం ద్వారా అరుదైన రికార్డు నెలకొల్పాడు. రాంచీ వన్డేలో 135 పరుగులతో 52వ శతకం, రాయపూర్ వన్డేలో 102 పరుగులతో 53వ శతకం సాధించడం ద్వారా విరాట్ తన ప్రపంచ రికార్డులను తానే అధిగమించడం ద్వారా ఎంపిక సంఘానికి గట్టి సంకేతాలు పంపాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకూ తాను ఆడేది ఆడే దేనంటూ తేల్చి చెప్పాడు.

జంటగా అరుదైన రికార్డులు

రోహిత్ శర్మకు జోడీగా విరాట్ కొహ్లీకి పలు అరుదైన రికార్డులున్నాయి. విరాట్-రోహిత్‌ల భాగస్వామ్యం వన్డే మ్యాచ్‌ల్లో గత 15 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా సాగిపోతూ ఉంది.

ఈ ఇద్దరూ కలసి ఇప్పటి వరకూ 102 ఇన్నింగ్స్‌లో 20 శతకభాగస్వామ్యాలు, 17 అర్ధశతక భాగస్వామ్యాలతో రికార్డుస్థాయిలో 5,619 పరుగులు సాధించడం ఓ అరుదైన, అసాధారణ రికార్డుగా మిగిలిపోతుంది. సచిన్ టెండుల్కర్- సౌరవ్ గంగూలీల పేరుతో ఉన్న అత్యంత విజయవంతమైన భాగస్వామ్యాల రికార్డుకు మరింత చేరువయ్యారు.

సిక్సర్ల సునామీ రోహిత్ శర్మ

రోహిత్ శర్మ.. పేరులోనే హిట్లను దాచుకొన్న రోహిత్‌కు భారీసిక్సర్ల బాదుడుకు విడదీయరాని అనుబంధమే ఉంది. కొడితే కొట్టాలిరా సిక్సర్ అన్నట్లుగా అలవోకగా సిక్సర్లు కొట్టడంలో రోహిత్ ప్రతిభ, నైపుణ్యం అపారం. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకొన్నాడు. రాంచీ స్టేడియం వేదికగా, దక్షిణాఫ్రికా ప్రత్యర్థిగా రోహిత్ సిక్సర్లతో సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటి వరకూ పాక్ మాజీ కెప్టెన్ షాహీద్ అఫ్రిదీ పేరుతో ఉన్న 351 సిక్సర్ల ప్రపంచ రికార్డును తెరమరుగు చేశాడు.

రోహిత్ తన మొదటి 277 వన్డేలలో 269 ఇన్నింగ్స్ ఆడి 352 సిక్సర్ల రికార్డును చేరుకోగలిగాడు, షాహీద్ అఫ్రిదీ (351), క్రిస్ గేల్ (331), సనత్ జయసూర్య (270), మహేంద్రసింగ్ ధోనీ (229) లాంటి దిగ్గజ సిక్సర్ హిట్టర్ బ్యాటర్లను రోహిత్ మించిపోయాడు.

విరాట్, రోహిత్‌లు ఇదే జోరును 2027 ప్రపంచకప్ వరకూ కొనసాగించి తమ అమూల్యమైన భాగస్వామ్యంతో భారత్‌ను మూడోసారి వన్డే ప్రపంచకప్ విజేతగా నిలపాలని కోరుకొందాం. బీసీసీఐ మరో రెండేళ్లపాటు ఈ ఇద్దరినీ కొనసాగించాలని ఆశిద్దాం.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

ఆంధ్రప్రదేశ్‌లో హిందూ సమ్మేళనాలు

రణస్థలం మండలం సమ్మేళనం

శ్రీకాకుళం: సంఘ శతాబ్ది కార్యక్రమాలలో భాగంగా డిసెంబర్ 6న రణస్థలం మండలం నడుకుదిటి పాలెం, ఎన్.ఈ.ఆర్. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన హిందూ సమ్మేళనంలో ముఖ్యప్రవచనకర్తగా ఆనందాశ్రమ పీఠాధిపతి స్వామి శ్రీనివాసానంద సరస్వతి, అధ్యక్షుడిగా ఎన్ఈఆర్ స్కూల్ డైరెక్టర్ నడుకుదిటి తేజ, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, వక్తగా దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో మాతృమూర్తులు 2220, పురుషులు 1750 మొత్తం 3970 మంది హిందు బంధువులు హాజరయ్యారు. **నరసన్నపేటలో** జరిగిన మరో సమ్మేళనంలో గొలివి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గొలివి మోహన్, వక్త భరత్ పాల్గొన్నారు. 700 మంది హిందువులు ఉపస్థితులైనారు.

శ్రీకాకుళం : కనుగులవాని పేటలో నవంబర్ 23న ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంఘశతాబ్ది సందర్భంగా జరిగిన హిందూ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ దయానిధి, వక్తగా సహప్రాంత ప్రచారక్ జనార్దన్ పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో 2000 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

మదనమోహన మాలవీయ జీవితంపై వ్యాసరచన పోటీ

భాగ్యనగర్ : మాలవీయ మిషన్, భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో "భారతరత్న మదన్ మోహన్ మాలవీయ జీవితం" విషయంపై డిసెంబర్ 7న వ్యాస రచన పోటీ జరిగింది. ఈ పోటీలో వైదేహి కౌశలం బాలికలు 100 మంది పాల్గొన్నారు.

ఇదే విషయం మీద వైదేహి కిషోరీ వికాస్, వైదేహి ఆశ్రమం, అక్షయ విద్య ఫౌండేషన్ విద్యార్థిని, విద్యార్థుల మధ్య కూడా అదే రోజున పోటీ జరిగింది. ఈ వ్యాస రచన పోటీలో విజేతలకు డిసెంబర్ 21న మాలవీయ జయంతి సందర్భంగా జరిగే బహుమతుల ప్రదానం కార్యక్రమంలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొంటారని మాలవీయ మిషన్ కార్యనిర్వాహక సమితి సభ్యుడు మేక కృష్ణారావు తెలియజేశారు.

ఆధునిక రుషి రేవా కోటేశ్వరరావు

వరంగల్ : స్వర్గీయ రేవా కోటేశ్వరరావు ఆధునిక రుషి అని ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణీ సభ్యులు భాగయ్య కొనియాడారు.

డిసెంబర్ 8న వరంగల్‌లోని గుజరాతి భవన్‌లో జరిగిన రేవా కోటేశ్వరరావు సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

భాగయ్య మాట్లాడుతూ భారతీయ పరంపరలో శ్రీ శంకరాచార్యులకన్న ముందు మహర్షులంతా గృహస్థులే అన్నారు. ఆ రుషి పరంపరలోనే రేవాజి జీవితాన్ని గడిపి స్వయంసేవకులందరికీ ప్రేరణ ఇచ్చారు. జీవితంలో వృత్తిపరంగా, కుటుంబపరంగా న్యాయం చేశారని, ప్రతి క్షణాన్ని సమాజం కోసం సమర్పించారని, వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజ పరంగా, సంఘ పరంగా ఎలా జీవించాలో సామాన్య స్వయంసేవక్‌గా రేవాజీ అలా జీవించారని అన్నారు. వారు అనుసరించిన కార్యపద్ధతివల్ల వరంగల్‌లో సంఘకార్యం విస్తరించిందన్నారు. ఏ రకమైన పద్ధతిలో పనిచేస్తే స్వయంసేవకుల నిర్మాణం జరుగుతుందో, వారు ఆ పద్ధతిని ఆచరించారని, సంఘ విస్తరణకోసం ఆంధ్ర ప్రాంతంనుండి ఎందరో ప్రచారకులు, కార్యకర్తలు వరంగల్‌కు వచ్చి, తిరిగి వెళ్లిపోయినా రేవాజీ మాత్రం ఇక్కడే ఉండి సంఘ కార్యంలో లీనమైనారని, తన శరీరాన్ని, మనసును, బుద్ధిని మిళితం చేసి ఏకాత్మతను పొందారన్నారు. సామాన్య వ్యక్తి అసమాన్యంగా జీవించడంవల్ల, అసాధారణ వ్యక్తిత్వం కలిగిఉండడంవల్ల సంఘానికి ఒక రూపం ఏర్పడిందన్నారు. రేవాజి ఆత్మ స్థైర్యంతో, కఠోరమైన సాధన చేసి జీవించారని, వీలైనంత త్వరగా వీరి జీవితంపై పుస్తకం తీసుకు రావాలని సూచించారు. రేవాజీ మృతి పట్ల సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్, సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబళె సంతాపం వ్యక్తం చేశారన్నారు.

వనవాసి కల్యాణ ఆశ్రమం అఖిల భారత కార్య కారిణీ సభ్యుడు రామచంద్రయ్య మాట్లాడుతూ సమాజకార్యం కోసం గృహస్థ కార్యకర్తలు ఎలా జీవించాలో జీవించిచూపిన వ్యక్తి రేవాజి అని, స్వయం సేవకులకు, ప్రచారకులందరికీ మార్గదర్శకులని తెలిపారు. ప్రతి విషయంలో మెలకువగా ఉండి ఎన్నో సంక్షోభాలను, సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలియజేశారు.

ప్రాంత కార్యవాహ కాచం రమేష్ మాట్లాడుతూ రేవాజీ చివరివరకు కూడా స్వాభిమానంతో

జీవించిన వ్యక్తి అని, ఆనాటి ప్రాంతప్రచారక్ బాబురావు మోఘే ఆదేశానుసారం ఆంధ్రప్రాంతం నుండి వరంగల్‌కు సంఘ కార్యావిస్తరణకు ప్రచారక్‌గా వచ్చారన్నారు. ఆ తర్వాత వరంగల్‌లో స్థిరపడి సంఘంలో ప్రాంత సహకార్యవాహ వరకు వివిధ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.

ఈ సంస్మరణ సభలో వరంగల్ విభాగ్ సంఘ చాలక్ చిలకమారి సంజీవ, దక్షిణక్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్, రాష్ట్ర సేవికసమితి తెలంగాణ ప్రాంత సంచాలిక డాక్టర్ అరుణలతో పాటు సంఘ, వివిధ క్షేత్ర ప్రముఖులు ప్రసంగించారు. వరంగల్ మహానగర సంఘచాలక్ డాక్టర్ మోహన్‌రావు, విభాగ్ కార్యవాహ ప్రొఫెసర్ గద్దె రమేష్, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, రేవా కోటేశ్వరరావు కుటుంబసభ్యులు, సంఘ పెద్దలు, స్వయంసేవకులు రేవాజీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.

బెంగళూరులో 'తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్" పుస్తక ఆవిష్కరణ

బెంగళూరు: సంఘ కార్యకర్తలుగా మన కర్తవ్యాన్ని గుర్తెరిగి, నిరంతరం సంఘ పనిలో పాలుపంచుకొని, ఈశ్వరీయ కార్యమైన సంఘకార్యాన్ని ఈ సంఘ శతాబ్దిలో ముందుకు తీసుకెళ్ళాలని దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ అన్నారు.

సంఘ శతాబ్ది కార్యక్రమాలలో భాగంగా డిసెంబర్ 1న బెంగళూరులోని ఉత్తుంగలో జరిగిన పూర్వ ప్రచారకులు, కార్యకర్తల సమావేశంలో వీరు ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అఖిల భారత సామాజిక సమరసత వేదిక సంయోజక్ శ్యామ్ ప్రసాద్ 'తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్" పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రేరణాదాయకమైన సన్నివేశాలు, ఘట్టాలు ఉన్నాయని, ఈ పుస్తకాన్ని మనం ఎందుకు చదవాలో,దాని ఆవశ్యకత ఏమిటో వివరించారు. ఈ సమావేశం కొరకు బెంగళూరులో నివసిస్తున్న తెలుగు కార్యకర్తలను సంప్రదించి, పాల్గొనే ప్రతి కార్యకర్తను ముందుగానే నమోదు చేయించారు. ఆ క్రమంలో నమోదు చేసుకున్న 123 మంది కార్యకర్తలలో 92 మంది పాల్గొన్నారు. అందులో 14 మంది పూర్వ ప్రచారకులు ఉన్నారు. కార్యక్రమ అనువర్తిగా కార్యకర్తలకు బెంగుళూరు ఉత్తర (ఆదిత్య, శ్రీధర ఐటి మిలన్ కార్యకారిణి), దక్షిణ (మధు విభాగ్ ప్రచారక్) విభాగాలనుండి వచ్చిన సక్రియ కార్యకర్తలను పరిచయం చేసి తరువాత ఎలా కార్యాచరణ ఉండాలో దిశా నిర్దేశం చేశారు.

భక్తాగ్రేసరులు

రమణ మహర్షి

సకల జీవరాశులకు ప్రేమరసామృతాన్ని పంచిన మహనీయుడు రమణ మహర్షి(వెంకటరామన్). మౌనం ద్వారా శాశ్వత సమాధి సాధించిన ఆయన, తమిళనాడులోని మధురై జిల్లా తిరుచ్చుళి అనే గ్రామంలో జన్మించారు. పదమూడేళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక బాట పట్టారు. జీవికి మరణం తరువాత ఏమిటి? అనే ఆలోచన కలిగింది. భౌతికకాయానికి అంతిమ సంస్కారం నిర్వహించినా ఆత్మకు నాశనం లేదని, అంటే... తాను చిరంజీవినే భావన కలిగి ఆ క్షణం నుంచి ఆత్మధ్యానం పట్ల ఆసక్తి పెంచుకున్నారు. మరో మూడేళ్లకు తిరుమణ్ణామలై (అరుణాచలం) చేరారు. అక్కడి భూగర్భ పాతాళ గుహలో విపరీతమైన చీమలు, దోమలు, అపరిశుభ్ర వాతావరణంలో కొంత కాలం ధ్యానంలో నిమగ్నమయ్యారు. అనంతరం సమీపంలోని మామిడితోటకు మారారు. కాలక్రమంలో ఆశ్రమం ఏర్పడింది. అది ఆబాలగోపాలానికి, పశుపక్ష్యాదులకు నెలవైంది. సంస్కృతం, తెలుగు, మలయాళ భాషలు నేర్చారు. 'అహం' వదలి 'నేను ఎవరో తెలుసుకో' అన్నారు. కావ్యకంఠ గణపతిశాస్త్రి అనే భక్తుడు ఆయనను మొదటిసారి 'భగవాన్ రమణ మహర్షి' అని సంబోధించారు.

కథ

పట్టుదల

ఒకసారి ఒక పెద్ద యుద్ధం జరిగింది. చిన్న సైన్యంతో ఒకరాజు, పెద్ద సైన్యంతో ఒకరాజు యుద్ధంలో పాల్గొన్నారు.

ఎవరి శక్తి కొలదీ వారు పోట్లాడారు. ఎత్తులకు పైఎత్తులువేసి ఎదుటి వాళ్లని చిత్తుచేయాలని ఇద్దరూ ప్రయత్నం చేశారు.

కానీ చిన్నసైన్యం ఉన్నరాజు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. ఆ రాజు పోరాడి పోరాడి అలసిపోయాడు. ఒంటి నిండా దెబ్బలతో అతనికి నిలబడే శక్తికూడా లేకపోయింది. తాను నెగ్గడం ఎటూ కుదరదని తెలిసి ఆ రాజు అక్కడి నుంచి పారిపోయి దగ్గరలోని ఒక గుహలో దాక్కున్నాడు.

అక్కడ అతనికి ఒక సాలీడు కన్పించింది. అది కింది నుండి పైనున్న తన గూటికి చేరుకోవాలని ప్రయత్నం చేస్తోంది.

ఎన్నిసార్లు ప్రయత్నించినా అది కిందికి పడిపోతూనే ఉంది. అయినా తన ప్రయత్నాన్ని ఆపలేదు. చివరకు 18వ సారి తన గూటికి చేరుకుంది.

ఆ సాలీడు పట్టుదల రాజును ప్రభావితం చేసింది. ''ఎన్ని కష్టాలు వచ్చినా,

పద్యం

ఇచ్చునదే విద్య, రణమున
జొచ్చునదే మగతనంబు, సుకవీశ్వరులున్
మెచ్చునదె కైత, వాదుకు
వచ్చునదే కీడుసుమ్ము వసుధను సుమతీ

భావం : ఇతరులకు వివరించి అర్థమయ్యేలా చెప్పగలగడమే నిజమైన పాండిత్యము. బయట ప్రగల్భాలు కాక యుద్ధములో విలువ గలిగేవాడే అసలైన వీరుడు. కవీంద్రులు మెచ్చేదే నిజమయిన కవిత్వము. వివాదాలకు దారి తీసే పనే మనుషులకు హానికరము.

శ్లోకం

దదాతి ప్రతిగృహ్ణాతి
గుహ్యం ఆఖ్యాతి పృచ్ఛతి
భుంక్తే భోజయితే చైవ
షడ్విధం మిత్రలక్షణం

భావం : మంచి మనసుతో ఇవ్వడం, దానిని ప్రేమతో స్వీకరించడం, మనసులోని మాట పంచుకోవడం, ఎదుటి వారి మనసు తెలుసుకోవడం, అతిథిగా వెళ్లడంతో పాటు ఆతిథ్యం ఇవ్వడం... అనే అరు మిత్ర లక్షణాలు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

వక్త	నిరాడంబరం
హాస్యం	శ్రోత
ఆడంబరం	అసమ్మతి
ప్రశంస	దీర్ఘం
సమ్మతి	విమర్శ

జవాబులు : వక్త-శ్రోత, హాస్యం-దీర్ఘం, ఆడంబరం-నిరాడంబరం, ప్రశంస-విమర్శ, సమ్మతి-అసమ్మతి

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

మానస్ బిహారీ వర్మ

భారతదేశానికి చెందిన సాంకేతిక శాస్త్ర నిపుణుడు, ఏరోనాటికల్ పరిశోధకుడు. ఈయన 1943, జూలై 29న బిహార్‌లోని దర్భంగ జిల్లాలో జన్మించారు. భారతీయ వాయుసేన అమ్ముల పొదిలో కీలకంగా మారిన తేజస్ యుద్ధ విమానాన్ని అభివృద్ధి చేయడంలో వర్మ కీలక పాత్ర పోషించారు. భారత ప్రభుత్వం 2018 మార్చిలో ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

జనరల్ నాలెడ్జ్

1. సౌర వ్యవస్థలో అతి చిన్న గ్రహం ఏది?
2. ప్రపంచంలో అత్యంత వేడి ఉన్న ఖండం ఏది?
3. నోబెల్ పురస్కారం పొందిన మొదటి మహిళ ఎవరు?

జవాబులు : 1. బుధుడు, 2. ఆస్ట్రేలియా, 3. మేరీ క్యూరీ

మెదడుకు మేత

పండ్లున్నాయి కానీ..
నోరుండదు..
ఏమిటది?

జవాబు : ఆపిల్

ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో ముందుకు సాగితే విజయమే ఫలితం" అనే భావం అతనిలో మేల్కొంది.

కొన్ని రోజులు గడిచాక ఆ చిన్న సైన్యం గల రాజు తిరిగి యుద్ధాన్ని ప్రకటించాడు.

ఈసారి సైనికులకు సరైన శిక్షణ ఇచ్చి, తన సైన్యాన్ని బలపరిచాడు. ఫలితంగా ఈ యుద్ధంలో చిన్న సైన్యం గల రాజు సులభంగా శత్రువును ఓడించాడు.

చివరకు పెద్ద సైన్యం గల రాజు ఓడిపోయాడు.

పట్టుదలతో ముందుకు సాగిన చిన్న రాజే విజేత అయ్యాడు. ★

మంచిమాట

విజేత ఎన్నడూ
విడిచిపెట్టడు..
విడిచి పెట్టేవాడు
ఎన్నడూ జయించడు.

వారఫలాలు

15 -21 డిసెంబర్ 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. పూర్వపు మిత్రులను కలుసుకుంటారు. శ్రమ ఫలిస్తుంది. వ్యాపారులు గతం కంటే మెరుగైన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు పైస్థాయి వారి నుంచి సహాయసహకారాలు అందుతాయి. కళాకారులకు ఈతిబాధలు తొలగుతాయి. రచయితలు, వైద్యుల సేవలు విస్తృతమవుతాయి. 19,20 తేదీలలో దూరప్రయాణాలు. స్నేహితుల నుంచి ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఊహించని శుభవార్తలు. వ్యాపార, వాణిజ్యవర్గాలపై ఒత్తిడులు తొలగుతాయి. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం అందుతుంది. రాజకీయవేత్తలు అనుకున్నది సాధిస్తారు. కళాకారులు, వైద్యులు సమర్థతను నిరూపించుకుంటారు. 15,16 తేదీలలో దూరప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. శివపంచాక్షరి పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొత్త విషయాలు తెలుసుకుంటారు. విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. స్థిరాస్తులు కొనుగోలులో ఆటంకాలు తొలగి ఇతరులకు సహాయం అందిస్తారు. రావలసిన సొమ్ము సమకూరుతుంది. ఉద్యోగులకు విధుల్లో పొరపాట్లు తొలగుతాయి. కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. క్రీడాకారులు మరింత స్ఫూర్తితో ముందుకు సాగుతారు 16,17 తేదీలలో కుటుంబంలో ఒత్తిడులు. ఆరోగ్య సమస్యలు. దేవీస్తుతి మంచిది.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

సన్నిహితులు, స్నేహితులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి. వ్యాపార, వాణిజ్య వర్గాలకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు. రాజకీయవేత్తలకు శుభవార్తలు. కళాకారులు, వైద్యరంగాల వారి సేవలు మరింత విస్తృతమవుతాయి. 17,18 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబసభ్యులతో తగాదాలు. గణేశాష్టకం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆర్థిక పరిస్థితి నిరుత్సాహపరుస్తుంది. వ్యయప్రయాసలు తప్పకపోవచ్చు ఆరోగ్య సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. వ్యాపార, వాణిజ్యవర్గాల కృషి ఫలించక డీలాపడతారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. రాజకీయవేత్తలకు కొన్ని పర్యటనలు వాయిదా. కళాకారులు, పరిశోధకులకు నిరాశ జనకంగా ఉంటుంది. 15,16 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. కొన్ని నిర్ణయాలలో పొరపాట్లు సరిదిద్దుకుంటారు. వాహనాలు, ఆభరణాలు సమకూరతాయి. వ్యాపారస్తులు ఒడిదుడుకులు తొలగి ఊరట. ఉద్యోగులకు విధులలో ప్రశంసలు. క్రీడాకారులు, పరిశోధకులకు సంతోషకరమైన విషయాలు 18,19 తేదీల్లో దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. ఆంజనేయ దండకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

చిన్ననాటి స్నేహితులతో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలలో ముందడుగు. వ్యాపార, వాణిజ్యవర్గాలకు అనుకూల సమయం. ఉద్యోగులకు కొంత భారం తగ్గుతుంది. కళాకారులకు ఊహించని అవకాశాలు. రచయితలు, క్రీడాకారులకు ఉత్సాహవంతంగా గడుస్తుంది. 16,17 తేదీలలో దూరప్రయాణాలు. ఖర్చులు పెరుగుతాయి. ఆదిత్య హృదయం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

దూరపు బంధువులతో కష్టసుఖాలు పంచుకుంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలు దక్కినా సమర్థతను చాటుకుంటారు. పారిశ్రామికవేత్తలకు ఒత్తిడులు తొలగుతాయి. కళాకారులు, పరిశోధకులకు సమస్యలు తీరతాయి. 20,21 తేదీలలో వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. భూ, గృహయోగాలకు అవకాశం. వ్యాపార, వాణిజ్య వర్గాల ఆశలు ఫలిస్తాయి. పారిశ్రామికవేత్తల కృషి ఫలించి ఊహించని అవకాశాలు దక్కించుకుంటారు. క్రీడా కారులు, పరిశోధకులకు కొన్ని అంచనాలు నిజంకాగలవు. 17,18 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. స్నేహితులతో అకారణంగా తగాదాలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

నూతన విద్యావకాశాలు దక్కవచ్చు. వ్యాపార, వాణిజ్యవర్గాల యత్నాలలో అనుకూలత. ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగుతుంది. రాజకీయవేత్తలు మునుపటి కంటే కాస్త అనుకూల పరిస్థితులను చూస్తారు. కళాకారులు, క్రీడాకారులు ఇంతకాలం పడిన కష్టం ఫలిస్తుంది. 16,17 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. వృథా ఖర్చులు. లక్ష్మీస్తుతి మంచిది.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. వ్యాపార, వాణిజ్యవర్గాల యత్నాలలో ఆటంకాలు తొలగుతాయి. తగినంత లాభాలు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నత శ్రేణి నుంచి పిలుపు రావచ్చు. పారిశ్రామికవర్గాలకు ఊహించని ప్రభుత్వ ఆహ్వానాలు. రచయితలు, క్రీడాకారులకు పట్టింది బంగారమే. 15,16 తేదీల్లో ఆకస్మికప్రయాణాలు. రుణయత్నాలు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

శుభకార్యాలలో పాల్గొంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. కొన్ని నిర్ణయాలు అందర్నీ ఆశ్చర్యపరుస్తాయి. స్వల్ప అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు కార్యరూపం దాలుస్తాయి. ఉద్యోగులకు గతం కంటే మెరుగ్గా ఉంటుంది. కళా కారులకు వివాదాలు సర్దుకుంటాయి. క్రీడాకారులు, వైద్యుల యత్నాలు సఫలం. 18,19 తేదీల్లో మానసిక అశాంతి. కుటుంబంలో సమస్యలు. లక్ష్మీనృసింహ స్తోత్రాలు పఠించండి.

పదరసం-542



ఆధారాలు

అడ్డం

1. వీణ (3)
3. విశ్వనాథ వారి ప్రఖ్యాత నవల (5)
6. ఒక గ్రహం (3)
7. ఆరు రుచుల్లో ఒకటి (3)
9. కవిత్వమే (3)
11. పాతర, సంపద (2)
13. వాలం (2)
15. లక్ష్యం, ఉద్దేశ్యం (2)
16. కాలం, గడువు (3)
19. సాకు, కారణం (2)
20. తమిళ సోదరుడు (2)
22. స్వరం, కంఠం (2)
24. చెలిమి, చుట్టరికం...అటు నుంచి (2)
26. శిల్పి ప్రధాన సాధనం (2)
27. ఆవాలు చెల్లా చెదరు (3)
29. అరిషడ్వర్గాలలో ఐదవది (2)
30. బావి, నుయ్యి (2)
32. పరిమళం (2)
33. ముసలం (3)
34. గరుకుగా ఉండే మధుర ఫలం (3)
35. లేమి, పూజ్యం (2)
36. పలుగుతో మరో సాధనం (2)

నిలువు

1. మూల్యం, ధర (3)
2. లేలేత ఆకు (3)
3. సంబరం, ఉత్సవం (3)
4. వాయువు (3)
5. సూచన, హెచ్చరిక (5)
8. అధికార పీఠం (2)
10. క్రమం, పంక్తి (3)
12. పచ్చదనం (3)
13. జలం, నీరు (2)
14. గంటలో అరవయ్యో వంతు (3)
17. రారాజు తబ్బిబ్బయిన సభ (2)
18. బెత్తం, దండం (2)
21. తండులాలు (2)
22. పాలగుమ్మి అంతర్జాతీయ బహుమతి కథ(4)
23. భార్య (2)
25. జాతీయ పక్షి (3)
27. బంధుత్వం (2)
28. ఇది మహాభాగ్యమట (3)
31. తునక, లేశం (3)
32. నక్షత్రం, అంగదుని తల్లి (2)
34. ఇతరుల, అన్యమైన (2)

పదరసం - 541 సమాధానాలు



సంఖ్య అధికం...ఫలితం అల్పం

గత కొద్ది రోజులుగా సినీ ప్రేక్షకుల నోట నానుతున్న రెండు సినిమాలు 'అఖండ-2 తాండవం', 'అవతార్ -3 ఫైర్ అండ్ యాష్'. మొదటిది స్ట్రయిట్ పాన్ ఇండియా మూవీ కాగా రెండోది పాన్ వరల్డ్ డబ్బింగ్ సినిమా. ఈ రెండింటి కారణంగా పలు చిత్రాలు ముందుకు వెనక్కు వెళ్లే పరిస్థితి వచ్చింది. డిసెంబర్ 19న 'అవతార్-3' వస్తుండటంతో ఆ రోజున భారీ తెలుగు సినిమాల విడుదలకు నిర్మాతలు సాహసించడం లేదు. 'అఖండ-2' నిర్ణీత డిసెంబర్ 5న విడుదల కానందున మిగిలిన చిన్న సినిమాల విడుదల తేదీలు సందిగ్ధంలో పడ్డాయి.

భారతీయ సినిమా రంగంలో 'రీమేక్స్' అనే మాట ఇక చాలా అరుదుగా వినిపించబోతోంది. పాన్ ఇండియా సంస్కృతి పెరగడమే అందుకు కారణం. వివిధ భాషల్లోకి అనువాదితమైన పెద్ద సినిమాలు వారం అటూ ఇటు విడుదల అవుతున్నాయి. చిన్న సినిమాలను ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో డబ్బింగ్‌లో చూసే పరిస్థితి వచ్చేసింది. ఇప్పటికే సెట్స్ మీద ఉన్న 'జయ జయ జయహే' వంటి (తెలుగులో 'ఓం శాంతి శాంతి శాంతిః' గా రాబోతోంది) సినిమాలు ఒకటి రెండు వస్తాయేమో. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అనువాద చిత్రాల సంఖ్య విపరీతంగా పెరిగి, దాదాపు 95 చిత్రాలు విడుదలయ్యాయి. వాటిలో అత్యధికంగా 41 తమిళ చిత్రాలు కాగా, ఆ తర్వాత ఆంగ్ల అనువాద చిత్రాలు 23 ఉన్నాయి. ఇక మలయాళ చిత్రాలు 11, కన్నడ చిత్రాలు 10, హిందీ సినిమాలు 8 విడుదలయ్యాయి. అయితే... రాశి పరంగా బాగానే ఉన్నా, విజయవంత మైనవి చాలా చాలా తక్కువ.

ఈ ఏడాది తొలి రోజే అనువాద చిత్రంతో మొదలైంది. మలయాళ అనువాద చిత్రం 'మార్కో' జనవరి 1న విడుదలైంది. మలయాళ, హిందీ భాషల్లో బాగా ఆడిన ఆ హింసాత్మక చిత్రాన్ని తెలుగువారెవరూ ఆదరించలేదు. అదే రోజు వచ్చిన ఆంగ్ల చిత్రం 'క్రావెన్: ది హంటర్' కూ ఆదరణ దక్కలేదు. జనవరిలో 8 అనువాద చిత్రాలు వస్తే... ఫర్వాలేదనిపించింది కేవలం విశాల్ నటించిన 'మదగజరాజా' మాత్రమే. సంక్రాంతి కానుకగా తమిళంలో విడుదలైన '(ప్రేమిస్తావా' చిత్రమూ తెలుగులో పోలేదు. ఫిబ్రవరిలో వచ్చిన ఆరు అనువాద చిత్రాలకూ చుక్కెదురైంది. అజిత్ 'పట్టుదల', ధనుష్ డైరెక్ట్ చేసిన 'జాబిలమ్మ నీకు అంతకోపమా', ఆది పినిశెట్టి 'శబ్దం' మెప్పించలేక పోయాయి. ఓ మాదిరిగా ఫర్వాలేదనిపించింది ప్రదీప్ రంగనాథన్ నటించిన 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఒక్కటే. మార్చిలో విడుదలైన ఏడు అనువాద చిత్రాల్లో, జీవీ ప్రకాశ్ కుమార్ 'కింగ్ స్టన్' పరాజయం పాలైంది. హిందీ నుంచి తెలుగులోకి వచ్చిన 'ఛావా' ఓ మోస్తరుగా మెప్పించింది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ కాంబోలో వచ్చిన 'ఎంపురాన్' మలయాళంలో ఆడినా, తెలుగువారు పెదవి విరిచారు. ఏప్రిల్‌లో వచ్చిన మూడే మూడు అనువాద చిత్రాల్లో, 'గుడ్ బ్యాడ్ అగ్లీ', 'జింఖానా' బాక్సాఫీస్ బరిలో బోల్తాపడ్డాయి.

మోహన్ లాల్ 'తుడురమ్' తెలుగులోనూ బాగానే ఆడింది. మేలో 12 అనువాద చిత్రాలు రాగా, భారీ అంచనాలు గల సూర్య 'రెట్రో' అభిమానులను నిరాశ పరిచింది. జూన్‌లోనూ పది అనువాద చిత్రాలు వచ్చాయి. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' ప్రేక్షకుల అంచనాలను ఏ మాత్రం అందుకోలేకపోయింది. హిందీ సినిమా 'సితారే జమీన్ పర్' పరిస్థితీ అదే అయ్యింది. ఆమీర్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన 'తారే జమీన్ పర్' విజయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సినిమాపై అంచనాలు పెట్టుకున్నారు కానీ ఈ సినిమా వాటిని అందుకోలేదు. జులైలో ఎనిమిది అనువాద చిత్రాలలో 'మహావతార్ నరసింహ' ప్రభంజనం సృష్టించింది. ఈ యానిమేషన్ చిత్రం తెలుగులోనూ ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఏడాది తొలి అర్ధ భాగంలో హిందూ ధర్మ పరిరక్షణ నేపథ్యంతో వచ్చిన 'ఛావా', 'మహావతార్ నరసింహ' విజయాన్ని సాధించడం గొప్ప విషయం.

ఆగస్టులో ఆరు అనువాద చిత్రాలు రాగా, విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ జంటగా నటించిన 'సార్ మేడమ్' పరాజయం పాలైంది. కన్నడ డబ్బింగ్ సినిమా 'సుఫ్రమ్ సో' వినోద భరితమే అయినా తెలుగువారిని అంతగా మెప్పించ లేకపోయింది. ఫర్వాలేదనిపించిన సినిమా 'కొత్త లోక'. కళ్యాణీ ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా మలయాళ రంగంలో అత్యధిక గ్రాస్‌ను వసూలు చేయడం విశేషం. దీనిని దుల్కర్ సల్మాన్ నిర్మించారు. సెప్టెంబర్‌లోనూ పది అనువాద చిత్రాలు విడుదల అయ్యాయి. వాటిలో శివ కార్తికేయన్ హీరోగా మురుగదాస్ తెరకెక్కించిన 'మదరాసి' ఉంది. ఇది విడుదలకు ముందు భారీ అంచనాలను రేపింది కానీ థియేటర్లలో ఆ స్థాయిలో సందడి చేయలేదు. హిందీ సినిమా 'ది బెంగాల్ ఫైల్స్'ను తెలుగువారు అంతగా ఆదరించలేదు. మిగిలిన అనువాద చిత్రాలదీ అదే పరిస్థితి. అక్టోబర్‌లో ఏడు అనువాద చిత్రాలు విడుదల కాగా ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటించిన 'ఇడ్లీ కొట్టు'కు బేరం గొప్పగా లేకపోయింది. 'కాంతార: చాప్టర్ 1' సినిమా అనువాద చిత్రాల సత్తాను మరోసారి చాటింది. నవంబర్‌లో విడుదలైన 13 డబ్బింగ్ సినిమాల్లో చెప్పుకోదగ్గ విజయాలు సాధించినవి లేవు. మలయాళ చిత్రం 'డీయస్ ఈరే' కేరళలో బాగా ఆడింది. ఇక్కడ ఆడలేదు. దుల్కర్ సల్మాన్, రానా, భాగ్యశ్రీ బోర్సే నటించిన 'కాంత' ఇక్కడే కాదు తమిళనాడులోనూ చేతులెత్తేసింది.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

1857
స్వరాజ్య
సమరానికి పునాది
ఆ నెత్తుటి
తర్పణకు నూరేళ్లు
RSS స్ఫూర్తితో
ఈ గ్రామం చేసిన
అద్భుతం ఇది
శివాజీ విగ్రహావిష్కరణకు
రాకుండా నెహ్రూని
అడ్డుకోవాలనుకుం
గురూజీ చేసిందేంటి
అమ్మ భాషకు
ఆదరణ
ఎంత?
జానకిరాముల
పరిణయం
జగత్కల్యాణం
ఆధ్యాత్మికతతోనే
ఆరోగ్యం
ఉగాది సారం
జాగృతి
TV
చేరండి
మిమ్మల్ని ఆలోచింపజేసే ఇంటర్వ్యూలు,
ఆసక్తిని రేకెత్తించే సామాజిక, సాంస్కృతిక అంశాలను
జాగృతి ఇప్పుడు యూట్యూబ్ ద్వారా అందిస్తోంది.
జాతీయ దృష్టికోణంతో వివిధ అంశాలపై
మంచి ఆలోచనలు మన ముందుంచుతోంది.
రండి, జాగృతి యూట్యూబ్ ఛానల్‌ను చూడండి, సబ్‌స్క్రైబ్
చేయండి, మీ అభిప్రాయాలు అందరితో పంచుకోండి.
www.youtube.com/@Jagrititv
చెప్పండి
మెచ్చండి
పంచండి

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 09

G. PULLA REDDY
DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

MEHDIPATNAM, HYDERABAD - 28

Ph : 23513154

English Medium **Estd 1994** Co-Education

(A College Striving for Excellence in Quality Education)

COURSES OFFERED

- **B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)
- **B.B.A**
- **B.Com** (Computers Applications)
- **M.Sc** (Mathematics) (Physics)

WE HAVE : ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

For Details contact office between *10.00 A.M. & 5.00 P.M*

PRINCIPAL

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01